https://prajapratibha.com

RNI : APTEL 2013/54721

# ప్రజా ప్రతిభ

ప్రతి అక్షరం ప్రజా పక్షం

తెలుగు దినపత్రిక

సంపుటి 13 | సంచిక 186 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల రూ. 5.00 | పేజీలు 15

ఆంధ్రప్రదేశ్ | Published from Andhra Pradesh & Telangana | శుక్రవారం, మార్చి 13, 2026

### మన విదేశాంగ విధానం అమెరికాకు తాకట్టు

లోక్‌సభలో రాహుల్ గాంధీ ఘాటు విమర్శలు



02

### యుద్ధ డిమాండ్లను అంగీకరించాల్సిందే

అప్పడే యుద్ధ విరమణకు అంగీకరిస్తాం

ఇరాన్ విషయంలో దుందుడుకు చర్యలు అంగీకరించం


ప్రపంచానికి తేల్చిచెప్పిన ఇరాన్ నాయకత్వం

పరస్పరదాడులతో కొనసాగుతున్న ఉద్రిక్తతలు

రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి

మరిన్ని దాడులు చేస్తామంటూ ట్రంప్ హెచ్చరికలు

02





## ఆనాడు ఒక్కడినే..ఈనాడు

# కోట్లాదిమందికి అండ

### నల్లకాలువ సాక్షిగా ఇచ్చిన హామీ మేరకు పార్టీ స్థాపన

### కోట్లాది మంది ప్రజల గుండెల్లో నిండుగా ఉంది

### పార్టీ ఆవిర్భావ వేడుకల్లో వైఎస్ జగన్



**అమరావతి, మార్చి12(ప్రజా ప్రతిభ):** పార్టీ స్థాపన సమయంలో తాను ఒక్కడినే ఉన్నానని, కానీ ఇప్పుడు కోట్లాది మంది ప్రజల ఆశీర్వాదంతో వైసీపీ ఒక పెద్ద శక్తిగా ఎదిగిందని వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్ చెప్పారు. నల్లకాల్వలో ఇచ్చిన మాటే పార్టీ ఆవిర్భావానికి ప్రధాన కారణమైంది. ఆ ఒక్క మాట రాష్ట్ర రాజకీయాల దశ, దిశను మార్చిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. 2011 మార్చి 12న స్థాపించబడిన వైసీపీ.. ఇప్పుడు 16వ వసంతంలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగన్ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. దివంగత నేత వైయస్ రాజశేఖర రెడ్డి మరణం తర్వాత ఆయన ఆశయాలను కొనసాగిస్తానని, ఆయన మరణాన్ని తట్టుకోలేక చనిపోయిన కుటుంబాలను పరామర్శిస్తానని జగన్ నల్లకాల్వలో ఇచ్చిన మాట ఆ పార్టీ స్థాపనకు పునాది వేసింది. ఓదార్పు యాత్రకు కాంగ్రెస్ పార్టీ అడ్డు చెప్పడంతో.. ఇచ్చిన మాట కోసం మిగతా 2లో..

## మంత్రులకూ.. రేటింగ్స్..!!

హోం మంత్రి అనిత లాస్ట్

మంత్రుల పనితీరుకు సీఎం చంద్రబాబు రేటింగ్స్..

తొలి స్థానంలో వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు

నాలుగో స్థానంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

ఫైళ్ల క్లియరెన్స్‌లో ఆలస్యం చేయొద్దని సీఎం చంద్రబాబు హెచ్చరిక

02





### క్యాప్ జెమినీ సీఈవో ఐమాన్ ఎజత్‌తో లోకేశ్ భేటీ

విశాఖలో సంస్థ ఏర్పాటుపై చర్చలు

విశాఖ టీడీపీ ఆఫీస్‌లో లోకేశ్ ప్రజాదర్బార్



**విశాఖపట్నం, మార్చి12(ప్రజా ప్రతిభ):** క్యాప్ జెమినీ గ్లోబల్ సీఈవో ఐమాన్ ఎజత్‌తో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. విశాఖలో క్యాప్ జెమినీ సంస్థ ఏర్పాటుపై చర్చించారు. ఇప్పటికే మధురవాడ ఐటీ పార్కుల్ హిల్-1పై 20 ఎకరాల భూమిని ఈ సంస్థ కోసం పరిశీలించారు. అడివివరం మిగతా 2లో..

### దేశంలో ఇంధన కొరత లేదు

తగినన్ని క్రూడాయిల్ నిల్వలు ఉన్నాయి

రిఫనరీలు పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయి

ఎలాంటి సంక్షోభాన్ని అయినా ఎదుర్కొంటాం

లోక్‌సభలో కేంద్రమంత్రి హర్దీప్ పురి సింగ్ ప్రకటన

మంత్రిని హేళన చేస్తూ ఎప్‌స్టీన్ ఫైళ్ల ప్రస్తావనతో గందరగోళం

02



## నీటి వినియోగంలో జాగ్రత్తలు ముఖ్యం

భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలి

రాష్ట్రాన్ని పారిశ్రామిక హబ్‌గా మార్చే యత్నం


జగన్ హయాంలో పెట్టుబడిదారుల పరార్


జిల్లాల వారీగా పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు

సంపద సృష్టిస్తేనే మెరుగైన సమాజం సాధ్యం

రెండోరోజు కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు

**అమరావతి, మార్చి12(ప్రజా ప్రతిభ):** నీటిని సక్రమంగా వినియోగించుకుంటేనే ప్రయోజనం ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. భవిష్యత్ తరాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన రెండో రోజు కలెక్టర్ల సదస్సు ప్రారంభమైంది. పెట్టుబడులు, వైద్యం, సూపర్ సిక్స్ మిగతా 2లో..





### తిరిగి స్పీకర్ స్థానంలో విధులకు ఓంబిర్లా

తనకు ఎలాంటి భేదభావాలు లేవని ప్రకటన

నిబంధనల మేరకే నడచుకున్నానని వెల్లడి

**న్యూఢిల్లీ, మార్చి12(ప్రజా ప్రతిభ):** విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయిన నేపథ్యంలో గురువారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తిరిగి స్పీకర్ స్థానంలోకి వచ్చారు. అలాగే ఆయన తన పనితీరుపైనా స్పందించారు. ప్రతి ఎంపీకి లోక్‌సభలో మాట్లాడే అవకాశం కల్పించడానికి తాను ఎల్లప్పుడూ ప్రయత్నిస్తానని అన్నారు. సభ నియమ నిబంధనలకు ఎవరూ అతీతులు కారని లోక్‌సభలో ప్రతిపక్ష మిగతా 2లో..

## ఏపీ జెన్కో రికార్డు విద్యుత్ ఉత్పత్తి

మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడి

అధికారుల కృషిని అభినందించిన మంత్రి



**అమరావతి, మార్చి12(ప్రజా ప్రతిభ):** విద్యుత్ ఉత్పత్తిలో ఏపీ జెన్కో జీవితకాల రికార్డు సృష్టించిందని ఆంధ్రప్రదేశ్ విద్యుత్, ఇంధన శాఖల మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. 6101 మెగావాట్లతో జీవితకాల రికార్డు స్థాయిలో ఏపీ జెన్కో ఉత్పత్తి సాధించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రికార్డు స్థాయి విద్యుత్ ఉత్పత్తిపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఏపీ సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అధికారుల నిరంతర కృషి వల్లనే ఇది సాధ్యమయ్యిందన్నారు. సీఎం చంద్రబాబు సలహాలు, సూచనలతోనే ఈ రికార్డు సాధ్యమైందని ఉద్ఘాటించారు. ఇంజినీర్లు, అధికారుల అంకితభావం, నైపుణ్యం, కృషితోనే ఈ రికార్డు నమోదైందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. వేసవి విద్యుత్ డిమాండ్ అందుకునేందుకు అధిక స్థాయిలో విద్యుత్ ఉత్పత్తిని మిగతా 2లో..

### యుద్ధ సంక్షోభంలో భారత్ తొలి విజయం

హర్మ్యూజ్ జలసంధి నుంచి భారత్‌కు చమురు నౌక

క్షేమంగా ముంబై తీరం చేరుకున్నషెన్‌లాంగ్

ఇరాన్ పరోక్ష మద్దతుతో తొలి నౌక రాక




**ముంబై, మార్చి12(ప్రజా ప్రతిభ):** పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ ఒక చమురు నౌక హర్మ్యూజ్‌ను దాటి భారత్‌కు చేరుకుంది. ఎటువైపు నుంచి క్షిపణి దూసుకొస్తుందో తెలియని ఘర్షణ వాతావరణంలో జలసంధిని సురక్షితంగా దాటి, ముంబయి మిగతా 2లో..

## డిఫెన్స్ రంగంలో సరికొత్త అధ్యాయం

జువ్వలదిన్నెలో సాగర్ డిఫెన్స్ సంస్థ ఏర్పాటు

శంకుస్థాపన చేసిన మంత్రి లోకేశ్

తొలిదశలో 45కోట్ల పెట్టుబడులు..750మందికి ఉపాధి

ప్రాజెక్టుకు శంకుస్థాపనపై మంత్రి నారాయణ హర్షం



**నెల్లూరు, మార్చి12(ప్రజా ప్రతిభ):** ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాలతో పాటు రక్షణ , తయారీ రంగాల్లోనూ ఏపీని గ్లోబల్ హబ్‌గా మార్చాలన్న లక్ష్యంతో నెల్లూరు జిల్లాలో ఒక భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. నెల్లూరు జిల్లా జువ్వలదిన్నెలో సాగర్ డిఫెన్స్ సంస్థ ఏర్పాటు చేయనున్న అటానమస్ మారిటైం షిప్ యార్డుకు రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ భూమిపూజ చేశారు. ఇది మిగతా 2లో..

## ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేయండి

భూములు ఇచ్చిన రైతులకు పరిహారం చెల్లించాల్సిందే

ఇళ్లు, భూములు కోల్పోయిన వారికి పరిహారం ఇవ్వండి

ఆ తరువాతే స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయాలి

సీఎం చంద్రబాబుకు సీపీఎం కార్యదర్శి లేఖ

**అమరావతి, మార్చి12(ప్రజా ప్రతిభ):** ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అమలు చేయకుండా అర్సెల్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్‌కి భూమి పూజ నిర్వహించవద్దని కోరుతూ సిపిఐ (యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి లేఖ రాశారు. వైజాగ్ - చెన్నై ఇండిస్ట్రియల్ కారిడార్ పరిధిలో భూసేకరణలో మిగతా 2లో..



# ఆనాడు ఒక్కడినే..ఈనాడు కోట్లాదిమందికి అండ

(మొదటిపేజీ తరువాయి)

సంక్షేమం, ఆదాయార్జన శాఖలు, విద్య- నైపుణ్యాభివృద్ధి తదితర అంశాలపై చర్చిస్తున్నారు. జిల్లాల వారీగా పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలను సీఎం అధికారులకు వివరించారు. రాష్ట్రాన్ని పారిశ్రామిక హబ్‌గా మార్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. సంపద సృష్టించేందుకు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకోవాలి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఎలా ఉన్నామో జిల్లాల వారీగా వివరాలు ఉండాలి. గత వైకాపా హయాంలో పెట్టుబడులకు ఎవరూ ముందుకు రాలేదు. ఉన్న కంపెనీలు కూడా పారిపోయిన పరిస్థితి అందరం చూశాం. వనరులు ఉన్నా సరైన రీతిలో ఉపయోగించుకోవాలి. లేదంటే వృర్థమేనని చంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశర చేశారు. సంపద సృష్టితో పాటు ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి క్యాలెండర్ విడుదల చేస్తామని ప్రకటించారు. కుటుంబ సాధికారిత సాధించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వివిధ పథకాల లబ్దిదారులకు ప్రజా ప్రతినిధుల ద్వారా సంక్షేమ లేఖలు అందివ్వాలని సీఎం ఆదేశించారు. సంక్షేమ పథకాల పారదర్శకతతో అమలుకు, ఓనర్‌షిప్ తీసుకునేందుకు సంక్షేమ లేఖలు ఇవ్వాలని నిర్ణయించారు. పెట్టుబడుల గురించి ఆలోచించినట్లే... పేదల గురించి ఆలోచించాలని సూచించారు. త్వరలో సంక్షేమ క్యాలెండర్ విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి ఓ లేఖను లబ్దిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. లబ్దిదారులకు ప్రతీ నెలా ఏం లబ్ది కలిగిందో తెలియజేయాలని సూచించారు. ఏ కుటుంబానికి ఏం లబ్ది కలిగిందో తెలిస్తే అంతా పారదర్శకంగా ఉంటుందని చెప్పుకొచ్చారు. ప్రభుత్వం అందించే పెన్షన్, ఉచిత సిలిండర్, తల్లికి వందనం, ఫీజు



రీయింబర్స్‌మెంట్ లాంటివి లబ్దిదారులకు తెలియాలని సూచించారు. దీపం 2.0 పథకానికి డిజిటల్ ఓచర్ జారీ చేసే అంశాన్ని పరిశీలించాలని అన్నారు. డీబీటీ పథకాల్లో ప్రోగ్రామబుల్ వోచర్లను లబ్దిదారులకు ఇస్తే వారు వినియోగించుకుంటారన్నారు. మార్చి 9వ తేదీ నాటికి ఏపీఎస్ ఆర్టీసీ ద్వారా 50.45 కోట్ల ప్రయాణాలను మహిళలు చేశారని.. రూ.1775 కోట్లను ప్రభుత్వం ఆర్టీసీకి రీయంబర్స్ చేసిందని వివరించారు. డ్వాక్రా, మెప్మా సంఘాల సేవలను వినియోగించుకుని పీ4తో సహా జీరో పావర్టీ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.

అన్నదాత సుఖీభవ ద్వారా రేపు మూడో విడత నిధులు విడుదల చేస్తున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. అన్నాక్యాంటీన్ల ద్వారా 7.5 కోట్ల భోజనాలు ఇప్పటి వరకూ పేదలకు అందించగలిగామని చెప్పుకొచ్చారు. అంగన్‌వాడీ, ఆశాలకు గ్రాట్యుటీ అమలు చేస్తున్నామని అన్నారు. రూ. వెయ్యి కోట్లతో రోడ్ల మరమ్మతులు చేపట్టామని తెలిపారు. పల్లె పండుగ కింద గ్రామీణ ప్రాంతాల్లో రూ.4 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నారు. సంక్షేమ పథకాలు పేదలందరికీ అందించడమే లక్ష్యంగా కలెక్టర్లు పనిచేయాలని మార్గనిర్దేశర చేశారు. సంక్షేమం, అభివృద్ధి సమతూకంగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని దిశానిర్దేశర చేశారు. ప్రతీ ఒక్కరికీ ఇంటిస్థలం లేదా ఇంటిని మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉగాదికి 2.50 లక్షల మందికి సామూహిక గృహప్రవేశాల కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ప్రతీ ఇంటికీ జేజేఎం కింద తాగునీటి కుళాయి ఇస్తామని... ప్రతి ఇంటికి ఇంటర్నెట్ అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సాలిడ్, లిక్విడ్ మేనేజ్‌మెంట్ ద్వారా గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. నెట్ జీరో కాన్సెప్టుగా ఘన వ్యర్ధాలను వేస్ట్ టూ ఎనర్జీ ఎ÷-లాంట్లకు తరలించాలని ఆదేశించారు. తడి వ్యర్ధాలను కంపోస్టు తయారు చేసేందుకు మళ్లించాలని సూచించారు. 500 పాఠశాలల్లో నెట్ జీరో కాన్సెప్టులో కిచెన్ గా÷-డ్గ÷న్, బయోడైవర్సిటీలో భాగస్వాములను చేయాలని సూచించారు. వీబీజీ రామ్ జీ కింద రూ.9773 కోట్లు ఏపీకి కేటాయించారని అన్నారు. ఇప్పుడు ఈ పథకం డిమాండ్ డ్రివెన్ కాదని... దీనికి అనుగుణంగా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పెట్టుబడుల గురించి ఎలా ఆలోచిస్తున్నామో... పేదలకు అందించే సంక్షేమం గురించి... వారికి కల్పించే సాధికారత గురించి కూడా కలెక్టర్లు ఆలోచించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు.

## తిరిగి స్పీకర్ స్థానంలో విధులకు ఓంబిర్లా

(మొదటిపేజీ తరువాయి)

నాయకుడు రాహుల్ గాంధీని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. ఎంపీల మైక్రోఫోన్లను నియంత్రించాననే ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు. సభలో ఎవరికీ ప్రత్యేక వెసులుబాట్లు ఉండవు. నిబంధనల ప్రకారమే కార్యకలాపాలు నడుస్తాయి. ప్రధాని, మంత్రులు కూడా ఏవయినా ప్రకటనలు చేయడానికి

ముందు సభ నిబంధనల ప్రకారం నోటీసులు ఇవ్వాలి. మైక్రోఫోన్లు ఆన్ లేక ఆఫ్ చేయడానికి స్పీకర్ వద్ద ఎలాంటి బటన్ ఉండదు. ఈ విషయం విపక్ష నేతలకు కూడా తెలుసు. మాట్లాడేందుకు అనుమతి ఉన్న సభ్యుడికి మాత్రమే మైక్రోఫోన్ ఆన్ అవుతుంది' అని తనపై విపక్షాలు కొంతకాలంగా చేస్తోన్న విమర్శలకు బిర్లా సమాధానం ఇచ్చారు. రెండ్రోజుల చర్చ అనంతరం బుధవారం సాయంత్రం విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ జరిగింది.

## క్యాప్ జెమినీ సీఈవో ఐమాన్ ఎజత్‌తో లోకేశ్ భేటీ

(మొదటిపేజీ తరువాయి)

ఆనందపురం పరిధిలో రెండు చోట్ల సంస్థ ప్రతినిధులు భూములను పరిశీలించారు. తాత్కాలిక కార్యకలాపాలకు సెంట్రల్ పార్కు సమీపంలో ఓ ప్రైవేటు భవనాన్ని ఎంపిక చేశారు. అలాగే విశాఖ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. ఐటి సంస్థలకు అన్ని రకాలుగా అండగా ఉంటున్నామని అన్నారు. ఇకపోతే మంత్రి నారా లోకేశ్ విశాఖపట్నం జిల్లాలో గురువారం పర్యటించారు. విపలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 83వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. తనను కలిసేందుకు పార్టీ కార్యాలయానికి వచ్చిన ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులను మంత్రి ఆప్యాయంగా పలకరించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న ప్రజలు, పార్టీ కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించారు. లోకేశ్ దృష్టికి ప్రజలు పలు సమస్యలను తీసుకువచ్చారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు అన్నివిధాలా అండగా ఉంటామని మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు.

## ఏపీ జెన్కో రికార్డు విద్యుత్ ఉత్పత్తి

(మొదటిపేజీ తరువాయి)

కొనసాగించడం కీలకమని చెప్పుకొచ్చారు. గృహ, పారిశ్రామిక, వ్యాపార సంస్థలకు నిరంతరాయ విద్యుత్ సరఫరాయే తమ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. భవిష్యత్తు విద్యుత్ డిమాండ్‌ను అందుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ప్రైవేటు వ్యక్తుల నుంచి విద్యుత్ కొనుగోలు చేసేందుకు వైసీపీ హయాంలో ఏపీ జెన్కోని నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు. జగన్ హయాంలో అడ్డగోలుగా తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్లు భారం వేశారని ఆగ్రహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ చరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా ట్రూ డౌన్ చేసిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు.

## ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేయండి

(మొదటిపేజీ తరువాయి)

నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పూర్తి పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. లేఖలోని వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మార్చి 23న ఆర్సెల్ మిట్టల్ - నిప్పన్ స్టీలు ప్లాంటుకు భూమిపూజ జరపనున్నట్లుగా మీరు ప్రకటించారు. కాని ఆ ప్రాంతంలో భూ నిర్వాసితుల సమస్యలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని మీ దృష్టికి తెస్తున్నాము. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో రాజయ్యపేట, బుచ్చిరాజుపేట, చందనాడ, అమలాపురం, డి.ఎల్.పురం ఐదు పంచాయతీల పరిధిలో 11 గ్రామాల నుండి 5,500 ఎకరాల భూమి రైతుల నుండి బలవంతంగా ప్రభుత్వం సేకరించింది. ఈ సందర్భంగా నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ఇవ్వాల్సిన పరిహారం మరియు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీలు ఇప్పటివరకు పూర్తిగా అమలు చేయలేదు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా ముందుగా భూములు కోల్పోయిన నిర్వాసితుల సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని కోరుతున్నాము' అని లేఖలో పేర్కొన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## ఆనాడు ఒక్కడినే..ఈనాడు కోట్లాదిమందికి అండ

(మొదటిపేజీ తరువాయి)

ఆ పార్టీని వదిలి, వైయస్సార్సీపీని జగన్ స్థాపించారు. 'అప్పట్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోనూ, కేంద్రంలో నూ అధికారంలో ఉన్నప్పటికీ ఎలాంటి భయం లేకుండా ప్రజల కోసం పోరాటం చేశా. మొదటి నుంచీ ప్రజలు, దేవుడ్నే నమ్ముకుని ముందుకు సాగా. వైసీపీ ఆవిర్భావం తర్వాత దేశ రాజకీయాల్లో కూడా మార్పులు కనిపించాయి. వైసీపీ కార్యకర్తలు ఎప్పుడూ గర్వంగా కాలర్ ఎగరేసేలా పార్టీ నిలుస్తుంది. ఈ పార్టీ కొన్ని కోట్ల మంది ప్రజలదని అన్నారు. అందరి ఆశలు, ఆకాంక్షలకు ప్రతీకగా పార్టీ నిలిచింది. పార్టీ లోపల ఎప్పుడూ విలువలు, విశ్వసనీయతకు పెద్దపీట వేస్తాం. నాపై ప్రేమాభిమానాలు చూపుతున్న కార్యకర్తలు, అభిమానులకు హృదయపూర్వక కృతజ్ఞతలు. వైసీపీని అభిమానించే ప్రతి ఒక్కరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు' అని వైఎస్ జగన్ తెలిపారు. ఈరోజు మరొక్కసారి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైయస్సార్‌ను అభిమానించే ప్రతి గుండెకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడికి, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ కూడా ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఇంకా వైయస్సార్‌ను ప్రేమించే ప్రతి గుండె, ఏ రాష్ట్రంలో ఉన్నా, ఆ ప్రతి గుండెకు ఈరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానంటూ వైఎస్ జగన్ ప్రసంగాన్ని ముగించారు. పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నేతలు, నాయకులు, కార్యకర్తలతో పాటు పెద్ద ఎత్తున పార్టీ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ కేంద్ర కార్యాలయానికి పెద్ద ఎత్తున అభిమానులు, కార్యకర్తలు, నాయకులు తరలివచ్చారు. వైయస్సార్ చిత్రపటానికి పూలు సమర్పించి, నివాళులర్పించిన వైఎస్ జగన్, ఆ తర్వాత పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి ప్రసంగించారు.

## మంత్రులకూ.. రేటింగ్స్..!!

**హోం మంత్రి అనిత లాస్ట్**

**మంత్రుల పనితీరుకు సీఎం చంద్రబాబు రేటింగ్స్..**

**తొలి స్థానంలో వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు**

**నాలుగో స్థానంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**

**ఫైళ్ల క్లియరెన్స్ లో ఆలస్యం చేయొద్దని సీఎం చంద్రబాబు హెచ్చరిక**



**అమరావతి, మార్చి12 (ప్రజా ప్రతిభ):** ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సువేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రుల పనితీరుపై నిర్వహించిన సమీక్ష రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. కేవలం మాటలతో కాకుండా, ఏ మంత్రి వద్ద ఫైళ్లు ఎంత వేగంగా క్లియర్ అవుతున్నాయనే అంశంపై సీఎం స్వయంగా 'గణాంకాలతో కూడిన రేటింగ్స్' ప్రకటించడం విశేషం.. పాలనలో పారదర్శకత, వేగం పెంచడమే లక్ష్యంగా ఈ విశ్లేషణ సాగింది. ముఖ్యమంత్రి వెల్లడించిన నివేదిక ప్రకారం.. వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చె న్నాయుడు అందరికంటే వేగంగా ఫైళ్లను పరిష్కరిస్తూ మొదటి స్థానంలో నిలిచారు.

ఆయన పనితీరుపై సీఎం ప్రశంసలు కురిపించారు. అచ్చెన్న తర్వాత వరుసగా మంత్రులు నిమ్మల రామానాయుడు, కొండపల్లి శ్రీనివాస్ ఉత్తమ రేటింగ్స్ తర్వాతి స్థానాల్లో నిలిచారు. ఇక ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ జాబితాలో నాలుగో స్థానాన్ని దక్కించుకున్నారు. అయితే, కీలకమైన హోం శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న వంగలపూడి అనిత ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో అందరి కంటే చివరి స్థానంలో నిలపడం గమనార్హం. ఫైళ్లను పెండింగ్లో ఉంచడం వల్ల పరిపాలన కుంటుపడుతుందని, నిర్ణీత సమయంలోగా నిర్ణయాలు తీసుకోవాలని ఈ సందర్భంగా సీఎం స్పష్టం చేశారు. మంత్రులందరూ తమ శాఖల్లో ఫైళ్ల కదలికపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజలకు సేవలు అందించడంలో జాప్యం సహించబోమని సుతిమెత్తగా హెచ్చరించారు.

## మన విదేశాంగ విధానం అమెరికాకు తాకట్టు

**ఎవరి నుంచి చమురు కొనాలో అమెరికా పెత్తనం ఏంటి**

**ఎన్‌స్టీన్ ఫైల్స్‌లో దొరికి పోవడంతోనే అమెరికాకు దాసోహం**

**లోక్‌సభలో రాహుల్ గాంధీ ఘాటు విమర్శలు**

**న్యూఢిల్లీ, మార్చి12(ప్రజా ప్రతిభ):** భారత విదేశాంగ విధానన్ని మోడీ అమెరికాకు తకట్టు పెట్టారని విపక్షనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. రష్యా నుంచి చమురు దిగుమతులకు అమెరికా అడ్డంకులేంటని ప్రశ్నించారు. మనం చమురు ఎక్కడ కొనాలో అమెరికా నిర్ణయిస్తుందంటే మన విదేశాంగ విధానం తాకట్టు పెట్టినట్లేనని అన్నారు. హర్మూజ్ జలసంధి నుంచి పెద్ద ఎత్తున దిగుమతులు జరగాల్సి ఉంది. యుద్ధం కారణంగా దిగుమతులు ఆగిపోయాయి. ఇది ఆరంభం మాత్రమే. గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది. మనం ఎవరి నుంచి చమురు కొనాలో అమెరికా నిర్ణయిస్తోంది. రష్యా నుంచి చమురు కొనాలో..?వద్దో..? మనకు మనం నిర్ణయించుకోవాలి. రష్యా నుంచి చమురు కొనుగోలుపై అమెరికా జోక్యం ఎందుకు..? భారత్ వంటి పెద్ద దేశానికి మరోదేశం అనుమతి ఎందుకు..? ఇలా ఎందుకు జరుగుతోందా అని ఆలోచించాను. నా ప్రశ్నకు సమాధానం ఎప్‌స్టీన్ ఫైల్స్ రూపంలో దొరికింది. ఎప్‌స్టీన్ ఫైళ్ల ప్రభావం ఎల్‌పీజీ దిగుమతులపై పడినట్లు ఉంది. ఎప్‌స్టీన్‌తో సంబంధాలను పెట్రోలియం మంత్రే అంగీకరించారని రాహుల్ వ్యాఖ్యలు చేశారు. ఇవి దుమారం రేపాయి. దీంతో స్పీకర్ ఓం బిర్లా స్పందించారు. నోటీసు ఇచ్చిన అంశంపైనే మాట్లాడాలని సూచించారు. సభ్యుల ఇష్టాఇష్టాల మేరకు సభ నడవదని స్పష్టం చేశారు. ఇదే అంశంపై పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ ప్రసంగాన్ని విపక్షాలు అడ్డుకున్నాయి. ఎప్‌స్టీన్ అంటూ లోక్‌సభలో విపక్ష సభ్యులు నినాదాలు చేశారు. ఆ గందరగోళం మధ్యే మంత్రి మాట్లాడారు. ఇరాన్, అమెరికా - ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో గ్యాస్ కొరతతో భారతదేశం అల్లాడుతోందని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ప్రస్తుత పరిస్థితికి మోదీ ప్రభుత్వమే కారణమని ఆయన విమర్శించారు. పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతుందన్నారు. అమెరికా - ఇజ్రాయిల్, ఇరాన్ యుద్ధంలో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలకు 20 శాతం చమురు హోర్ముజ్ జల సంధి నుంచి వస్తుందని వివరించారు. ప్రస్తుతం ఆ జల సంధిని మూసివేశారని పేర్కొన్నారు. గ్యాస్ కొరత కారణంగా దేశవ్యాప్తంగా రెస్టారెంట్లు మూతపడ్డాయని చెప్పారు. ఎల్పీజీ గ్యాస్ కొరత నేపథ్యంలో ప్రజలు భయాందోళనలో ఉన్నారన్నారు. దేశానికి పునాది ఇంధన భద్రత అని అభివర్ణించారు. భారత్ వ్యవహారాలను అమెరికా శాసిస్తోందని మండిపడ్డారు.

## యుద్ధ డిమాండ్లను అంగీకరించాల్సిందే

**అప్పుడే యుద్ధ విరమణకు అంగీకరిస్తాం**

**ఇరాన్ విషయంలో దుందుడుకు చర్యలు అంగీకరించం**

**ప్రపంచానికి తేల్చిచెప్పిన ఇరాన్ నాయకత్వం**

**పరస్పరదాడులతో కొనసాగుతున్న ఉద్రిక్తతలు**

**రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి**

**మరిన్ని దాడులు చేస్తామంటూ ట్రంప్ హెచ్చరికలు**

**టెహ్రాన్, మార్చి12(ప్రజా ప్రతిభ):** ఇరాన్ వర్సెస్ ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య యుద్ధం 13వ రోజుకు చేరుకుంది. ఇజ్రాయెల్, అమెరికా దేశాలు సంయుక్తంగా ఇరాన్‌పై మిస్సైల్స్, డ్రోన్లతో దాడులు చేస్తున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటి వరకు 1300 మంది ఇరానీయులు చనిపోయినట్లు తెలుస్తోంది. ఇరాన్ కూడా ఏమాత్రం వెనక్కు తగ్గటం లేదు. రెండు దేశాలపై విరుచుకుపడుతోంది. అరబ్ దేశాలలోని అమెరికా ఎయిర్‌బేస్‌లపై దాడులు చేస్తోంది. యుద్ధం కారణంగా ప్రపంచ దేశాలు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయిల్, గ్యాస్ ఎరువుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక ప్రకటన చేశారు. యుద్ధానికి ముగింపు పలకాలంటే తమ షరతులకు అంగీకరించాల్సిందేనని తేల్చి చెప్పారు. భవిష్యత్‌లోనూ తమ దేశంపై ఎవరూ దాడులు చేయకూడదని అన్నారు. తమ న్యాయపర హక్కులను ప్రపంచం గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. పశ్చిమాసియాలో శాంతి, భద్రతలకు ఇరాన్ కట్టుబడి ఉందన్నారు. అయితే, ఇరాన్ భద్రతకు గ్యారెంటీ ఇస్తేనే యుద్ధం ఆపుతామని చెప్పారు. రష్యా అధ్యక్షుడు పుతిన్, పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌తో ఫోన్‌లో మాట్లాడినపుడు కూడా ఇదే విషయం చెప్పామని అన్నారు. ఈ క్రమంలో పశ్చిమాసియా లో ఉద్రిక్తతలు నానాటికీ పెరుగుతున్నాయి. ముఖ్యంగా అమెరికా, దాని మిత్ర దేశాల నౌకలపై ఇరాన్ దాడులు తీవ్రమవుతున్నాయి. తాజాగా ఇరాక్ ప్రాదేశిక జలాల్లో రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి జరిగింది. ఈ ఘటనలో ఓ భారతీయుడు మృతిచెందడం గమనార్హం. పర్షియన్ గల్ఫ్‌లో ఇరాక్ తీరం సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. దాడికి గురైన నౌకలను అమెరికాకు చెందిన సేఫ్‌సీ విష్ణు, గ్రీస్‌కు చెందిన జెఫిరోస్‌గా గుర్తించారు. సేఫ్‌సీ విష్ణు నౌక మార్షల్ ఐలాండ్స్ జెండాతో ఉండగా.. జెఫిరోస్‌పై మాల్టా జెండా ఉంది. ఈ నౌకలు తీరంలో చమురు సేకరిస్తుండగా పేలుడు పదార్థాలతో ఉన్న 'సూసైడ్ బోటు' వీటిని ఢీకొట్టినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దీంతో భారీగా పేలుడు సంభవించి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో రెండు నౌకల్లో ఉన్న 38 మంది సిబ్బందిని రెస్క్యూ టీం సభ్యులు కాపాడారు. ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. మృతుడిని భారతీయుడిగా గుర్తించారు. అయితే, అతడి పూర్తి వివరాలు మాత్రం తెలియరాలేదు. ఈ దాడి తమ పనేనని ఇరాన్ (ఎసజీని) ప్రకటించింది. ఈ మేరకు తమ అధికారిక మీడియాలో వెల్లడించింది. ఫిబ్రవరి 28న పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి పర్షియన్ గల్ఫ్, హర్మూజ్ జలసంధి మార్గంలో ప్రయాణించే చమురు నౌకలపై దాడులు జరుగుతున్న సంగతి తెలిసిందే. బుధవారం కూడా మూడు కమర్షియల్ నౌకలపై డ్రోన్ దాడులు జరిగాయి. వీటిల్లో ఓ నౌక థాయ్ జెండాతో భారత్‌కు వస్తుండగా.. యూఏఈ తీరంలో దాడి జరిగింది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబాకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం ప్రకారం.. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ అమెరికా డిమాండ్లకు ఒప్పుకోవా లని ట్రంప్ స్పష్టం చేశారు. న్యూక్లియర్ వెపన్స్ ప్రోగ్రామ్‌ను ఇరాన్ పూర్తిగా ఆపేయాలన్నారు. అలా జరగని పక్షంలో చావు తప్పదని హెచ్చరించారు. ఫిబ్రవరి 28వ తేదీ లాంటి దాడులు మరోసారి జరుగుతాయని చెప్పారు. ఇజ్రాయెల్ సాయంతో మొజ్తాబాను చంపేస్తామని తేల్చి చెప్పారు.

## దేశంలో ఇంధన కొరత లేదు

**తగినన్ని క్రూడాయిల్ నిల్వలు ఉన్నాయి**

**రిఫనరీలు పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయి**

**ఎలాంటి సంక్షోభాన్ని అయినా ఎదుర్కొంటాం**

**లోక్‌సభలో కేంద్రమంత్రి హర్దీప్ పురి సింగ్ ప్రకటన**

**మంత్రిని హేళన చేస్తూ ఎన్‌స్టీన్ ఫైళ్ల ప్రస్తావనతో గందరగోళం**

**న్యూఢిల్లీ, మార్చి12(ప్రజా ప్రతిభ):** పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ దేశంలో ఇంధన భయాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో గురువారం ఎల్‌పీజీ అంశంపై లోక్‌సభలో వాడీవేడి చర్చ జరిగింది. చర్చలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఎప్‌స్టీన్ ఫైళ్ల ప్రస్తావన తీసుకురావడంతో తీవ్ర గందరగోళం ఏర్పడింది. అయితే ఇంధన

కొరతపై కేంద్రమంత్రి నిరసనల మధ్యే తన ప్రకటన చేశారు. భారత్‌లో ఇంధన కొరత లేదని, తగినన్ని క్రూడాయిల్ నిల్వలు ఉన్నాయని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి తెలిపారు. పెట్రోల్, డీజిల్, విమాన ఇంధన సరఫరాలో ఎలాంటి కొరత లేదని చెప్పారు. దేశీయ రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని అన్నారు. ప్రజలు ఎలాంటి వదంతులు వ్యాప్తి చేయవద్దని కోరారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఎల్‌పీజీ లభ్యతపై ఆందోళన నెలకొనడంతో కేంద్ర మంత్రి లోక్‌సభలో మాట్లాడారు. 'ఆధునిక ఇంధన చరిత్రలో ప్రపంచం ఇలాంటి క్లిష్ట సమయాన్ని మునుపెన్నడూ ఎదుర్కోలేదు. భారత్ తన ముడి చమురు అవసరాల కోసం సురక్షితమైన సరఫరాలను సమకూర్చుకుంది. హర్మూజ్ సంక్షోభంతో భారత్‌కు సంబంధం లేదు. హర్మూజ్ జలసంధి భారత్‌కు తెరిచారు. ప్రధానమంత్రి చర్చలతో పరిస్థితులు సర్దుకుంటున్నాయి' అని హర్దీప్ సింగ్ తెలిపారు. ఎలాంటి సంక్షోభం తలెత్తినా ఎదుర్కునేందుకు కూడా కేంద్రం సిద్ధంగా ఉందని చెప్పారు. డొమెస్టిక్ సిలిండర్ల సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవని మంత్రి వివరించారు. సిలిండర్ల సరఫరాలో ఆసుపత్రులు, విద్యాసంస్థలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. సిలిండర్ బుకింగ్‌కు నగరాల్లో 25 రోజుల వ్యవధి, గ్రామాల్లో 45 రోజుల వ్యవధి అమలు చేస్తున్నట్టు చెప్పారు. ఎల్ఎన్‌జీ కార్గోలు దాదాపు ప్రతిరోజూ ప్రత్యామ్నాయ సరఫరా రూట్లలో ఇండియాకు వస్తున్నాయని తెలిపారు. ఒకవేళ ఘర్షణలు సుదీర్ఘకాలం కొనసాగినప్పటికీ తగినంత గ్యాస్ ఉత్పత్తి, సరఫరా ఏర్పాట్లు చేయగలిగే స్థితిలో ఇండియా ఉందని అన్నారు. గృహాలు, పరిశ్రమలకు అవసరమైన విద్యుత్ ఉత్పత్తికి ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పారు. రిఫైనరీలకు తగిన ఆదేశాలు ఇవ్వడం ద్వారా గత ఐదు రోజులుగా 28 శాతం ఎల్పీజీ ఉత్పత్తి పెరిగినట్టు హర్దీప్ సింగ్ పురి తెలిపారు. లక్షలాది భారతీయ కుటుంబాల వంటిళ్లలో ఎలాంటి కొరత లేకుండా చూసేందుకు మోదీ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని, డొమిస్టిక్ సప్లయ్‌కు పూర్తి భరోసా ఉందని చెప్పారు. ప్రధాని మోదీ చర్చల వల్ల పరిస్థితులు సర్దుకుంటున్నాయి. పెట్రోల్, డీజిల్, ఏటీఎఫ్ సరఫరాలో ఎలాంటి కొరత లేదు. దేశీయ రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయి. గృహ వినియోగ సిలిండర్ల సరఫరాకు ఇబ్బందులు లేవు. 60 శాతం ఎల్‌పీజీని మనం గల్ఫ్ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. సిలిండర్ల సరఫరాలో ఆస్పత్రులు, విద్యాసంస్థలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. సిలిండర్ బుకింగ్‌కు నగరాల్లో 25, గ్రామాల్లో 45 రోజుల గడువు విధించాం. ప్రపంచం ఇలాంటి ఇంధన సంక్షోభాన్ని ఎన్నడూ చూడలేదు. ఇతర దేశాలతో పోలిస్తే భారత్ పరిస్థితి మెరుగ్గా ఉందని తెలిపారు. మంత్రి మాట్లాడుతుండగానే రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ సభ నుంచి వెళ్లిపోయారు.

## యుద్ధ సంక్షోభంలో భారత్ తొలి విజయం

(మొదటిపేజీ తరువాయి)

పోర్ట్‌కు చేరుకున్న తొలినౌక ఇదే కావడం విశేషం. అయితే హర్మూజ్ నుంచి రావడానికి ఇరాన్ పరోక్షంగా సహకరించిందని సమాచారం. హర్మూజ్ అంతరాయాలతో భారత్‌లో ఇంధన ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ సమయంలో షెన్‌లాంగ్ విజయవంతంగా దేశానికి చేరడం, మరోవైపు భారత పతాక నౌకలు హర్మూజ్‌నుంచి వెళ్లొచ్చని ఇరాన్ అనుమతిచ్చినట్లు వార్తలు రావడం ఊరటనిస్తోంది. దీనిని నడిపిన కెప్టెన్ కూడా ఇండియనే. లైబీరియా జెండాతో ఉన్న షెన్‌లాంగ్ సూయెజ్‌మాక్స్ చమురు ట్యాంకర్ బుధవారం ముంబయి నౌకాశ్రయానికి చేరుకుంది. మూడు రోజుల క్రితమే అది హర్మూజ్ ను దాటింది. తన ప్రయాణాన్ని ఎవరూ ట్రాక్ చేయకుండా చురుగ్గా వ్యవహరించింది. మార్చి ఒకటిన ఈ ట్యాంకర్ సౌదీ అరేబియా పోర్ట్ వద్ద చమురు లోడ్ చేసుకుంది. మారిటైమ్ ట్రాకింగ్ డేటా ప్రకారం.. దాని సిగ్నల్స్ మార్చి 8న హర్మూజ్‌లో కనిపించాయి.

## డిఫెన్స్ రంగంలో సరికొత్త అధ్యాయం


(మొదటిపేజీ తరువాయి)

ప్రపంచంలోనే మొట్టమొదటి అటానమస్ మారిటైం షిప్ యార్డు కావడం విశేషం. ఈ ప్రాజెక్టు ద్వారా రక్షణ రంగానికి అవసరమైన అత్యాధునిక నౌకల నిర్మాణం ఇక్కడ జరగనుంది. సాగర్ డిఫెన్స్ ఇంజినీరింగ్ పరిశ్రమ ఏపీకి వస్తున్నందుకు ఆనందంగా ఉందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. దీంతో స్థానిక మత్స్యకారుల జీవితాల్లో మార్పులు వస్తాయన్నారు. ఈ పరిశ్రమ వల్ల 25 వేల మత్స్యకార కుటుంబాలకు లబ్ది జరుగుతుందని చెప్పారు. మత్స్యకార కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. సుదీర్ఘ సముద్ర తీరం ఉండటం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు. జువ్వలదిన్నెలో అటానమస్ మారిటైమ్ షిప్‌యార్డును సాగర్ డిఫెన్స్ అభివృద్ధి చేయనుంది. మొదటి దశలో రూ.45 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. 750 మందికిపైగా ఉద్యోగాలు కల్పించనుంది. ముంబయి కేంద్రంగా పనిచేసే సాగర్ డిఫెన్స్ సంస్థ.. అన్‌మాన్డ్ మెరైన్ సర్ఫేస్ వెహికల్స్ రంగంలోనూ పనిచేస్తోంది. ఇప్పటికే దేశ నౌకాదళం, ఐడెక్స్ (ఐడీఈఎక్స్), ఇతర భద్రతా సంస్థలతో పని చేస్తోంది. ఇక్కడ ఇంటెలిజెన్స్ మారిటైం సిస్టమ్స్, సెన్సార్లు, కమాండ్ కంట్రోల్ టెక్నాలజీలను అభివృద్ధి చేయనున్నారు.

ప్రజా ప్రతిభ
ఆంధ్రప్రదేశ్ జిల్లాలు
AndhrapradeshDistricts
Praja Pratibha News
శుక్రవారం
13 మార్చి 2026

# మొక్కజొన్నకు మద్దతు ధర కల్పించాలి

- పోలవరం మండలంలో భారీగా సాగు చేసిన మొక్కజొన్న పంట
- మద్దతు ధరతో ప్రభుత్వ కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్
- ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులకు వినతి పత్రం అందజేత



**పోలవరం ప్రతినిధి, మార్చి 12 (ప్రజా ప్రతిభ) :**

పోలవరం మండలంలో సాగు చేసిన మొక్కజొన్న పంటకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించాలని రైతు ప్రతినిధులు కోరారు. ఈ మేరకు పోలవరం మండలంలోని కృష్ణారావుపేట, కొత్తపట్టిసీమ, పాతపట్టిసీమ సొసైటీ అధ్యక్షులు కలిసి ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులకు వినతి పత్రం అందజేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.పోలవరం మండలంలో సుమారు పదివేల ఎకరాలలో మొక్కజొన్న సాగు చేశారని రైతు ప్రతినిధులు తెలిపారు. అయితే మార్కెట్‌లో మొక్కజొన్నకు సరైన ధర లభించక రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట సాగుకు రైతులు భారీగా పెట్టుబడులు పెట్టినప్పటికీ గిట్టుబాటు ధర లేక నష్టపోతున్న పరిస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని మొక్కజొన్నకు మద్దతు ధర ప్రకటించి రైతుల నుండి నేరుగా కొనుగోలు చేయాలని వారు కోరారు. రైతులు నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వమే ముందుకు వచ్చి కొనుగోలు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా పోలవరం మండలంలోనే ప్రత్యేకంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు సౌకర్యం కల్పించాలని ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులను కోరారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# పబ్లిక్ పరీక్షలు నిర్వహణకు ఏర్పాట్లు

- నంద్యాల మండలంలో 25 పరీక్షా కేంద్రాలు
- 5610 మంది విద్యార్థులు హాజరు
- ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం


**నంద్యాల, మార్చి 11, (ప్రజా ప్రతిభ )**



నంద్యాల మండలంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మార్చి 16వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు జరిగే ఈ పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వహించబడనున్నాయి. పరీక్షలు సజావుగా సాగేందుకు అవసరమైన ఏర్పాట్లను మండల విద్యాశాఖ అధికారులు చేపట్టినట్లు ఎంఈవో ఎస్. బ్రహ్మం నాయక్ తెలిపారు. మండల పరిధిలో మొత్తం 25 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో గ్రామీణ ప్రాంతంలో 5 కేంద్రాల్లో 1250 మంది విద్యార్థులు, పట్టణ ప్రాంతంలో 20 కేంద్రాల్లో 4360 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. మొత్తం కలిపి 5610 మంది విద్యార్థులు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాయనున్నారు.ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఫర్నీచర్, తాగునీరు వంటి ప్రాథమిక సౌకర్యాలు సమకూర్చినట్లు అధికారులు తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణంపదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. విద్యార్థులు తమ హాల్‌టికెట్ చూపించి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. దీనికి సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆర్టీసీ అధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకుని నిబంధనలు పాటించాలని విద్యాశాఖ అధికారులు సూచించారు.

# సహాయనిధి (సీఎంఆర్) ద్వారా మంజూరైన చెక్కుల పంపిణీ

- ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి




**శృంగవరపు కోట మార్చి 12 (ప్రజా ప్రతిభ -ఎం రమణ )**

ఎల్. కోట క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్ ) ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఆరోగ్య సమస్యలతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న 28 మంది నిరుపేద కుటుంబాలకు, సుమారు రూ.18.80 లక్షల విలువైన ఆర్థిక సాయాన్ని అందజేశారు . పేద ప్రజల కష్టాలను గుర్తించి, వారికి తక్షణమే వైద్య సాయం అందేలా ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు ఎంతో మందికి పునర్జన్మను ఇస్తున్నాయని ఈ 28 మంది లబ్ధిదారులకు సుమారు 18,80,932 రూపాయలు లబ్ధిదారులకి ఇవ్వడం జరిగిందని,మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 20 నెలల కాలంలోనే నియోజకవర్గ వ్యాప్తంగా 348 మంది బాధితులకు సుమారు రూ.2.93 కోట్ల మేర ఆర్థిక భరోసా కల్పించడం మాకెంతో సంతృప్తిని ఇస్తోందని,నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు అందే వరకు మా కృషి నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని,. ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటూ, వారి ముఖాల్లో చిరునవ్వు చూడటమే ఈ ప్రభుత్వ అసలైన విజయమని ఎమ్మెల్యే తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఐదు మండలాల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గున్నారు.

# ఘనంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుక

- వైసీపీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ
- పార్టీ జెండా ఆవిష్కరణ, వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు
- కార్యకర్తలు భారీగా పాల్గొని సంబరాలు

**జీలుగుమిల్లి, మార్చి 12 ( ప్రజా ప్రతిభ):**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జీలుగుమిల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రచార విభాగం అధ్యక్షుడు కుమ్మరి నాగేంద్ర (టోని), జడ్పిటిసి మల్లం వసంతరావు మాట్లాడుతూ పార్టీ స్థాపించి 16 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కార్యకర్తలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తూ ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కార్యదర్శి తగరం రాంబాబు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతి పేదవాడి సొంత పార్టీ అని, కార్యకర్తల ఆత్మగౌరవాన్ని కాపాడే పార్టీ అని అన్నారు. 2011 మార్చి 12న వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రజాపక్షాన నిలబడి పార్టీని స్థాపించారని, నాటి ఉపఎన్నికల నుంచి 2019లో 151 స్థానాల అఖండ మెజారిటీ వరకు పార్టీ సాధించిన విజయాలు రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతాయని తెలిపారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత జగన్‌కు దక్కుతుందని పేర్కొన్నారు.మండల పార్టీ



అధ్యక్షుడు సందా ప్రసాద్ మాట్లాడుతూ కార్యకర్తలు ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు బోధ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఉప్పల రాంపండు, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు సున్నం సురేష్, సర్పంచ్‌లు చిర్రి జగదాంబ, సున్నం వరలక్ష్మి, పార్టీ నాయకులు సాయి, భాస్కర్, మహేష్, ఆకుల రవి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన యువత కోసం ట్రైబల్ స్పోర్ట్స్ టాలెంట్ హంట్ కార్యక్రమం

- గిరిజన ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించే ప్రత్యేక కార్యక్రమం
- పోలవరం, నంద్యాల జిల్లాల్లో ట్రైబల్ స్పోర్ట్స్ టాలెంట్ హంట్ నిర్వహణ
- ఎంపికైన క్రీడాకారులకు శాప్ అకాడమీలు, స్పోర్ట్స్ స్కూల్స్‌లో శిక్షణ అవకాశాలు

**పోలవరం ప్రతినిధి, మార్చి 12 (ప్రజా ప్రతిభ) :**

గిరిజన ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడానికి ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ట్రైబల్ స్పోర్ట్స్ టాలెంట్ హంట్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి తెలిపారు. రాష్ట్రంలోని దూర ప్రాంత గిరిజన ప్రాంతాలైన పోలవరం మరియు నంద్యాల జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు వెల్లడించారు. పోలవరం పరిధిలోని రంపచోడవరం ప్రాంతం మరియు నంద్యాల జిల్లాలోని సున్నిపేట గిరిజన పాఠశాలల్లో ఈ టాలెంట్ హంట్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ ప్రాంతాలు అత్యంత దూర ప్రాంతాల్లో ఉండటంతో పాటు రవాణా మరియు కమ్యూనికేషన్ సౌకర్యాలు పరిమితంగా ఉండటం వల్ల ప్రస్తుతం జరుగుతున్న శాప్ లీగ్స్ ద్వారా అక్కడి క్రీడాకారులను పూర్తిగా గుర్తించడం సాధ్యపడడం లేదని ఆమె పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గిరిజన యువతలో ఉన్న సహజ క్రీడా ప్రతిభను వెలికితీయడానికి ప్రత్యేకంగా ట్రైబల్ స్పోర్ట్స్ టాలెంట్ హంట్ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో ఇప్పటికే శాప్ లీగ్స్ నిర్వహిస్తూ ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తిస్తున్నట్లు వివరించారు.ఈ లీగ్స్ ద్వారా ఎంపికైన క్రీడాకారులకు ఆయా క్రీడా విభాగాల్లో మరింత మెరుగైన శిక్షణ అందించేందుకు శాప్ స్పోర్ట్స్ అకాడమీలు మరియు




స్పోర్ట్స్ స్కూల్స్‌లో ప్రవేశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ట్రైబల్ స్పోర్ట్స్ టాలెంట్ హంట్ కార్యక్రమంలో పాల్గొనే అభ్యర్థులు 8 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని పేర్కొన్నారు. అభ్యర్థులు 01-04-2012 నుండి 31-03-2018 మధ్య జన్మించి ఉండాలని, ప్రభుత్వ లేదా ప్రభుత్వం గుర్తించిన పాఠశాలలో చదువుతూ గత విద్యా సంవత్సరాన్ని ఉత్తీర్ణతతో పూర్తి చేసి ఉండాలని తెలిపారు.వయస్సు నిర్ధారణ కోసం పంచాయతీ లేదా మున్సిపల్ అధికారులు జారీ చేసిన జనన ధృవీకరణ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా అభ్యర్థులు తప్పనిసరిగా సంబంధిత కుల ధృవీకరణ పత్రం కూడా సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి మెరుగైన శిక్షణ, ప్రోత్సాహం మరియు అవకాశాలు కల్పించడం ద్వారా రాష్ట్రంలో క్రీడా రంగాన్ని అభివృద్ధి చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని కొవ్వాసు జగదీశ్వరి తెలిపారు.

# చెట్ల పెంపకంతో ప్రకృతి సమతుల్యత సాధ్యం

- చేగొండపల్లి పంచాయతీ ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమం
- కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి
- పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని పిలుపు



**పోలవరం ప్రతినిధి, మార్చి 12 (ప్రజా ప్రతిభ) :**

పోలవరం మండలంలోని చేగొండపల్లి పంచాయతీ ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని



నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొని మొక్కలు నాటారు. గ్రామ పరిసరాలను పచ్చదనంతో నింపే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చెట్ల పెంపకం ద్వారా ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవచ్చని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు వచ్చి మొక్కలు నాటాలని సూచించారు. గ్రామాలు పచ్చదనంతో కళకళలాడేలా చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించడం అవసరమని పేర్కొన్నారు.మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. పర్యావరణాన్ని కాపాడటం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ప్రజలు చెట్ల పెంపకంపై అవగాహన పెంపొందించుకుని ప్రకృతి పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చేగొండపల్లి పంచాయతీ సర్పంచ్ సీతా మహాలక్ష్మి, ముచ్చిక శివకుమార్, సచివాలయం సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్సిపి ఆవిర్భావ వేడుకలు

**- 16వ వసంతంలోకి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ**





**నంద్యాల,మార్చి 12, (ప్రజాప్రతిభ)**

రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనం మడమ తిప్పని పంతం అడుగు తప్పని గమ్యం: 16వ ఏట వైఎస్సార్‌సీపీ ప్రస్థానం!, ప్రజా గుండెల్లో వైఎస్సార్‌సీపీ 15 ఏళ్ల నమ్మకం మరో పోరాటానికి సిద్ధం! వైఎస్సార్ ఆశయాలకు వారసుడు. 15 ఏళ్ల వైఎస్ జగన్ సుదీర్ఘ రాజకీయ ప్రయాణం! కష్టాల నుంచి కోట్లాది మంది ఆశల వరకు వైఎస్సార్‌సీపీ 15 ఏళ్ల విజయగాథ! ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పుట్టిన పార్టీ.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేటితో 15 ఏళ్లు పూర్తి చేసుకుని 16వ వసంతంలోకి అడుగుపెడుతోంది. 2011 మార్చి 12న ఇడుపులపాయ సాక్షిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాటిన ఈ మొక్క, నేడు రాష్ట్రవ్యాప్తంగా విస్తరించింది. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో వేడుకలు జరుపుకుంటున్నాయి. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల సాధనే లక్ష్యంగా.. ఓదార్పు యాత్ర ద్వారా ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన జగన్, 2011లో వైఎస్సార్‌సీపీని స్థాపించారు. 15 ఏళ్ల ఈ ప్రస్థానంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూసిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జననేతగా ప్రజలకు చేరువయ్యారు. నాటి నుండి సాగిన జగన్ మోహన్ రెడ్డి పోరాటం అమోఘం, అనన్య సామాన్యం.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన 3,648 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర పార్టీ చరిత్రలో ఒక కీలక మలుపు. నంద్యాలలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్సీ ఇస్సాక్ బాష ఆద్వర్యంలో వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ పీపీ నాగిరెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా ,ఎస్ ఈ సి మెంబర్ రామలింగారెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్,మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, స్టేట్ లీగల్ సెల్ అధికార ప్రతినిధి తిమ్మారెడ్డి,రాష్ట్ర మహిళ విభాగం సెక్రటరీ శశికళ రెడ్డి, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి అమృత రాజ్, వైసీపీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు రామసుబ్బయ్య, జిల్లా సెక్రెటరీ లు దేవనగర్ బాషా, శివనాగిరెడ్డి, వైసీపీ జిల్లా క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు కారు రవికుమార్, మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, సాంస్కృతిక విభాగం అధ్యక్షులు టి వి రమణ, మున్సిపల్ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు వార్డు ఇన్చార్జిలు వైసిపి నాయకులు, కార్యకర్తలు,హాజరయ్యారు.అభిమానులు ముందుగా దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. పార్టీ కార్యాలయం ఆవరణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ జెండాను వైసీపీ నేతలు ఆవిష్కరించారు. అలాగే నంద్యాల పట్టణంలోని శ్రీనివాస సెంటర్, వైఎస్సార్ సర్కిల్, సాయిబాబనగర్ లోని డా.వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు సమర్పించారు. వైఎస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్సీ ఇషాక్ భాషా, స్టేట్ సి ఈ సి మెంబర్ పిపి నాగిరెడ్డి,మాట్లాడుతూ... జననేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్థాపించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రస్థానం.. ప్రజల సంక్షేమం కోసం కులమతాలకు, వర్గాలకు, ధనిక, పేద అనే బేధం లేకుండా ప్రజల సంక్షేమమే ఊపిరిగా నిరంతరంగా కృషి చేసి 15 ఏళ్ళు పూర్తి చేసుకొని నేడు 16వ వసంతంలోకి అడుగిడుతున్న శుభ సంధర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆవిర్భావ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఓదార్పు యాత్ర నుండి వేసిన అడుగులు ప్రజల సంక్షేమం దిశగా పోరాటాలు చేస్తూ నేటికి 15 వసంతాలు పూర్తి చేసుకుందన్నారు. కష్టాల నుండి కోట్లాది మంది ఆశయాల సాధనకు కృషిచేస్తున్న పార్టీగా ప్రత్యే గుర్తింపు ఉందన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనేక విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందని, ప్రధానంగా పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నవరత్నాలాంటి పథకాలను అమలు చేసిందన్నారు. రాజకీయాలకు, వర్గాలకు అతీతంగా అభివృద్ధి పథంలో నడిపిన ఏకైక పార్టీగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని, పేర్కొన్నారు. జననేత జగన్ మోహన్ రెడ్డి రాజకీయ తెరపై తనదైన ప్రత్యేక తను చాటుకున్నారన్నారు. మడమ తిప్పని పంతం అడుగు తప్పని గమ్యం వైపు పోరాటాలు చేస్తున్న 15 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో భాగస్వామ్యులైన ప్రతి ఒక్క వైసీపీ నేతలకు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు సరికొత్త ఉత్సాహంతో పార్టీని మరింత భలోపతం చేయాలని, రానున్న ఎన్నికల్లో మరోసారి రాష్ట్రంలో ప్రభంజనం సృష్టించాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమమే ఊపిరిగా పార్టీ అహర్నిశలు పనిచేస్తుందని తెలిపారు. జననేత 15ఏళ్ల ప్రస్థానంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు, ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**పరవాడ మార్చి 12 (ప్రజా ప్రతిభ):**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అనకాపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పశ్చిమ గోదావరి జిల్లా రీజనల్ కో ఆర్డినటర్ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ రాష్ట్ర సిఈసి సభ్యురాలు బిశెట్టి వెంకట సత్యవతి అనకాపల్లి సమన్వయకర్త మలసాల భారత్ వై.సి.పి రాష్ట్ర కార్యదర్శిలు మాడుగుల మరియు పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలికులు పైల శ్రీనివాసరావు దంతులూరి దిలిపి కుమార్ గండి రవి కుమార్ పాల్గొని పార్టీ నాయకులు హాజరైన ఈ కార్యక్రమంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపన నుంచే ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగిందని తెలిపారు. పార్టీ అధికారంలో లేకపోయినా ప్రజల సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజల పక్షాన నిలబడుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మరియు నియోజకవర్గ స్థాయి పార్టీ నాయకులు, అనుబంధ విభాగల అధ్యక్షులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మారేడుమిల్లిలో ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం




**పోలవరం జిల్లా బ్యూరో :మార్చి 12(ప్రజా ప్రతిభ )**

పోలవరం జిల్లా మారేడుమిల్లి మండల కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద పార్టీ యువత అధ్యక్షుడు సత్తి సునీల్ కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఈ వేడుకలు నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలు నినాదాలు చేస్తూ ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా యువత అధ్యక్షుడు సత్తి సునీల్ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఏర్పడిన పార్టీ అని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రవేశపెట్టిన రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్ల పథకం, జలయజ్ఞం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు పేద ప్రజల జీవితాల్లో గొప్ప మార్పు తీసుకువచ్చాయని గుర్తు చేశారు.అదే సంక్షేమ పాలనను కొనసాగిచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాల ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలను అందిస్తున్నారని తెలిపారు. రైతు భరోసా, అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డయని తెలిపారు.పార్టీ బలోపేతానికి కార్యకర్తలు ఐక్యంగా పని చేసి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరవేయాలని సత్తి సునీల్ కిషోర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గొర్లె.అనిల్ ప్రసాద్ బుతూ కన్వీనర్ నల్లమిల్లి,సుబ్బారెడ్డి. కంభం,సంజయ్, కూరసంసంతోష్,ప్రభుదాస్,మల్లహరిబాబు,దొడ్డిసాయి,గొర్లె సువర్ణరాజు,దూడ బ్రాహ్మజీ,తదితరులు పాల్గొన్నారు

## గిరిజన మత్స్య రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం

**- ముసురుమిల్లి జలాశయంలో లక్షల చేప పిల్లల వదిలివేత**



**పోలవరం జిల్లా బ్యూరో :మార్చి 12(ప్రజా ప్రతిభ )**

పోలవరం జిల్లాలో గిరిజన మత్స్య రైతుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాయని రంపచోడవరం ఎమ్మెల్యే, లెజిస్లేటివ్ చైర్‌పర్సన్ మిరియాల శిరీష దేవి తెలిపారు. గురువారం ముసురుమిల్లి జలాశయంలో చేప పిల్లలను వదిలే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ గిరిజన మత్స్య రైతుల ఆదాయం పెంచేందుకు దర్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకం ద్వారా 90 శాతం సబ్సిడీతో చేప పిల్లలను జలాశయాల్లో వదులుతున్నట్లు తెలిపారు. ముసురుమిల్లి, నేలకోట, మగలిగడ్డ, బండకొండ, సూరంపాలెం జలాశయాల్లో మొత్తం 2 లక్షల 74 వేల 500 చేప పిల్లలను వదిలినట్లు చెప్పారు.గత ఫిబ్రవరి 7న పీఎంఎంఎస్‌వై పథకం కింద ఐదు జలాశయాల్లో 60 వేల చేప పిల్లలను వదిలినట్లు, ఇదే జలాశయాల్లో రెండో విడతగా మరో 79,800 చేప పిల్లలను వదిలినట్లు తెలిపారు. ఈ చర్యల ద్వారా గిరిజన మత్స్య రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలోని గిరిజన మత్స్య రైతులు సంఘాలు ఏర్పాటు చేసుకొని మత్స్య సంపదను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. జలాశయాల ద్వారా వచ్చే ఆదాయంలో కొంత భాగాన్ని గ్రామాల అభివృద్ధికి వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలవరం జిల్లా మత్స్యశాఖ అధికారి ఎస్.కె. దిల్షాద్, డీఎఫ్‌సీఎస్ వైస్ ప్రెసిడెంట్ బోలా నాగేశ్వరరావు, ఎబీడీవో అనిల్ కుమార్, అబ్జర్వర్ టి. సంతోష్, వీఎఫ్‌ఏలు, ప్రభుత్వ నాయకులు స్వప్న కుమారి, అడబాల బాపిరాజు, గణపతి, ఫీల్డ్‌మెన్, జలాశయాల కమిటీ అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంత అభివృద్ధిపై అధికారులతో సమీక్ష

**- త్రాగునీరు, రహదారులపై అధికారులకు సూచనలు**



**పోలవరం జిల్లా బ్యూరో :మార్చి 12(ప్రజా ప్రతిభ )**

పోలవరం జిల్లాలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధి, మారుమూల గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై రంపచోడవరం ఎమ్మెల్యే, లెజిస్లేటివ్ చైర్‌పర్సన్ మిరియాల శిరీష దేవి, రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎస్. బొజ్జి రెడ్డి పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ తొ వేర్వేరుగా సమీక్ష నిర్వహించారు.గురువారం రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో పోలవరం జిల్లాలోని 12 మండలాల పరిధిలో ఉన్న గిరిజన గ్రామాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా వేసవి కాలంలో గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.అదేవిధంగా మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యాలు మెరుగుపరచడం, గ్రామాల మధ్య రవాణా సౌకర్యాలను అభివృద్ధి చేయడం వంటి అంశాలపై చర్చించారు. గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామాల్లో త్రాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఈ సందర్భంగా తెలిపారు.

## ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక



**పోలవరం జిల్లా బ్యూరో :మార్చి 12(ప్రజా ప్రతిభ )**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2024--25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సామాజిక తనిఖీ ప్రజావేదికను గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలవరం జిల్లా ఏపీడీ వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంపచోడవరం మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులపై సోషల్ ఆడిట్ బృందాలు గ్రామాల వారీగా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. రికార్డుల్లో నమోదైన పనులు, వేతనదారులు చేసిన పనులు, వారికి చెల్లించిన వేతనాలు, నిధుల వినియోగం వంటి అంశాలను పరిశీలించి నివేదికలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.వేతనదారులు చేసిన పనులకు సంబంధించిన వేతనాలు సక్రమంగా అందాయా లేదా అనే విషయాన్ని కూడా సామాజిక తనిఖీ ద్వారా పరిశీలించామని తెలిపారు. గ్రామసభ తీర్మానాల ప్రకారం పనులు జరిగాయా లేదా అనే అంశాన్ని కూడా పరిశీలించినట్లు తెలిపారు. సోషల్ ఆడిట్ బృందాలు సమర్పించిన నివేదికల ఆధారంగా ప్రజావేదిక ద్వారా తనిఖీ నిర్వహించినట్లు వెల్లడించారు.కార్యక్రమంలో ఎంపీడీవో పి.వి.వి.సి ప్రసాద్, వైస్ ఎంపీపీలు బాలకృష్ణ, కుంజం వంశీకృష్ణ, ఎంపీటీసీ ఉలవల లక్ష్మి, డిపిఎం దుర్గాప్రసాద్, ఏపీఓ బి.సత్యనారాయణ, ఏపీడీ రాంబాబు, ఎస్ఆర్పీ అచ్చుతరావు, టెక్నికల్ అసిస్టెంట్లు, డిఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్‌సీపీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి: సత్తి సత్యనారాయణ రెడ్డి**

**పోలవరం జిల్లా బ్యూరో :మర్చి 12(ప్రజా ప్రతిభ )**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని పోలవరం జిల్లా మారేడుమిల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు సత్తి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద గురువారం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు.ఈ సందర్భంగా జడ్పీటీసీ గొర్లె బాలాజీ బాబు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందన్నారు. పార్టీ కార్యకర్తల కృషి వల్లే వైఎస్సార్‌సీపీ రాష్ట్రవ్యాప్తంగా బలపడిందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కూడా పార్టీ మరింత బలపడుతూ మళ్లీ అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.మండల పార్టీ అధ్యక్షుడు సత్తి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ఎల్లప్పుడూ పేదల పక్షాన నిలిచే పార్టీ అని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో చిరస్మరణీయంగా నిలిచాయని తెలిపారు. ఆ ఆశయాలను కొనసాగిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేసారని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కట్టుబడి పనిచేయాలని, రానున్న ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పట్టుదలతో కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ కొండా జకబ్, ఎంపీటీసీ లాక్కొండ రవికుమార్, కో--ఎంపీటీసీ గురుకు ధర్మరాజు, మండల బూత్ కన్వీనర్ నల్లమిల్లి సుబ్బారెడ్డి, మాజీ ఎంపీటీసీ గొర్లె అనిల్ ప్రసాద్, బీసీ సెల్ నాయకుడు గంగరాజు, గొర్లె అనుదీప్, బలుసుమిల్లి చంటి, మండల యువజన అధ్యక్షుడు సత్తి సునీల్ కిషోర్ రెడ్డి, కంభం సంజయ్, ఎల్. సతీష్, బి. సుదర్శన్, డి. బ్రాహ్మజీ, జి. సువర్ణరాజు, గుడ్డల రాజు, కంభం అజయ్, మల్ల హరి, దొడ్డి సాయి తదితరులు పాల్గొన్నారు.



## దామనపల్లి సచివాలయంలో
# ఆధార్ సేవలు ప్రారంభం



**అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి 12 ప్రజా ప్రతిభ**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం, దామనాపల్లి సచివాలయంలో గురువారం ఆధార్ కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ కుందేరి రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ మరియు పంచాయతీ పరిసర ప్రాంత ప్రజలు ఆధార్ అప్డేట్, ఫోన్ నెంబర్ లింక్, ఇతర ఆధార్ సేవలను సచివాలయంలో పొందవచ్చునని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం పంచాయతీలో నిర్వహిస్తున్న పలు అభివృద్ధి పనులకు సంబంధించి వార్డు సభ్యులతో కలిసి తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి లక్ష్మి, ఉప సర్పంచ్ చిలకమ్మా, వార్డు సభ్యులు మోహన్ రావు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయలో ఘనంగా
## 16వ వైఎస్ఆర్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం



**అరకులోయ, మర్చి 12 ( ప్రజాప్రతిభ ):**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని 16వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా, అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అరకులోయలో పార్టీ శ్రేణులు ఘనంగా ఆవిర్భావ దినోత్సవాన్ని జరిపారు. నియోజకవర్గం, మండల స్థాయిల్లో వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజలు ఇప్పటికీ గుర్తుంచుకుంటున్నారని అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం వ్యాఖ్యానించారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి రావడమే లక్ష్యమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యకర్తలు మరింత కష్టపడి పనిచేయాలని, గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు ప్రతి పార్టీ అభిమాని, కార్యకర్త, నాయకుడు సైనికుడిలా పనిచేయాలని సూచించారు. పంచాయతీ ఎన్నికల్లో గ్రామస్థాయిలో అఖండ విజయం సాధించాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ పార్టీ నాయకుడు కడాలి శివ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద ప్రజలకు, కార్యకర్తలకు, అభిమానులకు కోసం ఏర్పాటు చేసిన మజ్జిగ, మంచినీటి కేంద్రాన్ని ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ప్రారంభించారు. అదే సమయంలో స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం కార్యదర్శి ఉపాధ్యక్షుడు రేగం చాణక్య , వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ కార్యదర్శి పాంగి చిన్నారావు, అరకువేలి,డుంబ్రిగుడ మండల పార్టీ అధ్యక్షులు స్వాభి రామ్ మూర్తి, పాంగి పరశురామ్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తడబారికి సురేష్ కుమార్,అరకులోయ టౌషిప్ ఎంపీటీసీ దూరియా ఆనంద్ కుమార్,ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి అప్పాలు,అరకులోయ వైస్ ఎంపిపీలు కిల్లో రామన్న, కొర్ర సుమంజలి,అరకు అసెంబ్లీ బూత్ ఇంచార్జ్ విజయ్ పాంగి, మండల ఉపాధ్యక్షులు పల్టాసింగి విజయ్ కుమార్ గుడివాడ ప్రకాష్,ఎల్బి కిరణ్ కుమార్,అశోక్, జన్ని నరసింహమూర్తి,తాజా,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పీజీ కోర్సుకు వెళ్తున అల్లూరి జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డాక్టర్ చట్టు కమల కుమారి

**- ఘనంగా సన్మానించిన డాక్టర్ విశ్వేశ్వర నాయుడు.**



**అరకు లోయ, మార్చి 12 ( ప్రజా ప్రతిభ ):**

పీజీ కోర్సులకు వెళ్తున్న మెడికల్ ఆఫీసర్స్‌కు మరియు జిల్లా ఇంచార్జ్ డి ఐ ఓ డాక్టర్ కమలకుమారి ని సన్మాన కార్యక్రమం డి ఎం హెచ్ ఓ కార్యాలయంలో ఘనంగా జరిగింది.అల్లూరి జిల్లాలో గిరిజన సేవలకు మీరు చేసిన కృషికి అభినందనలు, తెలుపుతూ డాక్టర్ కమల కుమారి 2018 సంవత్సరంలో డుంబ్రిగుడ మండలం కిలోగూడ పీహెచ్సీ లో సుమారు రెండున్నర సంవత్సరాలు పనిచేసి 2019 లో కరోనా మహామారికి విజయవంతంగా కిల్లగూడ పీహెచ్సీ కమల కుమారి వాల సిబంధితో ఎదురుకొని కిల్లోగూడ పీఎచ్సీ పరిధిలో గల ప్రజా లకు ఎంతో ఉన్నత సేవలందించి రెగ్యులర్ పోస్టింగ్ పై అరకు వేలి మండలం గన్నెల పీఎచ్సీ లో ఎంతో సేవలందించి 2020 సంవత్సరంలో కూడా కరోనా మహామారిని ఎదురుకొని ఎంతోగాను సేవలందించినారు. ఈ సేవలని గుర్తించి తక్కువ సమయంలోనే అల్లూరి జిల్లా ఇమ్మ్యునైజేషన్ ఆఫీసర్ గా ఉన్నత శిఖరాన్ని అధిరోహించి ఇపుడు ఉన్నత విద్య భ్యాసం పీజీ కోర్సుకు ఎంపికైన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కమలకుమారిని అభినందనాలు తెలుపుతూ తిరిగి వచ్చి గిరిజన ప్రాంతాల్లో స్పెషలిస్ట్ సేవలు అందిస్తారని నమ్ముతున్నాను. మీ సేవలు అల్లూరి జిల్లాల్లో మిస్సవుతాయి. పీజీ కోర్సుకు ఎంపికైన మెడికల్ ఆఫీసర్స్‌లందరికీ అభినందనలు, తెలుపుతూ, గడ్ బ్లెస్ యూ ఆల్!! అంటూ డి ఎం అండ్ హెచ్ ఓ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విశ్వేశ్వర నాయుడు, డాక్టర్ కిరణ్ కుమార్, మరియు పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదివాసి సత్యాగ్రహ యాత్ర
# భారీ ర్యాలీతో ముగింపు : ఆదివాసి జేఏసీ





**పెదబయలు న్యూస్ :అరకులోయ మర్చి 12(ప్రజాప్రతిభ ):**

పెదబయలు మండల కేంద్రం లో 125 వ రోజుకు చేరుకుని లో ఆదివాసి సత్యాగ్రహ యాత్ర ను 3 రోజులు పూర్తి చేసుకుని భారీ ర్యాలీని నిర్వహించిన ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ డిమాండ్ చేసింది. అల్లూరి జిల్లా జేఏసీ చైర్మన్ రామారావు దొర మాట్లాడుతూ ?ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివాసి నిరుద్యోగులకు న్యాయం చేయడం కోసం ఆదివాసి ప్రాంత ఉద్యోగాలన్నీ స్థానిక ఆదివాసీలకే కల్పించేలా చట్టం చేస్తామని పలు సందర్భాల్లో ఆదివాసి ప్రాంతాల పర్యటన లో హామీ ఇచ్చి ఇప్పుడు మరిచిపోయారన్నారు. 2025 ఆగస్టు 9 న పాడేరు లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చినప్పుడు ఈ చట్టం చేస్తామని ఆదివాసి జేఏసీ కి, ఆదివాసులకు హామీ ఇచ్చారన్నారు. ?కావున షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామక చట్టం చేసేంతవరకు ఆదివాసులందరూ ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.? ఈ చట్టం చేయడం ఆదివాసులకు చారిత్రక అవసరమే కాదు తెలుగుదేశం ప్రభుత్వం యొక్క గురుతర బాధ్యత కూడా అని రామారావు దొర అన్నారు. అలాగే ఏజెన్సీ చట్టాలు రాజ్యాంగ పరిధులు పరిగణలోకి తీసుకొని షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామక చట్టం కూర్పు లో స్టేట్ కేడర్ పోస్టులలో 30శాతం, జోనల్ కేడర్ పోస్టులలో 50శాతం, లోకల్ కేడర్ పోస్టులన్నిటిని స్థానిక ఆదివాసీలతో భర్తీ చేసే విధంగా సమగ్రమైన చట్టం చేయాలని పలుదఫాలుగా ప్రభుత్వం తో జరిపిన చర్చలలో ఆదివాసి జేఏసీ స్పష్టం చేసింది, ఇప్పటికైనా షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామక చట్టం చేయకపోతే, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించిన డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా మరో మారు ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరగనుందనీ ఆదివాసి జేఏసీ హెచ్చరిస్తుంది. కావున కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చకుంటే , షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామక చట్టం చేయకపోతే ఆదివాసి జేఏసీ ఉద్యామాలు తీవ్రతరం చేసి ప్రభుత్వనికి డిమాండ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ అల్లూరి జిల్లా చైర్మన్ రామారావు దొర, మరియు గిరిజన ఉద్యోగుల సంఘం పెదబయలు మండల అధ్యక్ష కార్యదర్శులు చక్రధర్, లకే అనిల్, పలాసీ తిరుపతి రావు, రెడ్డి కమల కుమారి, నాయుడు సూర్యకళ, చెంద్దా బాలకృష్ణ, జంపరంగి రామచంద్ర శేఖర్, రూడ చిన్నయ్య, జార్సింగి మాలం నాయుడు, జర్సింగి హనుమంతు, వేచంగి ప్రసాద్ రావు, గల్లెలి ప్రసాద్ గారు, చెంద్దా అప్పన్న, బోండా భగవాన్, జర్సింగి అప్పలస్వామి , సలభంగి మత్యలింగం, కొర్ర రవి మర్రిచెట్టు కంద్రన్న, గుబారి రాధాకృష్ణ మరియు జేఏసీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ బూడిదే మాధవ రావు, గిరిజన విద్యార్థి సంఘం డివిజన్ అధ్యక్షుడు మణుగూరు బాబుజీ, పార్థసారథి, స్వామి, కొర్ర మాధవ రావు వివిధ గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## అనంతగిరిలో వైఎస్ఆర్సిపి
# 16వ ఆవిర్భావ దినోత్సవం

- ఎగిరిన పార్టీ జెండా.. మార్మోగిన 'జై జగన్' నినాదాలు
- కేక్ కట్ చేసి ఆత్మీయంగా సంబరాలు జరుపుకున్న శ్రేణులు
- హాజరైన విశేష సంఖ్యలో కార్యకర్తలు





**అనంతగిరి మార్చి 12 (ప్రజాప్రతిభ ):**

మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలే ఊపిరిగా, జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నమ్మకమే ఆయుధంగా ఆవిర్భవించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అనంతగిరి మండల కేంద్రంలో మహానేత వైఎస్సార్ విగ్రహం వద్ద గురువారం అంబరాన్నంటాయి. పార్టీ శ్రేణులు, అభిమానులు పండుగ వాతావరణంలో ఈ సంబరాలను ఘనంగా నిర్వహించారు. అనంతగిరి వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొర్ర సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో అనంతగిరి మండల ఎంపీపీ టి. మెతుల,పార్టీ నాయకులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత పార్టీ జెండాను సగర్వంగా ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు ఆత్మీయంగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మహానేత రాజన్నను, ఆయన ఆశయాలను స్మరించుకున్నారు. అనంతరం అనంతగిరి మండల అధ్యక్షుడు సూర్యనారాయణ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. పార్టీ స్థాపించిన నాటి నుంచి ప్రజల కోసమే పనిచేస్తూ, సంక్షేమ పథకాల అమలులో వైఎస్సార్‌సీపీ ఎవరికీ అందనంత ఎత్తులో ఉందన్నారు. భవిష్యత్తులోనూ జగనన్నకు అండగా నిలుస్తూ, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్తా ఒక సైనికుడిలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దూరు గంగన్న దొర, మండల ప్రధాన కార్యదర్శి దానియేలు, ఎంపీటీసీలు సిరగం అశోక్,తవిటి నాయుడు, నవీన్, రంగసాని రాంబాబు, సర్పంచులు సెంబి సన్యాసిరావు, జన్ని సన్యాసిరావు, కొర్ర సింహాద్రి, సాలెపు పెంటమ్మ, గుబాయి రఘునాథ్, మజ్జి అప్పారావు, మాజీ మండల అధ్యక్షుడు శెట్టి ఆనంద్ పంచాయితీ కమిటీ, గ్రామ కమిటీ సభ్యులు,వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలు పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు మన్యంలో
## గ్యాస్ కొరతతో ఇబ్బంది పడుతున్న ప్రజలు



**అరకులోయ, మర్చి 12(ప్రజాప్రతిభ ):**

దేశంలో ఏర్పడిన గ్యాస్ కొరత సంక్షోభం వల్ల గిరిజన ప్రాంతాల్లో గ్యాస్ సిలిండర్ల కొరత ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. గృహ వినియోగానికి అవసరమైన ఎల్పీజీ గ్యాస్ సరఫరా ఆలస్యమవడంతో అనేక కుటుంబాలు సమస్యలు ఎదుర్కొంటున్నాయి. గ్యాస్ ఏజెన్సీల వద్ద సిలిండర్ల కోసం ప్రజలు ఎక్కువసేపు వేచి ఉండాల్సి వస్తోంది. కొన్నిచోట్ల డిమాండ్ ఎక్కువగా ఉండటం మరియు సరఫరా తక్కువగా ఉండటం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని అధికారులు చెబుతున్నారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ సరఫరా నిలిపివేయడంతో ప్రముఖ పర్యాటక ప్రాంతమైన అరకులోయలో హోటల్స్ రెస్టారెంట్లు ఫుడ్ స్టాల్స్ మూత పడ్డాయి దీని కారణంగా అటు టూరిస్టులు అలాగే హోటల్ యజమానులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. గ్యాస్ సరఫరాను పెంచడం, పంపిణీ వ్యవస్థను మెరుగుపరచడం వంటి చర్యలు తీసుకోవడం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ప్రభుత్వం సరైన చర్యలు తీసుకుంటే త్వరలోనే ఈ గ్యాస్ కొరత సమస్య తగ్గే అవకాశం ఉందని ప్రజలు ఆశిస్తున్నారు.

## పై చదువు కు జిల్లా
# ఇమ్మ్యునైజేషన్ అధికారి
## సన్మానించిన జిల్లా వైద్య అధికారి

**అనంతగిరి/అరకు లోయ, మార్చి 12 (ప్రజాప్రతిభ ):**

పీజీ కోర్సులకు వెళ్తున్న మెడికల్ ఆఫీసర్స్‌కు జిల్లా ఇంచార్జ్ డి ఐ ఓ డాక్టర్ కమలకుమారి ని సన్మాన కార్యక్రమం డి ఎం హెచ్ ఓ కార్యాలయంలో ఘనంగా జరిగింది.అల్లూరి జిల్లాలో గిరిజన సేవలకు మీరు చేసిన కృషికి అభినందనలు, తెలుపుతూ డాక్టర్ కమల కుమారి 2018 సంవత్సరంలో డుంబ్రిగుడ మండలం కిలోగూడ పీహెచ్సీ లో సుమారు రెండున్నర సంవత్సరాలు పనిచేసి 2019 లో కరోనా మహామారికి విజయవంతంగా కిల్లగూడ పీహెచ్సీ కమల కుమారి వాల సిబంధితో ఎదురుకొని కిల్లోగూడ పీఎచ్సీ పరిధిలో గల ప్రజా లకు ఎంతో ఉన్నత సేవలందించి రెగ్యులర్ పోస్టింగ్ పై అరకు వేలి మండలం గన్నెల పీఎచ్సీ లో ఎంతో సేవలందించి 2020 సంవత్సరంలో కూడా కరోనా మహామారిని ఎదురుకొని ఎంతోగాను సేవలందించినారు. ఈ సేవలని గుర్తించి తక్కువ సమయంలోనే అల్లూరి జిల్లా ఇమ్మ్యునైజేషన్ ఆఫీసర్ గా ఉన్నత శిఖరాన్ని అధిరోహించి ఇపుడు ఉన్నత విద్య భ్యాసం పీజీ కోర్సుకు ఎంపికైన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కమలకుమారిని అభినందనాలు తెలుపుతూ తిరిగి వచ్చి గిరిజన ప్రాంతాల్లో స్పెషలిస్ట్ సేవలు అందిస్తారని నమ్ముతున్నాను. మీ సేవలు అల్లూరి జిల్లాల్లో మిస్సవుతాయి. పీజీ కోర్సుకు ఎంపికైన మెడికల్ ఆఫీసర్స్‌లందరికీ అభినందనలు, తెలుపుతూ, గడ్ బ్లెస్ యూ ఆల్!! అంటూ డి ఎం అండ్ హెచ్ ఓ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విశ్వేశ్వర నాయుడు, డాక్టర్ కిరణ్ కుమార్, మరియు పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీ 16వ ఆవిర్భావ దినోత్సవం

**- నక్కపల్లిఓర ఘనంగా వేడుకలు**

**- పార్టీ జెండాను ఆవిష్కరించి, వైఎస్సార్సీపీ సిద్ధాంతాలను, ఆశయాలను మరోసారి గుర్తు చేసుకున్న "వీసం రామకృష్ణ"**





**నక్కపల్లి, మార్చి 12, (ప్రజా ప్రతిభ) :**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నక్కపల్లి మండల కేంద్రంలో గురువారం రాష్ట్ర వైఎస్ఆర్సిపి నేత, రాష్ట్ర వైసీపీ కార్యదర్శి వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక వైస్సార్సీపీ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, వైఎస్సార్సీపీ సిద్ధాంతాలను, ఆశయాలను మరోసారి గుర్తు చేసుకున్నారు. అనంతరం, 16 ఏళ్ల పార్టీ ప్రస్థానాన్ని గుర్తుచేసుకుంటూ కేక్ కట్ చేసి, అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలకు హాజరైన వారందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. పార్టీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆశయాల సాధన కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర నేత వీసం రామకృష్ణ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమం నక్కపల్లి మండలంలో పార్టీ బలాన్ని, ఐక్యతను చాటి చెప్పింది. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పొడగట్ల పాపారావు, అయినంపూడి మణిరాజు, వెలగా ఈశ్వరరావు, గొర్ల గోవిందరావు, గోసల కాసులమ్మ, అల్లాడ కొండబాబు, కొప్పిశెట్టి హరి, మన బాల తాతారావు, తాళ్ల భార్గవ్, నలల రామకృష్ణ, కాకర వెంకట్రావు, తదితర నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా మరిడిమాంబ తీర్థం



**మాడుగుల,మార్చి 12 ప్రజా ప్రతిభ:**

మాడుగుల నుండి ఖండివరం వెళ్లే 3 దారిలో వెలసియున్న శ్రీమరిడిమాంబ తీర్థ మహోత్సవం గురువారం శ్రీమరిడిమాంబ రైతు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో సుమారు 5వేల మందికి అన్నసమారాధన ఏర్పాటు చేశారు. అనంతరం ఉత్తరాంధ్ర ఎడ్లబండ్ల పరుగు పందెం పోటీల్లో 15 బళు పాల్గొనగా, జేతలకు, పాల్గొన్న వారికి రూ. లక్ష నగదు బహుమతులు అందించారు. తీర్థంలో నేలవేషాలు, దింసా డాన్స్ తప్పెటగుళ్ళు, చిటికె భజనలు, కంజరీ డాన్స్ ఏర్పాటు చేశారు. రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా జెమిని డూప్స్ డాన్స్ బేబీ డాన్స్, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## శ్యామలరావు కుటుంబ సభ్యుల ఔదార్యం

**మాడుగులలోని ఆలయాలకు బూరి విరాళాలు అందజేత**



**మాడుగుల,మార్చి 12 ప్రజా ప్రతిభ:**

మాజీ సర్పంచ్ మండల జయ శ్యామలరావు, ధనలక్ష్మి దంపతుల కుమారులు మండల చాయారాం, మండల వెంకట భాస్కరరావు (రవి), మండల వెంకట సుబ్బయ్య(వాసు), మండల సత్యజిత్ రాయ్(సతీష్), మండల కనకాజీ ఆధ్వర్యంలో పలు ఆలయాలకు విరాళాలు అందిస్తూ ఆధ్యాత్మిక సేవకులుగా గుర్తింపు పొందారు. శ్రీవాసవి కన్యక పరమేశ్వరి ఆలయానికి రూ. ఒక లక్ష 25వేలు, మోదకొండమ్మ ఆలయంలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపానికి రూ. లక్ష, ప్రస్తుతం రెల్లి వీధిలోనిర్మాణం అవుతున్న పోలమాంబ ఆలయానికి రూ. 55వేలు, శ్రీదేవి ఆలయానికి రూ. 25వేల విరాళంగా అందించారు. ప్రస్తుతం జగ్గన్న చావిడి, నూకాలమ్మ కాలనీ సమీపంలో నిర్మాణంలో ఉన్న శ్రీకృష్ణ మందిరానికి సుమారు రూ.1.50వేల విలువ కలిగిన శ్రీకృష్ణని పాలరాతి విగ్రహం అందించేందుకు ఏర్పాట్లు చేశారు. ఇలా మాడుగులలో ఉన్న ఆలయాలకు విరాళాలు అందిస్తున్న మండల జయశామలరావు, ధనలక్ష్మి దంపతుల కుమారులకు పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు

## ఘనంగా ఇఫ్తార్ విందు: వేడుకకు భారీ సంఖ్యలో తరలిరానున్నముస్లిం సోదరులు



**నక్కపల్లి, మార్చి 12, (ప్రజా ప్రతిభ):**

రంజాన్ మాసం సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గంలో రేపు సాయంత్రం ఒక బృహత్తర ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో నక్కపల్లి మండలంలోని ఆమె నివాసంలో ఈ ఆత్మీయ విందును నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి పాయకరావుపేట నియోజకవర్గం నలుమూలల నుండి సుమారు వెయ్యి మందికి పైగా ముస్లిం సోదరులు హాజరుకానున్నట్లు కూటమి నాయకులు అంచనా వేశారు. రంజాన్ మాసం పవిత్రతను గౌరవిస్తూ, ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఈ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి అనిత స్వయంగా పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస దీక్ష విరమణ చేస్తారు. ఈ నేపథ్యంలో, గురువారం పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గింజాల లక్ష్మణరావు, బోధిగాలం సర్పంచ్, మండల మహిళా అధ్యక్షురాలు మునిషా బేగం, పలువురు ముఖ్య నాయకులు నక్కపల్లిలోని మంత్రి నివాసం వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించి, అన్ని సజావుగా జరిగేలా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం మత సామరస్యానికి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని ఆశిస్తున్నారు.

## ఏజెన్సీ గ్రామాల్లో మాస్ స్క్రీనింగ్ రక్త పరీక్షలు



**నాతవరం, మార్చి,12,(ప్రజా ప్రతిభ)**

గురువారం నాతవరం ఏజెన్సీ గ్రామాలైన సుందరకోట పంచాయతీలో సుందరకోట అసనగిరి కె, దద్దుగుల గ్రామాల్లో వైద్య సిబ్బంది పర్యటించి మాస్క్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించారు గిరిజనులకు సీజనల్ వ్యాధుల్లో వచ్చే జ్వరాలపై తీసుకోవలసిన జాగ్రత్తలపై తగు సూచనలు సలహాలను ఇచ్చి అవగాహన కల్పించారు ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరు రక్తనమోలను సేకరించి పరీక్షలు చేశారు ఈ కార్యక్రమంలో నాతవరం వైద్యాధికారులు డాక్టర్ ప్రసన్నకుమార్ డాక్టర్ నాగభూషణం, ఎంపీహెచ్వో కె ,వి, రమణ, హెల్త్ అసిస్టెంట్లు పోలిపర్తి బైరాగి కాశపు ప్రసాద్, ఎమ్మెల్ హెచ్ పి సుధాకర్, కురస సత్యనారాయణ ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు

## పరీక్షల ముందు పదో తరగతి విద్యార్థులకు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూత





**నక్కపల్లి, మార్చి 12, (ప్రజా ప్రతిభ) :**

దానధర్మ చారిటబుల్ ట్రస్ట్, ఊటుకూరు వెంకటరమణ, రాట్నాల సూర్య ల సహకారంతో, రెండు తెలుగు రాష్ట్రాల్లోని పదో తరగతి విద్యార్థులకు అండగా నిలిచింది. 10, వేల మంది విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ చేయాలనే బృహత్తర లక్ష్యంలో భాగంగా, ఈరోజు ఈదటం హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష అట్టలు వితరణ చేశారు.దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ వితరణ సభ్యులు నీలాపు వెంకటరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పరీక్ష అట్టలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి మంచి మార్కులతో ఉత్తీర్ణులై ఉన్నత విద్యను అభ్యసించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకోవడానికి విద్యే సరైన మార్గమని, ఈ పరీక్ష అట్టలు వారి ప్రయత్నంలో ఒక చిన్న చేయూతని ఆయన గుర్తుచేశారు.ఈ ఉన్నతమైన కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాణిక్యం, ఏసు రత్నం, పండు, సూరిబాబు, పాలుపంచుకున్నారు. స్కూల్ ప్రధానోపాధ్యాయులు సైతం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న ఈ కృషిని గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది అభినందించారు. విద్యార్థులకు పరీక్ష అట్టలు అందజేయడం ద్వారా వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాకుండా, విద్యావ్యాప్తికి ట్రస్ట్ కట్టుబడి ఉందని ఈ కార్యక్రమం స్పష్టం చేసింది.

## 14న జనసేన పండుగ: నక్కపల్లిలో ఉత్సాహంగా సన్నాహక సమావేశం..!

**- జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**



**నక్కపల్లి, మార్చి 12, (ప్రజా ప్రతిభ):**

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 14వ తేదీన, జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం నక్కపల్లిలో ఘనంగా వేడుకలు నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సన్నద్ధమవుతున్నారు. ఈ మేరకు నక్కపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ బోడుపాటి శివ దత్ అధ్యక్షతన ఒక సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు.జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలు, ఏర్పాట్లపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని బోడుపాటి శివ దత్ పిలుపునిచ్చారు. పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ఈ వేడుకలను ఒక వేదికగా ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఉపమాక జనసేన గ్రామ శాఖ అధ్యక్షుడు పాము గణేష్, ఎలమంచిలి చంద్రరావు, కురుందాసు అప్పలరాజు, పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

## బీసీ బాలికలు హాస్టల్ను సందర్శించిన ఎమ్మెల్యే



**మాడుగుల/చీడికాడ మార్చి 12 ప్రజా ప్రతిభ**

చీడికాడ మండల కేంద్రంలో ఉన్న బీసీ హాస్టల్ బాలికలు సమస్యలపై ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి స్పందించి రాష్ట్ర విద్యాశాఖ మరియు ఐటి శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ ఆదేశాలతో చీడికాడ గవర్నమెంట్ ఉన్నత పాఠశాలలను మరియు బిసి హాస్టల్ (బాలికలు) నీ ఎమ్మెల్యే సందర్శించి, విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం చీడికాడలో అసంపూర్తిగా నిలిచిన బిసి హాస్టల్ భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు , తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఐతంపూడిలో ఘనంగా శ్రీ మరిడిమాంబ జాతర

**- జాతరకి ముఖ్య అతిథులుగా తరలివచ్చిన గుడివాడ అమర్నాథ్, బత్తుల తాతయ్య బాబు**

**బుచ్చయ్యపేట, మార్చి 12, ప్రజా ప్రతిభ.**

మండలంలో ఉన్న ఐతంపూడి గ్రామంలో శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ అమ్మవారి పండుగ ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ పెద్దాడ నాయుడు ఆధ్వర్యంలో మరియు గ్రామ పెద్దలు, ప్రజలు, యూత్ కుర్రవాళ్ళు అందరూ సహకారంతో ఈ యొక్క పండగ ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా సంస్కృతి కార్యక్రమాలు, జిల్లా స్థాయి ఎడ్ల పందాలు పోటీలు, ముగ్గుల పోటీలు, బైక్స్ లో పందాలు ఏర్పాటు చేశారు. ఈ పండుగకి ముఖ్య అతిథులుగా చోడవరం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, ఉమ్మడి విశాఖ జిల్లాల జడ్పిటిసిల ఫోరం అధ్యక్షులు దొండా రాంబాబు, రావికమతం మండలం వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు కంచిపాటి జగన్నాధ రావు,



బుచ్చయ్యపేట మండలం వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు జోగా కొండబాబు, మండలంలో ఉన్న అన్ని పార్టీలకు సంబంధించి నాయకులు, కార్యకర్తలు తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

# ప్రతిభావంత విద్యార్థులకు ఎమ్మెల్యే అభినందనలు





**రావికమతం, మార్చి 12, ప్రజా ప్రతిభ.**

మండలంలో ఉన్న మరుపాక ఏపీ మోడల్ స్కూల్లో చదువుతూ ఇటీవల పలు ప్రతిభ పాటవ పోటీ పరీక్షలు, పార క్రీడా పోటీల్లో మంచి ప్రతిభ చూపి జిల్లా, రాష్ట్ర స్థాయిలో అవార్డు పొందిన దివ్యాంగ విద్యార్థులను ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు ప్రశంసించారు. మరుపాక ఏపీ మోడల్ స్కూల్ కు చెందిన దివ్యాంగ విద్యార్థి ఆర్. ధనుష్ పారా బాల్ బాడ్మింటన్ చాంపియన్ షిప్ లో స్టేట్ కు ఎంపికయ్యారు. దివ్యాంగ విద్యార్థిని జి. ఆదిలక్ష్మి పారా బాడ్మింటన్ లో జాతీయ స్థాయికి ఎంపికైంది. ఇటీవల విజయనగరంలో జరిగిన పారా క్రీడా పోటీల్లో 3స్వర్ణాలు, 2రజిత పతకాలు సాధించింది. అలాగే ఎనిమిదో తరగతి చదువుతున్న 11మంది విద్యార్థులు ఎన్ ఎం ఎం ఎస్ పరీక్షలో మంచి ప్రతిభ చూపే జాతీయ స్థాయి ఉపకార వేతనానికి అర్హత సాధించారు. ఎం ఎల్ ఏ రాజు బుధవారం మోడల్ స్కూల్ ను సందర్శించారు. ఈసందర్భంగా పారా క్రీడా పోటీల్లో గెలుపొందిన, పోటీ పరీక్షల్లో అర్హత సాధించిన విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు. 10వ తరగతి విద్యార్థులు వత్తిడికి గురికాకుండా చదవాలని, పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించి స్కూల్ కి మంచి పేరుతేవాలని సూచించారు. ఈసందర్భంగా బాలికలకు వసతి గృహం, క్రీడా ప్రాంగణ స్థలాన్ని పరిశీలించారు. వసతి గృహం స్థల సమస్యపై నాయకులు, ప్రిన్సిపాల్, అధికారులతో మాట్లాడారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్స్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ సత్య సునీల్,ఏపీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాజన కొండనాయుడు, టీడీపీ మండల అధ్యక్షులు కోమటి శంకరరావు, ఎంపీటీసీ సూర్యనారాయణ స్కూల్ కమిటీ చైర్మన్ కాశెట్టి రాజు, మాజీ ఎంపీటీసీ రాంబాబు, గ్రామ నాయకులు పందురి సత్తిబాబు, మరియు గ్రామ కోటమి నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో వ్యవసాయానికి సాగు నీరు..

## - 29 లక్షలతో నిర్మించనున్న లైనింగ్ పనులకు భూమిపూజ
## - 12వేల ఎకరాల భూములకు పూర్తి స్థాయిలో సాగునీరు. ఎం ఎల్ ఏ రాజు



**రావికమతం, మార్చి 12, ప్రజా ప్రతిభ.**

ఆయకట్టు భూములకు సాగునీరు అందించే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని చోడవరం ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు అన్నారు. 29కోట్లతో చేపట్టనున్నమాడుగుల మండలం పెద్దేరు జలాశయం రావిపాలెం జీరో నుంచి రావికమతం మండలం మెడివాడ పెద్ద చెరువు వరకు అక్కడ నుంచి బుచెయ్యపేట మండలం గున్నెంపూడి చిన్నాల చెరువు వరకు 26కిలోమీటర్ల సిమెంట్ లైనింగ్ పనులను బుడ్డి బంద వద్ద ఆయన బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జలాశయం నిర్మించి ఏళ్లు గడుస్తున్న పుష్కలముగా నీరు వున్నప్పటికీ కాలువలు సక్రమంగా లేకపోవడంతో ఆయకట్టు భూములకు సాగునీరు అందేది కాదు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ విషయాన్ని రావికమతం, మాడుగుల మండలాల రైతులు ఎం ఎల్ ఏ దృష్టికి తీసుకువెళ్లారు. ఈమేరకు చోడవరం ఎమ్మెల్యే రాజు, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. ఈమేరకు ఆయన స్పందించి నిధులు మంజూరు చేయించడంతో పనులు ప్రారంభించారు. ఈపనులు వలన 12వేలు ఎకరాలకు సాగునీరు డోకా ఉండదన్నారు. సిమెంట్ లైనింగ్ పనులో నాణ్యత పాటించాలన్నారు. ఖరీఫ్ సీజన్ కు నీరు అందే పనులు విధంగా త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన కొండనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కోమటి శంకరరావు, డి ఈ స్వామినాయుడు, తహసీల్దార్ అంబేద్కర్ జె ఈ లు పైడితల్లి నాయుడు, ప్రకాశరావు పలు గ్రామాల సర్పంచ్ లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ వీఆర్పీలు, టెక్నికల్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమావేశం




**నాతవరం మార్చి 12, ప్రజా ప్రతిభ.**

నాతవరం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉపాధి హామీ పథకంపై వీఆర్పీలు, టెక్నికల్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏపిఓ దాసరి కొండాజీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏపీఓ దాసరి కొండాజీ మాట్లాడుతూ ఎంపీడీవో ఎం.ఎస్. శ్రీనివాస్ ఆదేశాల మేరకు జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధి పనులు కల్పించాలని సూచించారు. ఉపాధి హామీ పథకంలో పనిచేసే కార్మికుల హాజరు తప్పనిసరిగా ముఖ ఆధారిత విధానం ద్వారా నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తూ పనులు నిర్వహించాలని సూచించారు.అలాగే పనుల అమలులో పారదర్శకత ఉండాలని, వేతన దారులకు సమయానికి వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ స్థాయిలో పనులు సక్రమంగా అమలు అయ్యేలా వీఆర్పీలు, టెక్నికల్ అసిస్టెంట్లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఇంజినీరింగ్ కన్సల్టెంట్ రాధికతో పాటు వీఆర్పీలు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

# జ్ఞాన సరస్వతి స్కూలు నందు ఘనంగా సరస్వతి హోమః

## - టెన్త్ విద్యార్థులకు విజయం చేకూరాలనే సరస్వతి పూజా... స్కూల్ చైర్మన్ కంచర్ల సూర్య ప్రకాష్, డైరెక్టర్ బొడ్డేటి సురేష్



**గోకవరం మార్చి 12 (ప్రజా ప్రతిభ న్యూస్)**

గోకవరం మండలంలో ప్రముఖ విద్యాసంస్థ అయిన జ్ఞాన సరస్వతి విద్యానికేతన్ స్కూల్ నందు ఘనంగా సరస్వతి దేవి హోమం నిర్వహించారు. స్కూలు చైర్మన్ కంచర్ల సూర్య ప్రకాష్, స్కూల్ ఫౌండర్ డైరెక్టర్ బొడ్డేటి సురేష్ దంపతుల ఆధ్వర్యంలో స్కూల్ ఆవరణలో వేద పండితులు సరస్వతి పూజ , హోమం నిర్వహించారు.ఈసందర్భంగా స్కూలు చైర్మన్ కంచర్ల సూర్య ప్రకాష్ , స్కూలు ఫౌండర్ , డైరెక్టర్ బొడ్డెటి సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అందరూ పబ్లిక్ పరీక్షలలో ఘనవిజయం సాధించాలని వారందరికీ ఆ సరస్వతి దేవి అనుగ్రహం కలగాలని జ్ఞాన సరస్వతి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు సరస్వతి హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించమన్నారు.

# నరాలశెట్టి వారి నూతన గృహా ప్రవేశ వేడుకలో పాల్గొన్న కంబాల



**గోకవరం మార్చి 12 (ప్రజా ప్రతిభ న్యూస్)**

తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట నియోజకవర్గం గోకవరం గ్రామం ఇందిరమ్మ మోడల్ కాలనీలో గురువారం జరిగిన రామసేన సిబ్బంది నరాలశెట్టి వెంకన్న, శ్రీమతి సత్యవేణిల నూతన గృహప్రవేశ కార్యక్రమంలోవిశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు రామసేన సభ్యులు బీజేపీ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు

# డాక్టర్ జి వైశాలి ని సత్కరించిన గోకవరం ప్రాణ స్నేహితులు గ్రూప్ అసోసియేషన్



**గోకవరం మార్చి 12 (ప్రజా ప్రతిభ న్యూస్)**

కనిపించని దేవుడు ఆ పరమాత్ముడు అయితే కనిపించి పునర్జన్మ నిచ్చే దేవుడు డాక్టర్ అని తూర్పుగోదావరి జిల్లా ఫైర్ మెన్ జిల్లా అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గంగ్రెడ్డి మోహన్ అన్నారు.గోకవరం ప్రాణ స్నేహితులు గ్రూప్ మెంట్స్ అసోసియేషన్ తరుపున గురువారం గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ డాక్టర్ రామలక్ష్మి ని, గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ( ప్రభుత్వ ఆసుపత్రి ) లో నూతనంగా విధుల్లో జాయిన్ అయిన తూర్పుగోదావరి జిల్లా ఫైర్ మెన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గంగ్రెడ్డి మోహన్ మేనకోడలు డాక్టర్ జి వైశాలిఎం బి బి ఎస్ ని గోకవరం ప్రభుత్వ ఆసుపత్రిలో మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ రామలక్ష్మి కి డాక్టర్ వైశాలి లి సాలువా కప్పి సత్కరించారు, అనంతరం డాక్టర్ వైశాలి కి ప్రాణ స్నేహితులు అసోసియేషన్ తరపున తూర్పుగోదావరి జిల్లా ఫైర్ మెన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గంగ్రెడ్డి మోహన్ సాలువా కప్పి ఘనంగా సత్కరించారు అనంతరం ప్రాణ స్నేహితుల అసోసియేషన్ తరపునుంచి డాక్టర్ వైశాలికి డాక్టర్ రామలక్ష్మి కి పుష్పగుచ్చిన అందించి శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో అనేకమంది పేదలకు చక్కని ఓర్పు సహనంతో కలిగిన వైద్యాన్ని అందిస్తూ పేద ప్రజల దీవెనలు పొందాలని డాక్టర్ వైశాలి తన జీవితంలో ఉన్నతమైన స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు అభినందనలు తెలిపిన వారిలో కందుల సత్య నారాయణ, కరాసు శివరామకృష్ణ, పల్లెల బాబి మామిడి వీరభద్రరావు దొండపాటి చంద్రశేఖర్ నక్కా రామరాజు విశ్వం శెట్టి లక్ష్మణ్ శివకుమార్, బోటు శ్రీనివాస్, బత్తిన రామకృష్ణ వై వి ఎస్ నారాయణ, కంచర్ల ముద్దుల శ్రీను పలువురు పాల్గొన్నారు

# వైఎస్ షర్మిళారెడ్డి యాత్రకు విశేష ప్రజా స్పందన

## -హర్షాతిరేకాలు వ్యక్తం చేసిన కాంగ్రెస్ నేతలు
## -బాలేపల్లి మురళీధర్‌కు చిరు సత్కారం..




**రాజమహేంద్రవరం, మార్చి 12 (ప్రజా ప్రతిభ) :**

దేశానికి రాహుల్ గాంధీని ప్రధానిగా.. రాష్ట్రానికి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయ షర్మిళమ్మను ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముందుకు సాగాలని ఆ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించేందుకు చేపట్టిన ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర విజయవంతం కావడం పట్ల వారు హర్షాతిరేకాలు వ్యక్తం చేసారు. స్థానిక మున్సిపల్ కాలనీలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాయంలో గురువారం జరిగిన మీడియా సమావేశంలో రాజమండ్రి అర్బన్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ మాట్లాడుతూ ఇటీవల తెలంగాణా రాష్ట్రంలోని వికారాబాద్‌లో డిసిసి జిల్లా అధ్యక్షులకు శిక్షణా తరగతులు నిర్వహించారని తాను వాటికి హాజరైనట్టు తెలిపారు. ఇకపై అన్ని తాను రాజమండ్రి అర్బన్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేయాలని అక్కడ జరిగిన సమావేశం ద్వారా ఉత్తర్వులు అందుకున్నట్టు తెలిపారు. ముఖ్యమైన నగరాలు, కార్పొరేషన్ల పరిధిలోని అధ్యక్షులను డిసిసిలుగా కాంగ్రెస్ పరిగణిస్తోందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ శిక్షణా తరగతులకు హాజరై తమతో పాటు కుటుంబ సభ్యులతో కూడా ఆత్మీయంగా మాట్లాడారని తెలిపారు. తూర్పు గోదావరి జిల్లాలోని గోపాలపురం, రాజానగరంలో జరిగిన షర్మిళారెడ్డి ఉపాధి హామీ పరిరక్షణ యాత్రను పిసిసి ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్, ఇన్‌చార్జ్ కాకర్ల హరిబాబు విజయవంతం చేసారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆమె చేపట్టిన యాత్రకు విశేష ప్రజా స్పందన వచ్చిందన్నారు. పిసిసి ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ షర్మిళ యాత్ర సాగిందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదని ఆమె స్పష్టమైన సంకేతాలు ఇచ్చారన్నారు. ఈ పథకాన్ని ఉద్దేశ్యపూర్వకంగా నిర్వీర్యం చేసి ఉపాధి కూలీలకు దెబ్బకొట్టాలని కేంద్రం భావించడం దారుణమన్నారు. రాజమండ్రి పార్లమెంట్ కో ఆర్డినేటర్ టీకే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకా గాంధీ పిలుపు మేరకు ఘర్ వాపస్ ఆవో కార్యక్రమాన్ని చేపడుతున్నామని, దానిలో భాగంగా పార్టీలో క్రియాశీలకంగా పనిచేసి దూరంగా ఉన్న వారందర్నీ కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్నట్టు వివరించారు. చంద్రబాబు, జగన్ సహా అందరూ కాంగ్రెస్ పార్టీ నుంచి వెళ్లిన వారేనని, తిరిగి వచ్చిన వారందరికీ సముచిత గౌరవం కల్పిస్తామన్నారు. ఇకపై పార్టీ కార్యక్రమాలు కూడా విస్తృతంగా కొనసాగుతాయని, కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. కాంగ్రెస్ నాయకులు మోతా శారద, కాకర్ల హరిబాబు, డాక్టర్ రాజశేఖర్, బత్తిన చంద్రరావు, మేడవరపు భద్రం దొర, సింధియా రాణి, బర్రే సుబ్రహ్మణ్యం, తాడి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాజమండ్రి అర్బన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన బాలేపల్లి మురళీధర్‌కు దుశ్శాలువాలతో చిరు సత్కారం చేసి అభినందనలు తెలిపారు.

# ప్రతీది రాజకీయం చేయడమే వైసిపి నైజమా..?

## -ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, మార్చి 12 (ప్రజా ప్రతిభ) :**

ప్రతీ చిన్న అంశాన్ని రాజకీయంగా మలచడం వైసిపి నైజమని, శవ రాజకీయాలు చేయడమే వారి పని అయిందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) తీవ్రంగా విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు.స్థానిక లలితానగర్‌లోని ఫారెస్ట్ కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో 62 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) చెక్కులు, రెండు ఎల్ ఓసీలు కలిపి మొత్తం రూ.42,89,541లను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 20 నెలల్లో మొత్తం 510 మంది లబ్ధిదారులకు రూ.4,36,38,493లను సీఎం ఆర్ఎఫ్ చెక్కుల రూపంలో అందించామని తెలిపారు. ఇందులో గత వైసిపి ప్రభుత్వ హయాంలో వైద్యం చేయించుకుని చెక్కులు అందక నిర్లక్ష్యానికి గురైన 8 మందికి రూ.6,48,288లను అందజేశామని చెప్పారు. అలాగే రెండు ఎల్‌ఓసీలకు రూ.9,52,810లను మంజూరు చేసినట్లు వివరించారు. గతంలో 445 మందికి రూ.3,93,48,952లు ఇచ్చామని, ప్రస్తుతం ఇచ్చిన సహాయంతో కలిపి మొత్తం 510 మందికి రూ.4,36,38,493లు అందించినట్లు తెలిపారు. ఇంకా 105 మందికి రూ.2,11,02,143లు ఇవ్వాల్సి ఉందని పేర్కొన్నారు.వైసిపి ప్రభుత్వ కాలంలో ఈ నియోజకవర్గంలోనే కాక రాష్ట్రవ్యాప్తంగా ఒక్కరికైనా సీఎం ఆర్ఎఫ్ చెక్కు ఇవ్వలేకపోయారని ఎమ్మెల్యే వాసు ప్రశ్నించారు. అప్పట్లో హామీలు ఇచ్చి మభ్యపెట్టిన వారికి కూడా ప్రస్తుతం కూటమి ప్రభుత్వం న్యాయం చేస్తోందని, ఇది ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు.నగరంలో కల్తీ పాల ఘటన తీవ్ర విషాదాన్ని కలిగించిందని, ఒక ప్రైవేట్ పాల వ్యాపారి నిర్లక్ష్యం వల్ల కొందరు ప్రాణాలు కోల్పోయారని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు వైద్యం అందించడంతో పాటు మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించిందని చెప్పారు. అయితే ఈ ఘటనను కూడా రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించుకోవడం వైసిపి నాయకుల తీరని విమర్శించారు.

అలాగే బొల్లినేనిలో నాగాంజలి ఆత్మహత్య ఘటనలో ఆమె తల్లిదండ్రులను జగన్‌మోహన్ రెడ్డి వద్దకు తీసుకెళ్లి సాయం చేస్తామని చెప్పి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. అనంతరం భవాని చారిటబుల్ ట్రస్ట్ తరఫున రూ.2 లక్షలు అందజేసినట్లు తెలిపారు. రెయిన్‌బో ఆసుపత్రిలో కల్తీ పాల ఘటనకు గురై చికిత్స పొందుతూ మరణించిన 2 సంవత్సరాల 9 నెలల బాలుడి కుటుంబాన్ని



పరామర్శించినప్పుడు, తమ సహకారాన్ని వారు గుర్తుచేసుకున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గత వైసిపి పాలనలో యువత నిరాశకు గురైందని, అయితే కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ ప్రకటనతో పాటు ఐటీ పరిశ్రమలను తీసుకువస్తోందని అన్నారు. విశాఖలో గూగుల్ సంస్థ రాకుండా వైసిపి నాయకులు అడ్డంకులు సృష్టిస్తున్నారని, రాష్ట్రంలో పరిశ్రమలు రావద్దనే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గతంలో రెచ్చిపోయిన రౌడీషీటర్లపై చర్యలు తీసుకుంటూ శాంతిభద్రతలను కాపాడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, మజ్జి రాంబాబు, అత్తి సత్యనారాయణ, కాశీ నవీన్ కుమార్, నక్కా చిట్టిబాబు, పిక్కి నాగేంద్ర, వర్రే శ్రీనివాసరావు, కంటిపూడి శ్రీను, ఉప్పులూరి జానకిరామయ్య, జక్కంపూడి అర్జున్, మరుకుర్తి రవి యాదవ్, మళ్ల వెంకటరాజు, కేలం శ్రీను, దాస్యం ప్రసాద్, అగురు ధన్‌రాజ్, చొప్పర్ల భద్రరావు, చింతపల్లి నాని, మాలే విజయలక్ష్మి, ద్వారా పార్వతి సుందరి, కోసూరి చండీప్రియ, కప్పల వెలుగు కుమారి, సయ్యద్ అప్సరి, పాలవలస భద్రం, బంగారు నాగేశ్వరరావు, బండారు శ్రీను, బొర్రా చిన్ని, ఈతలపాటి రవి, సలాది ఆనంద్, యాళ్ల శ్రీను, మామిడి శ్రీను, కందికొండ అనంత్, కానేటి ప్రభుదాస్, కానేటి కృపామణి, వానపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో అందుబాటులో ఎల్పీజీ గ్యాస్

**-సమృద్ధిగా గ్యాస్ స్టాక్‌లు వదంతులు నమ్మవద్దు**

**-సమస్యలపై హెల్ప్‌లైన్ 8074661259 సంప్రదించండి**

**- జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్**



**రాజమహేంద్రవరం, మార్చి 12 (ప్రజా ప్రతిభ) :**

జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేవని,అవసరానికి తగిన విధంగా గ్యాస్ అందుబాటులో ఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ తెలిపారు. గురువారం సాయంత్రం బొమ్మూరు కలెక్టరేట్‌లో గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు, సంబంధిత అధికారులతో గ్యాస్ నిల్వలు మరియు సరఫరా పరిస్థితులపై ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జేసీ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ, ప్రతి గ్యాస్ ఏజెన్సీ తమ వద్ద ఉన్న ప్రస్తుత స్టాక్, నమోదైన బుకింగ్‌లు, గ్యాస్ సరఫరాకు పట్టే రోజుల వివరాలను వినియోగ దారులకు స్పష్టంగా కనిపించేలా బోర్డు లో ప్రదర్శించాలని సూచించారు. సోషల్ మీడియాలో వస్తున్న వదంతుల కారణంగా కొంతమంది వినియోగ దారులు అధికంగా గ్యాస్ బుకింగ్‌లు చేస్తున్నారని తెలిపారు. అయితే జిల్లాలో గ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, వినియోగ దారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.జిల్లాలో ప్రస్తుతం సుమారు 212 మెట్రిక్ టన్నుల గ్యాస్ స్టాక్, 14,829 సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో రోజువారీ సగటు వినియోగం సుమారు 11 వేల సిలిండర్లుగా ఉండగా, రీఫిల్లింగ్ యూనిట్ల ద్వారా ఎప్పటికప్పుడు సరఫరా జరుగుతోందన్నారు. గృహ వినియోగదారులతో పాటు సంక్షేమ హాస్టళ్లు, ఆసుపత్రులకు గ్యాస్ సరఫరాలో ప్రాధాన్యత ఇవ్వాలని గ్యాస్ ఏజెన్సీలకు సూచించారు. గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌లో విక్రయించకుండా అధికారులు కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని ఆదేశించారు.సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న వదంతులను నమ్మవద్దని, జిల్లా అధికారిక మార్గాల ద్వారా విడుదలయ్యే సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని ప్రజలను కోరారు. గ్యాస్ బుకింగ్ లేదా సరఫరా సంబంధిత సమస్యలు తలెత్తిన పక్షంలో 8074661259 హెల్ప్‌లైన్ నంబర్ను సంప్రదించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సప్లైస్ అధికారి వి. పార్వతి, సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దారులు, గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మీ భూమిపై మీకు మాత్రమే హక్కు...

## ప్రైవేట్ వ్యక్తుల ఫోటోలు ముద్రించే అర్హత లేదు

**రాజముద్ర తో కూడిన పట్టా పాస్ పుస్తకాలను పంపిణీ**

**కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



**గోకవరం మార్చి 12 (ప్రజా ప్రతిభ న్యూస్)**

గోకవరం మండలం సూదికొండ గ్రామంలో రాజముద్రతో కూడిన పట్టా పాస్ పుస్తకాలను హక్కుదారులకు పంపిణీ చేసిన జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ..గత వైసిపి ప్రభుత్వ పాలనలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో అనేక అక్రమాలకు పాల్పడ్డారని.. ఇది గమనించిన ప్రజలు వైసీపీని ఇంటికి సాగనంపడం జరిగిందన్నారు...

మీ భూమిపై మీకు మాత్రమే హక్కు ఉందని ప్రైవేట్ వ్యక్తులకు ఫోటోలు ముద్రించి అర్హత లేదన్నారు. అందుకనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పారదర్శకతతో క్యూఆర్ కోడ్ తో రాజముద్ర పాస్ పుస్తకాలను ఇవ్వడం జరిగిందన్నారు.

తాతల నుండి తండ్రి వద్ద నుండి వారసత్వంగా వచ్చిన భూమిపై, మీరు కష్టపడ్డ సంపాదించుకున్న భూమిపై నిస్సిగ్గుగా జగన్మోహన్ రెడ్డి ఫోటో ముద్రించుకోవడం సిగ్గుచేటు అన్నారు.

## ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ

## 16వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు





**గోకవరం మార్చి 12 (ప్రజా ప్రతిభ న్యూస్)**

గోకవరం మండలంలోని 14 గ్రామపంచాయతీ పరిధిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా రంప ఎర్రం పాలెం, పెంటపల్లి, గోకవరం, కృష్ణుని పాలెం, తంటికొండ వివిధ గ్రామాలలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు, చిత్రపటాలకు ఆయా గ్రామాల వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వైసిపి నాయకులు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి హాయంలో ప్రజా రంజిక పాలన సాగింద అన్నారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం ఎన్నో కష్ట నష్టాలను, ఇబ్బందులను ఎదుర్కొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మేలైన మంచి పాలన అందించారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు విర్రవీగలేదని,ఓడిపోయమని కృంగిపోలేదని స్పష్టం చేశారు. దేశంలో అన్ని రాష్ట్రాలు, ప్రభుత్వాలు, ప్రజలు ఆంధ్రప్రదేశ్లో జగన్మోహన్ రెడ్డి పాలన వైపు చూసే విధంగా మంచి పాలన అందించారన్నారు. ముఖ్యమంత్రి హాయంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల హృదయులు నిలిచిపోయయిన్నారు. మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగించాలని మహోత్తర సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్థాపించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ రోజున కోట్లాది ప్రజల విశ్వాసానికి ప్రతిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ

## ప్రతిష్ఠాపనకు కంబాల 50 వేలు విరాళం

**మహిళలకు ఉచితంగా పట్టు చీరలు పంపిణీ**



**గోకవరం మార్చి 12 (ప్రజా ప్రతిభ న్యూస్)**

పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం, దేవిపట్నం మండలం శరభవరం గ్రామంలో ఈ నెల 14వ తేదీన జరిగే శ్రీ అభయాంజనేయ స్వామివారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు 50 వేలు రూపాయలు విరాళం అందించారుబుధవారం కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు గోకవరం సీఎండీ కార్యలయానికి వచ్చి ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు కి ఆహ్వాన పత్రిక అందజేసి పూలమాలలతో ఘనంగా సత్కరించారు

అలాగే విగ్రహ ప్రతిష్ట అనంతరం జరిగే అన్నసమారాధన కార్యక్రమానికి బియ్యం పంపిణీ చేస్తానని ప్రకటించారుఈ సందర్భంగా 19 మంది మహిళలకు కంబాల శ్రీనివాసరావు పట్టు చీరలు ఉచితంగా పంపిణీ చేసారు

## వివాహ వేడుకకు హాజరైన ప్రముఖ నాయకుడు

**మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కె.పి కొండారెడ్డి.**



**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , మార్చి 12,(ప్రజా ప్రతిభ):**

మార్కాపురం పట్టణంలోని బి కన్వర్షన్ హాల్‌లో, జరిగిన వివాహ వేడుక ఘనంగా, ఆనందోత్సాహాల మధ్య జరిగింది. పోలీసు శాఖలో రిజర్వు ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న చిలకల శ్రీనివాసరెడ్డి కుమారుడి వివాహానికి ప్రాంతీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, స్నేహితులు, బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కె.పి కొండారెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వివాహ మండపంలో నూతన దంపతులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటిస్తూ, వారి ఆనందాన్ని పంచుకున్నారు. కొత్తగా జీవిత ప్రయాణం ప్రారంభిస్తున్న వధూవరులు పరస్పర గౌరవం, ప్రేమాభిమానాలతో కుటుంబ జీవితాన్ని ముందుకు నడిపించాలని ఆకాంక్షించారు. వివాహ వేడుక సందర్భంగా వధూవరుల కుటుంబ సభ్యులు అతిథులను సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు స్థానిక నాయకులు, అభిమానులు, ప్రజలు వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. వివాహ వేడుక సందర్భంగా కుటుంబ సభ్యులు అతిథులకు ఆతిథ్యం అందించి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.వివాహ వేడుకకు హాజరైన అతిథులు నూతన దంపతుల దాంపత్య జీవితం సుఖశాంతులతో నిండాలని కోరుకున్నారు.కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు కలిసి ఆనందంగా ఈ వేడుకను జరుపుకోవడం విశేషంగా నిలిచింది.

## వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా

## ముందస్తు చర్యలు తీసుకోండి.

**అధికారులకు జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు ఆదేశాలు.**

**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , మార్చి 12,(ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లా, రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ఎక్కడా నీటి ఎద్దడి తలెత్తకుండా,ముందస్తు చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం మార్కాపురం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి తాగునీటి సరఫరా పరిస్థితిపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.జిల్లాలోని గ్రామాలు, పట్టణాల్లో వేసవి కాలంలో ఎక్కడెక్కడ నీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందో ముందుగానే గుర్తించాలని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా బాధ్యత వహిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ శాఖ అధికారులు పరస్పర సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు.నీటి కొరత ఏర్పడే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ



వనరులను సిద్ధం చేసుకోవాలని, అవసరమైన చోట బోర్ బావుల మరమ్మతులు, పైపులైన్ల పునరుద్ధరణ, నీటి నిల్వ సదుపాయాల బలోపేతంపై దృష్టి పెట్టాలని సూచించారు. తాగునీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో తరచుగా పర్యటించి పరిస్థితులను పరిశీలించాలని చెప్పారు.అలాగే వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని అవసరమైన పట్టణాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో నీటి సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ సురేష్ బాబు, డిపిహెచ్ఇఓ శ్రీనివాసరావు, గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ రమణ బాబు, మున్సిపల్ శాఖకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# హెచ్‌పివి టీకా కార్యక్రమం



**యర్రగొండపాలెం ఆర్ సి ఇంచార్జ్/ డి ప్రసాద్ రెడ్డి, మార్చి 12(ప్రజా ప్రతిభ).**

త్రిపురాంతకం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 14 సంవత్సరాలు నిండిన బాలికలను క్యాన్సర్ బారినుండి రక్షించేందుకు హెచ్ పి వి వాక్సిన్ టీకా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా 14 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పిల్లలకు హెచ్‌పివి టీకాను అందించారు. ఈ టీకా ముఖ్యంగా గర్భాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించేందుకు ఉపయోగపడుతుంది.టీకా తీసుకున్న వారికి గుర్తింపు పత్రాలు అందజేశారు.ఆరోగ్య శాఖ అధికారులు మాట్లాడుతూ, చిన్న వయసులోనే హెచ్‌పివి టీకా తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు టీకా వేయించుకోవాలని సూచించారు.ఆరోగ్య శాఖ అధికారులు మాట్లాడుతూ, చిన్న వయసులోనే హెచ్‌పివి టీకా తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు టీకా వేయించుకోవాలని సూచించారు.ఆరోగ్య శాఖ అధికారులు మాట్లాడుతూ, చిన్న వయసులోనే హెచ్‌పివి టీకా తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు టీకా వేయించుకోవాలని సూచించారు.బాలికల ఆరోగ్యాన్ని కాపాడటం మరియు క్యాన్సర్ నివారణపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ఉద్దేశం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యశాఖ సిబ్బంది, మండల అధికారులు, అలాగే కూటమి ప్రభుత్వ నాయకులు పాల్గొన్నారు.

# తనిఖీలు లేకపోవడంతో

# చెలరేగుతున్న మెడికల్ మాఫియా



**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , మార్చి 12, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం పట్టణంలో నిబంధనలను తుంగలో తొక్కుతూ, కొన్ని మెడికల్ షాపులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న, తీరు ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన మెడికల్ షాపులే ప్రస్తుతం, లాభార్జన కోసమే పనిచేస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారుల తనిఖీలు లేకపోవడం వల్లే ఈ పరిస్థితి నెలకొన్నదని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం వైద్యుల సూచనతో మాత్రమే ఇవ్వాల్సిన మందులు కూడా కొన్ని మెడికల్ షాపుల్లో ఎలాంటి నియంత్రణ లేకుండా విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వైద్యుల సలహా లేకుండానే ప్రమాదకరమైన యాంటీబయాటిక్ మందులు, స్టెరాయిడ్ మందులు ఇవ్వడం వల్ల ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలా నిర్లక్ష్యంగా మందులు వాడడం వల్ల భవిష్యత్తులో సాధారణ వ్యాధులకు కూడా మందులు పని చేయని పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని అంటున్నారు. ఇక నిబంధనల ప్రకారం ప్రతి మెడికల్ షాపులో అర్హత కలిగిన ఫార్మసిస్ట్ తప్పనిసరిగా ఉండాలి. అయితే మార్కాపురం పట్టణంలో చాలా మెడికల్ షాపుల్లో ఫార్మసిస్ట్ లేకుండానే మందులు విక్రయిస్తున్నారని ప్రజలు చెబుతున్నారు. యజమానులు లేదా అనుభవం లేని యువకులు మందులు ఇవ్వడం వల్ల సరైన మార్గదర్శకాలు లేకుండా మందులు వినియోగించే పరిస్థితి ఏర్పడుతోంది.మందుల నిల్వలో కూడా తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొన్ని మందులను నిర్దిష్ట ఉష్ణోగ్రతలో నిల్వ చేయాల్సి ఉండగా విద్యుత్ ఖర్చు తగ్గించాలనే ఉద్దేశంతో ఫ్రిజ్‌లను ఆపివేస్తున్నట్లు సమాచారం. దీని వల్ల మందుల నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉందని వైద్య వర్గాలు సూచిస్తున్నాయి.మరికొన్ని మెడికల్ షాపుల్లో గరిష్ట ధర కంటే ఎక్కువగా వసూలు చేయడం, గడువు తీరడానికి దగ్గరలో ఉన్న మందులను వినియోగదారులకు అంటగట్టడం వంటి ఘటనలు కూడా జరుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితులు ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాయి.ఇదిలా ఉండగా కొన్ని దగ్గు సిరప్‌లు, నొప్పి నివారణ మందులను యువతకు మత్తు కోసం అక్రమంగా విక్రయిస్తున్నట్లు కూడా పట్టణంలో చర్చ జరుగుతోంది. ఈ పరిస్థితి సమాజానికి కూడా ప్రమాదకరంగా మారుతుందని పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి మార్కాపురం పట్టణంలోని మెడికల్ షాపులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా మెడికల్ షాపుల నిర్వహణపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమని వారు సూచిస్తున్నారు.

# ఉడుముల శ్రీనివాసుల రెడ్డికి ఘన సన్మానం

## - వెలుగొండ రెడ్ల అన్నదాన సత్రం కమిటీ సభ్యులు.

**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , మార్చి 12, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లా,వెలుగొండ వేంకటేశ్వరస్వామి తిరునాళ్ల సందర్భంగా కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసుల రెడ్డికి వెలుగొండ రెడ్ల అన్నదాన సత్రం కమిటీ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు. తిరునాళ్ల సందర్భంగా వెలుగొండకు విచ్చేసిన ఆయన ముందుగా, వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన రెడ్ల అన్నదాన సత్రానికి వెళ్లి కమిటీ సభ్యులతో కలిసి భక్తులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. ఈ



సందర్భంగా సత్రంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు వివరించారు. ప్రతి సంవత్సరం తిరునాళ్ల సమయంలో భక్తులకు నిరంతరం అన్నదానం నిర్వహించడం తమ సంప్రదాయమని, దూరదూరాల నుంచి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం సత్రం కమిటీ సభ్యులు ఉడుముల శ్రీనివాసుల రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. తిరునాళ్ల సందర్భంగా భక్తులకు అందిస్తున్న సేవలను అభినందిస్తూ, అన్నదాన కార్యక్రమం ఎంతో పుణ్యకార్యమని ఆయన పేర్కొన్నారు. భక్తులకు సేవ చేయడం గొప్ప దైవ సేవగా భావించాలని తెలిపారు.తిరునాళ్ల సమయంలో పెద్ద సంఖ్యలో భక్తులు వెలుగొండకు తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకుంటున్నారని, భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయడం అవసరమని సూచించారు. అన్నదాన సత్రం నిర్వహిస్తున్న కమిటీ సభ్యుల సేవలను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో సత్రం కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# మదర్ ఇండియా మోడ్రన్ రైస్ మిల్ ప్రారంభోత్సవంలో కేపీ కొండారెడ్డి

**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , మార్చి 12 (ప్రజా ప్రతిభ):**



మార్కాపురం పట్టణం, టౌన్ ఎస్టేట్ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన మదర్ ఇండియా మోడ్రన్ రైస్ మిల్ ప్రారంభోత్సవం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రాజకీయ నాయకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఐడీసీ మాజీ చైర్మన్, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కె.పి కొండారెడ్డి పాల్గొని రైస్ మిల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయం ఆధారంగా జీవిస్తున్న రైతులకు ఇలాంటి మిల్లులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. రైతులు పండించే ధాన్యానికి సమీప ప్రాంతాల్లోనే సరైన ప్రాసెసింగ్ సౌకర్యాలు ఉండటం వల్ల వారికి రవాణా ఖర్చులు తగ్గడంతో పాటు, సమయపాలనలో కూడా సౌలభ్యం కలుగుతుందని అన్నారు. రైతు కష్టానికి తగిన గౌరవం లభించాలంటే ధాన్యం నిల్వ, శుద్ధి, ప్రాసెసింగ్ వంటి ఆధునిక సదుపాయాలు గ్రామీణ ప్రాంతాల్లో మరింతగా ఏర్పడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.మార్కాపురం ప్రాంతంలో వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న రైస్ మిల్లులు స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా ఊతమిస్తాయని, ఇలాంటి పరిశ్రమలు ఏర్పడడం వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని తెలిపారు. కొత్తగా ప్రారంభించిన ఈ మిల్లుతో రైతులకు ధాన్యం మిల్లింగ్ సౌకర్యం అందుబాటులోకి రావడంతో పాటు, మార్కాపురం పరిసర ప్రాంతాల అభివృద్ధికి కూడా దోహదపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో మిల్ యజమానులు, స్థానిక నాయకులు, రైతులు, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు. ప్రారంభోత్సవం అనంతరం మిల్ ప్రాంగణాన్ని పరిశీలించి నిర్వాహకులను అభినందించారు.రైతులకు ఉపయోగపడే విధంగా మిల్ నిర్వహణ ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

## - కందులాపురంలో జెండా ఆవిష్కరించిన కేపీ నాగార్జున రెడ్డి

**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , మార్చి 12,(ప్రజా ప్రతిభ):**



మార్కాపురం నియోజకవర్గంలోని, కంభం మండలం కందులాపురం సెంటర్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ,ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ నినాదాలతో ప్రాంతాన్ని కదిలించారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ, ప్రజల ఆశలు ఆశయాల నుంచి పుట్టిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. పేదల కన్నీళ్లు తుడిచే సంకల్పంతో, సామాన్య ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే లక్ష్యంతో ఈ పార్టీ ఏర్పడిందన్నారు. మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి చూపిన మార్గంలోనే పార్టీ ముందుకు సాగుతోందని చెప్పారు. మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో కోట్లాది మంది పేదలు తమకు అండగా నిలిచే నాయకుడిని కోల్పోయారని ఆయన పేర్కొన్నారు. ఆ సమయంలో ప్రజల ఆశయాలు నిలిచిపోకూడదనే సంకల్పంతో వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారని తెలిపారు. ఆ ప్రయాణంలో ఎన్నో కుట్రలు, కష్టాలు, అన్యాయాలు ఎదురైనా ప్రజల కోసం ఆయన వెనక్కి తగ్గలేదన్నారు. ప్రజల కోసం సాగించిన ఆ నిరంతర పోరాటమే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బలమైన పునాది అయిందని వివరించారు.ఆ పోరాటానికి ప్రజలు ఇచ్చిన తీర్పుతో 2019లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. జగన్ పాలన కేవలం పరిపాలన మాత్రమే కాకుండా పేదల జీవితాల్లో మార్పు తీసుకొచ్చిన సంక్షేమ పరిపాలనగా నిలిచిందన్నారు. రైతులకు అండగా నిలిచిన పాలనగా, విద్యార్థులకు భవిష్యత్తు ఇచ్చిన పాలనగా, మహిళలకు గౌరవం తీసుకొచ్చిన పాలనగా జగన్ ప్రభుత్వం నిలిచిందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో దాదాపు 99 శాతం అమలు చేసి మాట నిలబెట్టుకున్న నాయకుడు జగన్ అని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం తరువాత పేదల కోసం ఇంత విస్తృత స్థాయిలో సంక్షేమ పథకాలు అమలు చేసిన ప్రభుత్వం ఇదేనని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థల ద్వారా ప్రభుత్వం ప్రజల గడప వద్దకు చేరిందని తెలిపారు. మార్చి 12న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీకి కష్టకాలంలో అండగా నిలిచిన ప్రతి నాయకుడికి, ప్రతి కార్యకర్తకు, ప్రతి అభిమానికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీకి నిజమైన బలం కార్యకర్తలు, నాయకులు, ప్రజలేనని పేర్కొన్నారు. వారి చెమట, వారి త్యాగం, వారి నమ్మకమే పార్టీని ఈ స్థాయికి తీసుకొచ్చిందన్నారు. ప్రజల కోసం, పేదల హక్కుల కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం ఎప్పటికీ కొనసాగుతుందని స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అర్ధవీడు మండల పరిషత్ అధ్యక్షుడు వెంకట్రావు, రాష్ట్ర మైనార్టీ విభాగ కార్యదర్శి గఫార్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ జెండాలు ఎగురవేస్తూ నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. కందులాపురం గ్రామం పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు పాల్గొనడంతో గ్రామంలో ఉత్సాహ వాతావరణం నెలకొంది.పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కట్టుబడి పని చేయాలని నాయకులు సూచించారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ముందుండాలని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా జరుపుకున్నారు.

# వైఎస్సార్‌కు ఘన నివాళులు

- **వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**
- **మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ అన్నా రాంబాబు,**
- **మాజీ ఎమ్మెల్యేలు జంకె వెంకటరెడ్డి, ఉడుముల శ్రీనివాసరెడ్డి**
- **నియోజకవర్గ పరిశీలకుడు బత్తుల అశోక్ రెడ్డి**

**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, మార్చి 12, (ప్రజా ప్రతిభ):**





మార్కాపురం జిల్లా, మార్కాపురం పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ స్థాపించి పదిహేను సంవత్సరాలు పూర్తి చేసుకుని పదహారవ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ అన్నా వెంకట రాంబాబు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు జంకె వెంకటరెడ్డి, ఉడుముల శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు బత్తుల అశోక్ రెడ్డి, పట్టణం మరియు పరిసర గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ కార్యాలయం వద్ద కార్యకర్తలు, నాయకులు చేరుకుని ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సిద్ధమయ్యారు. ముందుగా పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను అన్నా వెంకట రాంబాబు ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు నినాదాలు చేస్తూ పార్టీ పట్ల తమ నిబద్ధతను వ్యక్తం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అన్నా వెంకట రాంబాబు మాట్లాడుతూ, మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన నాయకుడని అన్నారు. రైతులు, పేదలు, మహిళలు, విద్యార్థుల సంక్షేమం కోసం ఆయన తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పథకం, పింఛన్లు, పేదలకు గృహాల నిర్మాణం, విద్యార్థులకు విద్యా సహాయం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి కోట్లాది కుటుంబాలకు ఆశాభాస్పదమైన భరోసా కల్పించారని పేర్కొన్నారు. తదుపరి నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా బయలుదేరి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా గడియార స్తంభం సెంటర్‌కు చేరుకున్నారు. అక్కడ మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి అన్నా వెంకట రాంబాబు, జంకె వెంకటరెడ్డి, ఉడుముల శ్రీనివాసరెడ్డి, బత్తుల అశోక్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు ఒక్కొక్కరుగా విగ్రహం వద్దకు వెళ్లి పూలమాలలు సమర్పిస్తూ మహానేత సేవలను స్మరించుకున్నారు. జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ, వైఎస్సార్ పాలనలో పేదలకు నిజమైన న్యాయం జరిగిందని అన్నారు. ప్రజల సమస్యలను దగ్గరగా అర్థం చేసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేసిన నాయకుడు వైఎస్సార్ అని పేర్కొన్నారు. ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ ప్రజల మనసుల్లో నిలిచిపోయాయని తెలిపారు. ఉడుముల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, మహానేత అకాల మరణంతో రాష్ట్ర ప్రజలు గొప్ప నాయకుడిని కోల్పోయారని అన్నారు. ఆ సమయంలో ప్రజల ఆశలు ఆగిపోకూడదనే సంకల్పంతో జగన్ ప్రజల మధ్యకు వచ్చారని పేర్కొన్నారు. ప్రజల మద్దతుతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలమైన రాజకీయ శక్తిగా ఎదిగిందని తెలిపారు.బత్తుల అశోక్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల విశ్వాసంతో రెండు వేల పందొమ్మిదిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిందని గుర్తుచేశారు. ఆ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని అనేక కార్యక్రమాలు అమలు చేసిందని తెలిపారు. రైతులకు రైతు భరోసా, విద్యార్థులకు విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాల ద్వారా వేలాది కుటుంబాలకు సహాయం అందించబడిందని చెప్పారు. తదుపరి నాయకులు తూర్పు వీధిలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి వెళ్లి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. కార్యకర్తలు నినాదాలు చేస్తూ మహానేత సేవలను స్మరించుకున్నారు.పట్టణంలోని అనేక ప్రాంతాల్లో పార్టీ కార్యకర్తలు ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి నిజమైన బలం కార్యకర్తలేనని అన్నారు. పార్టీ కష్టకాలంలో కూడా కార్యకర్తలు అండగా నిలిచారని తెలిపారు. వారి కృషి, వారి విశ్వాసం వల్లే పార్టీ ఈ స్థాయికి చేరుకుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పార్టీ ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని నాయకులు స్పష్టం చేశారు. పేదల సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధి లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల సేవే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.మార్కాపురం పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి కూడా కార్యకర్తలు వచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకుంటూ ప్రజల సేవే లక్ష్యంగా ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు.కార్యక్రమం ముగింపు సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పార్టీ అభివృద్ధి కోసం మరింత కృషి చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.

# అక్రమ వసూళ్లకు కేంద్రమైన గిద్దలూరు ఆర్టీసీ బస్టాండ్





**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , మార్చి 12, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లా, గిద్దలూరు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులపై,అక్రమ వసూళ్లు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బస్టాండ్ పరిసరాల్లో పనుల నిమిత్తం, కార్గో పార్సిళు తీసుకోవడానికి, బంధువులను రిసీవ్ చేసుకునేందుకు వచ్చిన ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది.పార్కింగ్ నిర్వహణ చేపట్టిన నిర్వాహకులు వాహనాల ప్లగ్గులు పీకేసి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.బస్టాండ్ ఆవరణలో ద్విచక్ర వాహనాలను ఐదు నిమిషాల పాటు మాత్రమే నిలిపివేయాలని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారని ప్రయాణికులు తెలిపారు. ఐదు నిమిషాల కంటే ఎక్కువసేపు వాహనాలు నిలిపితే ప్రైవేటు పార్కింగ్ స్థలంలో చలానా తీసుకోవాలని అక్కడి నిర్వాహకులు సూచిస్తున్నారని పేర్కొన్నారు. అయితే కొంతమంది ప్రయాణికులు బైకులను తాత్కాలికంగా నిలిపి పనులు చూసుకుని తిరిగి వచ్చేసరికి వారి వాహనాల ప్లగ్గులు పీకేసినట్లు గుర్తించామని చెబుతున్నారు.వాహనాల ప్లగ్గులు అడిగితే వంద రూపాయలు ఇస్తే మాత్రమే తిరిగి ఇస్తామని పార్కింగ్ నిర్వహణలో ఉన్న వారు చెబుతున్నారని పలువురు వాహనదారులు ఆరోపిస్తున్నారు. ఈ విధంగా బస్టాండ్ ఆవరణలోకి వచ్చిన ప్రయాణికులపై అడ్డంగా వసూళ్లు చేస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బంధువులను రిసీవ్ చేసుకునేందుకు లేదా కార్గో పార్సిల్ తీసుకునేందుకు వచ్చిన వారు కొద్ది నిమిషాలు కూడా వాహనాలను నిలపలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంపై సిఐటియు నాయకుడు టీ ఆవులయ్య స్పందిస్తూ, ప్రయాణికుల అవసరాలను పరిగణనలోకి తీసుకోకుండా ఐదు లేదా పది నిమిషాలకు కూడా పార్కింగ్ చలానా వేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. వాహనాల ప్లగ్గులు పీకి వంద రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేయడం అనేది ఆర్టీసీ అధికారులు, పార్కింగ్ నిర్వహణలో ఉన్న వ్యక్తుల మధ్య జరిగిన ఒప్పందంలా కనిపిస్తున్నదని ఆరోపించారు.ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఉన్న స్థలాన్ని పెద్ద మొత్తంలో ప్రైవేటు వ్యక్తులకు లీజుకు ఇవ్వడంతో ప్రయాణికులకు వాహనాలు నిలిపేందుకు సరైన స్థలం లేకుండా పోయిందని తెలిపారు. దీంతో కార్గో పార్సిల్ కేంద్రం వద్ద లేదా బస్టాండ్ ఆవరణలో వాహనాలు నిలిపిన వారిని లక్ష్యంగా చేసుకుని ప్లగ్గులు తీసి డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు.ఈ పరిస్థితులపై జిల్లా స్థాయి ఆర్టీసీ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ప్రయాణికులపై జరుగుతున్న ఈ రకమైన దౌర్జన్యాలు, అక్రమ వసూళ్లను తక్షణమే నిలిపివేయాలని కోరారు. ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా బస్టాండ్ ఆవరణలో సరైన పార్కింగ్ సదుపాయాలు కల్పించాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# పరిశీలకులను సన్మానించిన అన్నా రాంబాబు





**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, మార్చి 12, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలను బలోపేతం చేయడం, పార్టీ శ్రేణులను సమన్వయం చేయడం లక్ష్యంగా నియమితులైన పరిశీలకులకు మార్కాపురం పట్టణంలో సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అన్నా రాంబాబు, నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు జంకే వెంకటరెడ్డి, మార్కాపురం నియోజకవర్గ పరిశీలకులు బత్తుల అశోక్ కుమార్ రెడ్డి లను పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ, పార్టీ బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలతో పార్టీపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగిందని తెలిపారు. పార్టీ నిర్ణయాలు, కార్యక్రమాలను గ్రామ స్థాయి వరకు చేర్చే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని పేర్కొన్నారు. పార్టీ నాయకులు గ్రామాల నుంచి పట్టణాల వరకు ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. పార్టీ పటిష్టత కోసం పరిశీలకులు చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. నాయకత్వం ఇచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో కార్యకర్తల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, పార్టీపై ప్రజల్లో విశ్వాసం పెంచడం ప్రతి నాయకుడి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పరిశీలకులకు సన్మానం చేయడం ద్వారా పార్టీ పట్ల తమ ఐక్యతను చాటుకున్నారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది.

# లక్షలాది కార్యకర్తల విశ్వాసంతో ఎదిగిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ

**16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి.**



**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, మార్చి 12, (ప్రజా ప్రతిభ):**

మహానేత వైఎస్సార్ ఆశయాలను కొనసాగించాలనే, మహత్తర లక్ష్యంతో ప్రారంభమైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, పార్టీ కేంద్ర కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు, నాయకులతో పార్టీ కార్యాలయం జనసంద్రాన్ని తలపించింది. ఎక్కడ చూసినా పార్టీ జెండాలు రెపరెపలాడుతూ నినాదాలు మారుమోగాయి.కార్యకర్తల ఉత్సాహం, ఆనందం, ఉల్లాసంతో పరిసర ప్రాంతాలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జెండా ఎగిసిన వెంటనే కార్యకర్తలు నినాదాలతో హర్షధ్వానాలు వ్యక్తం చేశారు. కార్యకర్తలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంతో ఉత్సవాన్ని తలపించింది. అనంతరం నిర్వహించిన సభలో జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక్క వ్యక్తి సొత్తు కాదని స్పష్టం చేశారు. కోట్లాది మంది అభిమానులు, కార్యకర్తల విశ్వాసం, అంకితభావం, త్యాగాలతో ఎదిగిన మహా ఉద్యమమే ఈ పార్టీ అని అన్నారు. వైఎస్సార్ను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్న ప్రతి కుటుంబ సభ్యుడిదీ ఈ పార్టీ అని గర్వంగా చెబుతున్నానని పేర్కొన్నారు. విలువలు, విశ్వసనీయతకు అర్థం చెబుతూ ఈ పార్టీ పుట్టిందని పేర్కొన్నారు. రాజకీయాల్లో విలువలు కనుమరుగవుతున్న సమయంలో ప్రజల ఆశయాలకు ప్రతీకగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందన్నారు. పార్టీ ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులను గుర్తు చేస్తూ, వైఎస్సార్ మరణం తర్వాత ఏర్పడిన పరిస్థితుల్లో ఆయన ఆశయాలను కొనసాగించాలనే, సంకల్పంతో ఈ పార్టీ ఏర్పడిందన్నారు. ప్రజల మధ్యకు వెళ్లి వారి బాధలను పంచుకోవాలనే ఉద్దేశంతో ప్రారంభించిన ఓదార్పు యాత్ర ప్రజల్లో విశేష స్పందనను తెచ్చిందన్నారు. అనంతరం ప్రజల ఆశీర్వాదంతో పార్టీ స్థాపించబడిందని చెప్పారు. పార్టీ స్థాపన తర్వాత కొద్ది కాలంలోనే ప్రజల్లో విశేష ఆదరణ పొందిందన్నారు. ఉప ఎన్నికల్లోనే అనేక స్థానాలను గెలుచుకుని రాష్ట్ర రాజకీయాల్లో బలమైన శక్తిగా ఎదిగిందన్నారు. 2014 ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షంగా నిలిచి ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగించిందన్నారు.తదుపరి జరిగిన రాజకీయ పరిణామాల మధ్య కూడా పార్టీ బలంగా నిలిచిందని చెప్పారు.2019 ఎన్నికల్లో ప్రజల మద్దతుతో ఘన విజయం సాధించి రాష్ట్ర పాలనను చేపట్టిందన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా అనేక పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. అమ్మ ఒడి, రైతు భరోసా, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, పెన్షన్ల పెంపు వంటి పథకాల ద్వారా లక్షలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించామని చెప్పారు. సామాన్య ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేసినట్లు పేర్కొన్నారు.విద్యా రంగంలో నాడు, నేడు కార్యక్రమం ద్వారా వేలాది ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశామని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ పాఠశాలలను ఆధునీకరించామని అన్నారు. ఆరోగ్య రంగంలో కొత్త వైద్య కళాశాలల నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను సులభంగా అందించేందుకు గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ వ్యవస్థ ద్వారా



వందలాది ప్రభుత్వ సేవలను ప్రజలకు నేరుగా అందించే విధంగా చర్యలు తీసుకున్నామని చెప్పారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికీ ప్రభుత్వ సేవలు చేరే విధంగా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. రైతుల కోసం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ సలహాలు ఒకే చోట అందించే విధంగా వ్యవస్థను రూపొందించామని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులు, రహదారులు, విద్యుత్, తాగునీటి వంటి అభివృద్ధి కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యత ఇచ్చామనిచెప్పారు.2024 ఎన్నికల్లో అధికారంలో లేకపోయినా పార్టీ ప్రజల మధ్యనే ఉందని జగన్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తూ పార్టీ శ్రేణులు ప్రజల్లో పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రజల నమ్మకంతో పార్టీ మరింత బలంగా ముందుకు సాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు, అభిమానులు, నాయకులకు జగన్మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్ ను అభిమానించే ప్రతి ఒక్కరికీ ఈరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. పార్టీ కోసం శ్రమిస్తున్న ప్రతి కార్యకర్తకు తన అభినందనలు తెలిపారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని పలు జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల్లో కూడా వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయాలలో జెండా ఆవిష్కరణలు చేసి మహానేత వైఎస్సార్ చిత్రపటాలకు నివాళులు అర్పించారు. కార్యకర్తలు భారీ కేకులు పంచుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలు ఒకరినొకరు అభినందించుకుంటూ వేడుకల్లో పాల్గొన్నారు. పలుచోట్ల ర్యాలీలు నిర్వహించి పార్టీ నినాదాలతో ఉత్సాహాన్ని ప్రదర్శించారు. యువత, మహిళలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. పార్టీ స్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించారు. పేదలకు అన్నదానం, రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ వైఎస్సార్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తదని పేర్కొన్నారు. లక్షలాది మంది కార్యకర్తల విశ్వాసం, అంకితభావం, త్యాగాలతో ఎదిగిన ఈ ఉద్యమం ప్రజల ఆశయాలకు ప్రతీకగా నిలిచిందని నాయకులు పేర్కొన్నారు. ప్రజల నమ్మకం, కార్యకర్తల కష్టం పార్టీని మరింత బలంగా ముందుకు తీసుకెళ్తాయని తెలిపారు.దీంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహభరిత వాతావరణంలో అత్యంత ఘనంగా జరిగాయి. కార్యకర్తల ఉత్సాహం, నాయకుల సందేశాలతో పార్టీ కార్యాలయం రాజకీయ పండుగను తలపించింది.

# నూతన రైస్ మిల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న అన్నా రాంబాబు



**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, మార్చి 12, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం పట్టణంలోని ఎస్టేట్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన, మదర్ ఇండియా మోడ్రన్ రైస్ మిల్ ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అన్నా రాంబాబు హాజరై రైస్ మిల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మిల్ యాజమాన్యం అన్నా రాంబాబును ఆహ్వానించి ప్రారంభోత్సవం నిర్వహించారు. అనంతరం మిల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడిన అన్నా రాంబాబు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. రైతులు పండించే వరి ధాన్యానికి సరైన విలువ రావాలంటే ఇటువంటి ఆధునిక రైస్ మిల్లులు అవసరమని అన్నారు. రైతుల శ్రమ ఫలితంగా పండే ధాన్యాన్ని నాణ్యంగా నిల్వ చేయడం, శుద్ధి చేయడం ద్వారా మార్కెట్ లో మంచి ధరలు సాధించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పడితే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, రైతులకు కూడా అనేక విధాలుగా ఉపయోగం ఉంటుందని తెలిపారు.వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న ఇటువంటి పరిశ్రమలు అభివృద్ధి చెందడం ప్రాంత ఆర్థిక వ్యవస్థకు మేలు చేస్తుందని అన్నారు. ప్రారంభోత్సవం అనంతరం మిల్ లో ఏర్పాటు చేసిన యంత్రాంగాన్ని పరిశీలించిన అన్నా రాంబాబు, మిల్ నిర్వహణ విధానం గురించి యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, మిల్ యాజమాన్యం, రైతులు, వ్యాపారవేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీనివాసులు గారిని కలిసిన నందం...

**– అఖిలభారత మాల సంఘాల జేఏసీ మార్కాపురం జిల్లా అధ్యక్షులు...**



**మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు,మార్చి 12 ( ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు ను అఖిల భారత మాల సంఘాల జేఏసీ మార్కాపురం జిల్లా అధ్యక్షులు నందం శేఖర్ కలెక్టర్ కార్యాలయంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి దృశ్యాలువ తో ఘనంగా సన్మానించారు..ప్రజా సమస్యలపై తక్షణం స్పందించి పరిష్కారం చూపాలని వారిని కోరారు.జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులును కలిసిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లా ఇశ్రాయేలు,జిల్లా ఉపాధ్యక్షులు అక్కల వెంకటేశ్వర్లు,జిల్లా కోశాధికారి మూల జోర్నాస్, సలహాదారులు లింగాల రామయ్య,డివిజన్ అధ్యక్షులు అంబడిపూడి చిన్న రామయ్య, గొట్టేముక్కుల శ్రీనివాసులు, మండల అధ్యక్షులు డొక్కా లక్ష్మయ్య,నాగరాజు తదితరులు పాల్గొన్నారు..

# పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం భరోసా : ఎమ్మెల్యే కురుగొండ్ల..



**వెంకటగిరి, మార్చి 12(ప్రజా ప్రతిభ ):**

గత ప్రభుత్వ హయాంలో పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సి. యం. ఆర్. ఎఫ్ ) కింద పది రూపాయలు కూడా ఇచ్చిన దాఖలాలు లేవని, తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే పేదలకు నిజమైన వైద్య ఆర్థిక భరోసా అందుతుందని వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు . వెంకటగిరిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం లబ్ధిదారులకు ఆయన సీ.ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ.. "రాష్ట్రంలో పేదలను గుర్తించి, ఆరోగ్యశ్రీ ద్వారా అన్ని ఆసుపత్రులలో ఉచితంగా మెరుగైన వైద్యం అందించేలా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకున్నారని తెలిపారు.అయితే, కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ప్రైవేట్ ఆసుపత్రులలో అదనంగా అయిన ఖర్చులకు, ఒకసారి లేదా రెండుసార్లు బిల్లులు పెట్టుకున్నా సరే.. ముఖ్యమంత్రి దయతో సీ.ఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నారని తెలిపారు.వెంకటగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఈ విడతలో మొత్తం 62 మంది లబ్ధిదారులకు 49 లక్షల 50 వేల రూపాయల (?49,50,000) ఆర్థిక సహాయం మంజూరైందని ఆయన వెల్లడించారు. ఇందులో భాగంగా ఈ రోజు బాలాయపల్లి మండలంలో 6 మందికి ?4,87,000/-, డక్కిలి మండలంలో 7 మందికి ?4,94,000/- అందజేసినట్లు వివరించారు. మొన్న, నిన్న రోజుల్లో కలువాయ రాపూరు, సైదాపురం మండలాల్లోని లబ్ధిదారులకు కూడా చెక్కులు పంపిణీ చేశామని గుర్తుచేశారు.2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృఢ సంకల్పమని, ఆ దిశగానే ఈ ప్రభుత్వ పథకాలు మరియు సహాయ కార్యక్రమాలు అమలవుతున్నాయని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏ. యం. సి ఛైర్మెన్ పులికొల్లు రాజేశ్వరరావు , డక్కిలి మండల అధ్యక్షులు పొలంరెడ్డి కోటేశ్వర రెడ్డి , మాధవయ్యపాలెం పి. ఏ. సి. యస్ అధ్యక్షులు ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు , బాలయపల్లి, డక్కిలి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పోరాడుతున్న ధైర్యవంతుడు.

## ప్రజల గొంతుకగా మారిన అన్నా రాంబాబు



**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, మార్చి 12,(ప్రజా ప్రతిభ):**

ప్రకాశం జిల్లా, అధికారంలో ఉన్నవారే నాయకులు అన్న భావనను ప్రశ్నిస్తూ, ప్రజల తరపున గట్టిగా మాట్లాడే ప్రతిపక్ష నాయకత్వమే ప్రజాస్వామ్యానికి నిజమైన బలం, అన్న ఆలోచనను తన రాజకీయ ప్రస్థానంలో ఆచరణలో చూపిస్తూ ముందుకు సాగుతున్న, నాయకుడిగా అన్నా రాంబాబు ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు.అధికారంలో లేకపోయినా ప్రజా సమస్యల విషయంలో వెనుకడుగు వేయకుండా స్పందిస్తూ, ప్రజల మధ్య నిరంతరం ఉండి పోరాడుతున్న నాయకుడిగా, ఆయన పేరు ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రజల జీవనానికి నేరుగా సంబంధం ఉన్న అంశాలపై ఆయన తరచూ స్పందిస్తూ ఉంటారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సదుపాయాల లోపం, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు, విద్యా వ్యవస్థలో ఉన్న ఇబ్బందులు, రైతులు ఎదుర్కొంటున్న సాగు సమస్యలు, పొగాకు రైతుల ఆర్థిక ఇబ్బందులు, పేదల జీవన భద్రత వంటి అనేక అంశాలపై అన్నా రాంబాబు నిరంతరం ప్రశ్నలు లేవనెత్తుతూ అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని ప్రయత్నిస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలు ఎక్కడ ఉన్నా, అక్కడకు వెళ్లి వాటిని ప్రత్యక్షంగా పరిశీలించడం ఆయన రాజకీయ శైలిలో ముఖ్యమైన అంశంగా మారింది. బాధితులను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకోవడం, సంబంధిత అధికారులను నిలదీయడం, సమస్య పరిష్కారం కోసం ఒత్తిడి తీసుకురావడం ఆయన పని తీరు. ప్రజల సమస్యలను వినడమే కాకుండా వాటికి పరిష్కారం దిశగా చర్యలు తీసుకునే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఏర్పడింది. ప్రతిపక్షంలో ఉండటం అంటే కేవలం విమర్శలు చేయడం మాత్రమే కాదని, ప్రజల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, ప్రజల హక్కులను కాపాడడం, సమస్యలకు ఆచరణాత్మక పరిష్కారాలను సూచించడం నిజమైన బాధ్యత అని ఆయన పలుమార్లు పేర్కొన్నారు. ఈ మూడు అంశాలను సమతుల్యంగా నిర్వర్తిస్తూ ప్రజల నమ్మకాన్ని సంపాదించుకోవడంలో ఆయన ముందున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా ఆయన గట్టిగా స్పందిస్తున్నారు. సాగునీటి కొరత, పంటలకు సరైన ధరలు లేకపోవడం, వ్యవసాయ ఖర్చులు పెరగడం వంటి సమస్యలు రైతులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేస్తున్నారు. పొగాకు రైతుల పరిస్థితిపై కూడా ఆయన పలుమార్లు స్పందించారు. మార్కెట్ లో ధరలు పడిపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని, వారికి సరైన మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితిపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వైద్యులు, సిబ్బంది కొరత, అవసరమైన పరికరాల లేమి కారణంగా పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరుతున్నారు. విద్యా వ్యవస్థలో ఉన్న సమస్యలపై కూడా ఆయన స్పందిస్తూ ఉంటారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని, విద్యార్థులకు మెరుగైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరుతున్నారు. ప్రభుత్వం తీసుకునే కొన్ని నిర్ణయాలు ప్రజలపై భారంగా మారుతున్నాయని ఆయన అభిప్రాయపడుతున్నారు. అలాంటి సందర్భాల్లో వాటిని స్పష్టంగా ప్రశ్నిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రతిపక్షంపై ఉందని ఆయన పేర్కొన్నారు. అధికారంలో ఉన్నవారు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి తీసుకురావడమే ప్రతిపక్ష బాధ్యత అని ఆయన స్పష్టం చేస్తున్నారు. నేటి రాజకీయ పరిస్థితుల్లో ప్రజా సమస్యలపై చాలామంది నాయకులు నిశ్శబ్దంగా ఉండటాన్ని ప్రజలు గమనిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అలాంటి సమయంలో అన్నా రాంబాబు మాత్రం ప్రజల సమస్యలపై వెనక్కి తగ్గకుండా పోరాడుతూ ప్రజల గొంతుకగా నిలుస్తున్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావిస్తూ స్పందించే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు లభిస్తోంది. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం మాత్రమే కాకుండా వాటి పరిష్కారం కోసం నిరంతరం ప్రయత్నించడం వల్ల ఆయనకు ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ప్రజాస్వామ్యంలో బలమైన ప్రభుత్వం ఉండాలంటే దానికి అంతే బలమైన ప్రతిపక్షం అవసరం. ఆ ప్రతిపక్ష బాధ్యతను ధైర్యంగా నిర్వర్తిస్తూ ప్రజల పక్షాన నిలిచే నాయకుడిగా అన్నా రాంబాబు రాజకీయ రంగంలో తనదైన స్థానం ఏర్పరుచుకుంటున్నారు.ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడిగా ఆయన మరింత బలంగా ముందుకు సాగాలని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల గొంతుకగా నిలిచిన ఈ నాయకత్వం రానున్న రోజుల్లో మరింత శక్తివంతం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# శ్రీ వెలుగొండ వెంకటేశ్వరస్వామి ని దర్శించుకున్న కంభం శాసనసభ్యులు ఉడుముల



**మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొంద్రు వెంకటేశ్వర్లు,మార్చి 12 ( ప్రజా ప్రతిభ)**

శ్రీ వెలుగొండ వెంకటేశ్వరస్వామి వారి తిరుణాల సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్న కంభం మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనివాసుల రెడ్డి. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ సాని కొమ్ము తిరుపతి రెడ్డి , ఎంపీపీ మురళి కృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు మోర శంకర్ రెడ్డి , జడ్పీటీసీ సభ్యులు ఏడుకొండలు, వైస్సార్సీపీ నాయకులు జిల్లా ఆర్టిఐ విభాగం కార్యదర్శి సీసీకేర్ శ్రీనివాసరెడ్డి, జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి రెడ్డం వెంకటరెడ్డి, స్టూడెంట్ వింగ్ నియోజకవర్గ కన్వీనర్ ఎలూరి సంజీవ్ రెడ్డి, వాలంటీర్స్ విభాగం మండల అధ్యక్షులు మరువతి వెంకటేశ్వర్లు,సోషల్ మీడియా మండల కన్వీనర్ కోటపాటి బ్రహ్మారెడ్డి, జనరల్ సెక్రటరీ నాసర్ వలి మరియు తదితరులు పాల్గొన్నారు

# స్వర్ణభారత్ ట్రస్టు వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం



**నెల్లూరు బ్యూరో మార్చి 12(ప్రజా ప్రతిభ):**

ఈ రోజు చెన్నూరు గ్రామంలో ఎల్ విప్రసాద్ కంటి వైద్య విజ్ఞానసంస్థ వారి ఆధ్వర్యంలో స్వర్ణభారత్ ట్రస్టు వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ శిబిరంలో దాదాపుగా 400మందికి పైగా కంటి పరీక్షలు చేయించుకున్నారు.అనంతరం వారి అవసరాన్ని బట్టి కంటి మందు ఉచితంగా అందించడం జరిగింది.కంటి ఆపరేషన్ అవసరమైన వారికి స్వర్ణభారత్ ట్రస్టు వారి ద్వారా ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఎ ఎం సి డైరెక్టర్ మల్లి శ్యామల,క్రిస్టియన్ సెల్ మెంబర్ తాటిపర్తి.శ్రీనివాసులు, నియోజక కమిటీ సభ్యులు చెన్నూరు.అంకమ్మ, మేఖల.మాధవి,బూత్ కన్వీనర్ అద్దంకి.శ్రీను,వేడిచెర్ల.వెంకటేశ్వర్లు,ట్రస్టు సిబ్బంది అనూప్ బాబు, ఎ ఎస్ ఎం లు, ఆశ కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**నెల్లూరు బ్యూరో మార్చి 12(ప్రజా ప్రతిభ):**

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం గూడూరు సనత్ నగర్ లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎమ్మెల్సీ ఢ గూడూరు నియోజకవర్గ ఇంచార్జి మెరిగ మురళీధర్ గారు జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా పలువురు ప్రజాప్రతినిధులుపార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తొలత దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోనున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మెరిగ మురళీధర్ మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీని స్థాపించి ఎన్ని వడిదుడుకులు ఉన్న పార్టీని ఎలా నిర్మించారో మరి ఎలా ముందుకు తీసుకెళ్లారు మీరందరికి తెలుసు.ఈరోజు ఎక్కడికి వెళ్ళినా జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమం మరియు బాధ్యత రహిత పరిపాలించిన విధానం చూసిన తర్వాత ఏ పార్టీలో కూడా మాటల్లో తప్ప రూపకల్పనల్లో చేయలేదన్నారు జగన్మోహన్ రెడ్డి ఆరోజు బడుగు బలహీన వర్గాలను మరియు పేద ప్రజలను ఏ విధంగా సంక్షేమ పథకాలను వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అందించిందో అని తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎప్పుడు ఎప్పుడు ఎన్నికలు వస్తాయా మళ్లీ మన ప్రియతమ నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిని చేసి సంక్షేమమైన రాజ్యాన్ని స్థాపించుకుందామా అని కోరుకుంటున్నారని తెలియజేశారు.అలాగే గూడూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులకు మహిళలకు యువతకు అందరికీ కూడా కృతజ్ఞతలు తెలియజేశారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఏ కార్యక్రమం ముందుకు వచ్చిన అందరూ కలిసి బాధ్యతరాహితంగా విజయవంతం చేస్తున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గూడూరు టౌన్ మరియు గూడూరు మండలం అధ్యక్షులు, నాయకులు మరియు పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో రాష్ట్రంలో నెల్లూరు జిల్లా కు 6 స్థానం

**- భూ సమస్యలు కు శాశ్వత పరిష్కారం..**

**సీఎం సమీక్ష లో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**



**నెల్లూరు బ్యూరో మార్చి 12(ప్రజా ప్రతిభ):**

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సమక్షం లో రాష్ట్రం లోని అన్ని జిల్లాల కలెక్టర్లు సమీక్షలో పాల్గొన్నారు,నెల్లూరు జిల్లా కలెక్టర్ నెల్లూరు జిల్లా ఆర్థిక పరిస్థితులు సీఎం కు వివరించారు,జిల్లా లో

2025-26లో రూ. 85,566 కోట్లు సాధించిందనీ తద్వారా రాష్ట్రంలోనే జిల్లా ఆరో స్థానంలో నిలిచింది. బుధవారం అమరావతిలో నిర్వహించిన ఆరో కలెక్టర్ల సదస్సులో ఉన్నతాధికారులు ఈ వివరాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో.. తొలిరోజు ప్రభుత్వం జిల్లా ప్రగతి నివేదికలను విడుదల చేసింది. పలు శాఖలపై సమీక్షించింది. ప్రస్తుతం రాష్ట్రమంతటా ధాన్యం కొనుగోళ్లు పూర్తవగా- జిల్లాలో ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లకు లక్ష్యం నిర్దేశించాలని కోరారు. కోతలు పూర్తయిన వెంటనే రెండో పంట ప్రారంభం కానుండటంతో.. యూరియా నిల్వలు ఇవ్వాలని సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. గత ప్రభుత్వ హయాంలో పాఠశాలల్లో నాడు-నేడు కింద ప్రారంభమై.. 80 శాతం పూర్తయిన పనులను కొలిక్కి తెచ్చేందుకు రూ.30 కోట్లు అవసరమని, ఆ మేరకు నిధులు విడుదల చేస్తే విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. ప్రతి నియోజకవర్గంలో ఓ గ్రామాన్ని ఉద్యాన హబ్ గా మార్చేందుకు రూపొందించిన ప్రణాళికను సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. ఎంఎస్ఎంఈ పార్కులకు నుడా(నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ) ఛార్జీలు తగ్గించాలని కోరారు.ఒక నెల.. ఒక గ్రామం.. నాలుగు పర్యటనలుజిల్లాలో రెవెన్యూ సమస్యల శాశ్వత పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ హిమాన్షు శుక్లా సీఎం చంద్రబాబునాయుడుకు వివరించారు. ఇందుకోసం 'ఒక నెల.. ఒక గ్రామం.. నాలుగు పర్యటనలు' కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. ప్రతి వారం జరిగే ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదికలో 600 అర్జీలు వస్తే.. అందులో 60-70 శాతం రెవెన్యూ సంబంధిత సమస్యలపైనే వస్తున్నాయన్నారు. ఒక గ్రామంలో.. నెల రోజుల వ్యవధిలో.. నాలుగు దఫాలుగా సమస్యలు వినడం, రికార్డుల పరిశీలన, సర్వే ద్వారా పారదర్శక తీర్పు చెప్పడంపై దృష్టిసారించామన్నారు. ఇప్ప వరకు 110 గ్రామాల్లో కార్యక్రమాన్ని ప్రారంభించగా.. 26 భూ వివాద రహిత (జీరో పెండెన్సీ) గ్రామాలుగా మారాయని కలెక్టర్ వివరించారు. దీన్ని ముఖ్యమంత్రి కొనియాడారు. ఇతర జిల్లాల్లోనూ ఈ విధానం అమలు చేయాలని సూచించారు.ఇప్పటి వరకు చూసుకుంటే...2025-26 జీడీడీపీ (స్థూల జిల్లా దేశీయోత్పత్తి) లక్ష్యం రూ. 92,641.సాధించింది: రూ. 85,566 కోట్లు.నెల్లూరు జిల్లా స్థానం: 6.రంగాల వారీగా.. (రూ. కోట్లలో).వ్యవ సాయం రంగం లోలక్ష్యం..33,790 కోట్లు..సాధించింది26,479 కోట్లు రాష్ట్రం లో 5వ స్థానం.పారిశ్రామిక రంగం.. లక్ష్యం.15,522,సాధించింది19,426 రాష్ట్రం లో 7వ స్థానం.

# జిల్లా లో రక్షణ రంగంలో ప్రతిష్టాత్మక పరిశ్రమ

**- సాగర్ డిఫెన్స్ పరిశ్రమ**

**ఏర్పాటుకు నేడు మంత్రి లోకేశ్ శంకుస్థాపన.**



**నెల్లూరు బ్యూరో మార్చి 12(ప్రజా ప్రతిభ):**

తొలి అటానమస్ మారిటైం షిప్ బిల్డింగ్, సిస్టమ్స్ సెంటర్ అభివృద్ధిఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యేలు సోమిరెడ్డి, కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీలు రవిచంద్ర, రాంభూపాల్ రెడ్డి.దేశీయ రక్షణ తయారీ సామర్థ్యాల బలోపేతం.. దేశ సముద్ర సాంకేతిక సామర్థ్యాల అభివృద్ధిలో కీలకమైన ప్రాజెక్టు జిల్లాలో ఏర్పాటు కానుంది. బోగోలు మండలం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్ద ప్రపంచంలోనే తొలి అటానమస్ మారిటైం షిప్ యార్డు, సిస్టమ్స్ సెంటర్ ఏర్పాటుకు గురువారం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో.. సాగర్ డిఫెన్స్ ఇంజినీరింగ్ ప్రైవేట లిమిటెడ్ సంస్థ ఏర్పాటు చేస్తున్న ఈ ప్రాజెక్టు.. దేశ సముద్రా రక్షణ, పర్యావరణ వ్యవస్థలో మైలురాయిగా నిలవనుంది. తీర ప్రాంతంలో ఇండస్ట్రియల్ అండ్ స్కిల్స్ ఎకో సిస్టం బలోపేతం కానుంది. మెరుగైన తీర ప్రాంత నిఘాతో పాటు భద్రత, రక్షణ సంసిద్ధతకు అనుగుణంగా దీన్ని తీర్చిదిద్దనున్నారు. సంబంధిత ఏర్పాట్లను కావలి, సర్వేపల్లి ఎమ్మెల్యేలు డీవీ కృష్ణారెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డితో పాటు ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర, రాంభూపాల్రెడ్డి, జేసీ వెంకటేశ్వర్లు పరిశీలించారు.రక్షణ రంగంలో కీలక అడుగు.ముంబయి కేంద్రంగా పనిచేసే సాగర్ డిఫెన్స్ సంస్థ.. అన్ మాన్డ్ మెరైన్ సర్ఫేస్ వెహికల్స్ రంగంలోనూ పనిచేస్తోంది. ఇప్పటికే దేశ నౌకాదళం, ఐడెక్స్ (ఐడీఈఎక్స్), ఇతర భద్రత 9 సంస్థలతో పని చేస్తోంది. ఇక్కడ ఇంటెలిజెన్స్ మారిటైం సిస్టమ్స్, సెన్సార్లు, కమాండ్ కంట్రోల్ టెక్నాలజీలను అభివృద్ధి చేయనున్నారు. భవిష్యత్తులో ఆధునిక నౌకా దళ కార్యకలాపాలకు ఈ షిప్యార్డు కీలకం కానుంది. ఈ ప్రాజెక్టు బ్లూ ఎకానమీ, మారిటైం ఇన్నోవేషన్ ను బలోపేతం చేయడంతో పాటు ఏపీని మారిటైం రోబోటిక్స్, అటానమస్ షిప్ బిల్డింగ్ హబ్ గా నిలపనుందని అధికారులు చెబుతున్నారు.తొలి దశలో రూ. 45 కోట్ల పెట్టుబడి.ఇందుకోసం సాగర్ డిఫెన్స్ సంస్థ తొలి దశలో రూ. 45 కోట్ల పెట్టుబడి పెట్టనుండగా- జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్ద 29.58 ఎకరాలను ప్రభుత్వం లీజు ప్రాతిపదికన కేటాయించింది. ఇందులో 7.58 ఎకరాల వాటర్ ఫ్రంట్ ల్యాండ్ కూడా ఉంది. 2026 నవంబరు నాటికి వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. షిప్ బిల్డింగ్, అటానమస్ సిస్టమ్స్ డెవలప్మెంట్, మెరైన్ ఇంజినీరింగ్, పరిశోధన, అభివృద్ధి రంగాల్లో యువతకు 750కి పైగా ఉద్యోగాలు లభించనున్నాయి.మంత్రి లోకేశ్ పర్యటన ఇలా.మంత్రి లోకేశ్.. మధ్యాహ్నం 12.30 గంటలకు తిరుపతి విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి 12.45కు బయలుదేరి.. 3.45కు జువ్వలదిన్నెకు వస్తారు. సాయంత్రం 4 నుంచి 5.30 గంటల వరకు సాగర్ డిఫెన్స్ పరిశ్రమ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం తిరిగి తాడేపల్లికి బయలుదేరుతారు.

https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721

# ప్రజల కోసం నిరంతరం పాటుపడే నేత జగనన్న - పూజిత

**- పేద ప్రజల సంక్షేమం కోసం**
**నిరంతరం పరితపించే నేత జగన్మోహన్ రెడ్డి**
**- మహిళలకు, విద్యార్థులకు, పెద్దపీట వేసిన నాయకుడు జగనన్న**
**- పేద ప్రజలు తమ గుండెల్లో పెట్టుకొని ఆరాధించే నేత జగనన్న**



నెల్లూరు బ్యూరో మార్చి 12(ప్రజా ప్రతిభ):

వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను, బ్రతికించేందుకు జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి 15 సంవత్సరాలు పూర్తిచేసుకుని 16 సంవత్సరంలోకి అడుగు పెట్టడం సంతోషంగా ఉంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా ,ప్రతిపక్షంలో ఉన్నా , ప్రజలకోసం పనిచేస్తుంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నందుకు గర్వపడుతున్నాను. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కష్ట ,నష్టాలకు ఓర్చుకుని జగనన్న గెలిపించుకునేందుకు కష్టపడుతున్నారు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జగనన్న ముఖ్యమంత్రిగా ప్రజలకు అనేక అభివృద్ధి, సంక్షేమాలు




అందజేశారు.జగనన్న ముఖ్యమంత్రిగా మహిళలకు ప్రత్యేక చట్టాలు తీసుకొచ్చి, మహిళలకు అన్ని విధాల అండగా నిలిచాడు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలు స్వర్ణ యుగాన్ని చూశారు. జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండి ప్రజల కోసం ప్రతినిత్యం పాటుపడుతున్నారు. జగనన్న నాయకత్వంలో పనిచేయడం నా అదృష్టంగా భావిస్తున్నా. రాజు, రాజ్యాన్ని పాలించాలంటే చాలా గొప్ప లక్షణాలు ఉండాలి,ముఖ్యంగా ప్రజల మీద కరుణ, దయ, జాలి ఉండాలి,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో గొప్ప రాజు లాగ ప్రజలకు ఎటువంటి కష్టం రాకుండా పాలించిన రాజు జగనన్న. కూటమి ప్రభుత్వంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పథకాలు రానివ్వకుండా పక్షపాత ధోరణితో పాలిస్తున్నారు,జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేశారు.నాకు ఓటు వేయని ప్రతిపక్ష పార్టీల వారికి ఎందుకు సంక్షేమ పథకాలు ఇవ్వాలని ఏనాడు జగనన్న ఆలోచన చేయలేదు. ప్రజల కోసం నిరంతరం ఆలోచిస్తూ, పాటుపడే మంచి నాయకుడు జగనన్న. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు జగనన్న, రాజశేఖర్ రెడ్డి అభిమానులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16 వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మాజీ మంత్రివర్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు "డా" కాకాణి గోవర్ధన్ రెడ్డి, శాసనమండలి సభ్యులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత.

## ఘనంగా వైసిపి పార్టీ వార్షికోత్సవ వేడుకలు



కోట మార్చి 12 ప్రజాప్రతిభ

నెల్లూరు జిల్లాకోట మండలం కేంద్రంలోని వైయస్సార్ క్రాస్ రోడ్డు కూడలి వద్ద వైసిపి పార్టీ 16 వ వార్షికోత్సవం సందర్భంగా కోట మండల పార్టీ కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కోట మండల పార్టీ అధ్యక్షుడు సంపత్ కుమార్ రెడ్డి, పెదర్తి రాధాకృష్ణారెడ్డి, నర్మల రమణయ్య, వేమారెడ్డి షనీల్ రెడ్డి, దేవా రెడ్డి నాగూర్ రెడ్డి, శశి రెడ్డి, పరంధామ రెడ్డి, వెంకురెడ్డి, విజిల్ రెడ్డి, జడ్పిటిసి కోటయ్య,సుధా రెడ్డి, రేష్మ, కనుపూరు జగదీష్, పాముల సురేంద్ర, గంప కోటేశ్వరరావు, స్వరూప్, సురేష్, మస్తాన్, శ్రీనివాసులు యాదవ్, పుట్టా నారాయణ,ముని కుమార్ యాదవ్, భాష, కళ్యాణ్, ఆమ్లూరు నాగార్జున, నాగారాజు, ఖలీల్, మహేష్ రెడ్డి, హరికృష్ణ మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారులి

## శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ గ్రామ పొంగళ్ళు కోగిలి



చిట్టమూరు మార్చి 12 ప్రజా ప్రతిభ

తిరుపతి జిల్లా చిట్టమూరు.కోగిలి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి గ్రామపంగుల్లో అత్యంత వైభవంగా జరిగింది. శ్రీ ముత్యాలమ్మ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలుచుకున్న వారికి ఆమె తోడుగా ఉంటూ కాపాడుతూ ఉన్న శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారు గ్రామంలో ఉన్నవారు అమ్మవారిని ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క కుటుంబం శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి పొంగలు భక్తిశ్రద్ధలతో అందరూ కలిసి పొంగల్ పెట్టడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. శ్రీ ముత్యాలమ్మ అమ్మవారు కోరిన కోరికలు తీర్చే కరుణామయి అమ్మవారిని ఎంతో అందంగా పూలమాలతో అలంకరించి అమ్మవారిని భక్తితో పూజిస్తారు.

## జువ్వలదిన్నెలో సాగర్ డిఫెన్స్ పరిశ్రమ శంకుస్థాపనకు మంత్రి నారా లోకేష్ రాక

**తిరుపతి విమానాశ్రయం లో మంత్రి**
**నారా లోకేష్ గారికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఘన స్వాగతం..!**



నెల్లూరు బ్యూరో మార్చి 12(ప్రజా ప్రతిభ):

నెల్లూరు జిల్లా, బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామంలో ఏర్పాటు చేయనున్న సాగర్ డిఫెన్స్ పరిశ్రమ శంకుస్థాపన కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర విద్య, ఐటీ మరియు ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ ని తిరుపతి విమానాశ్రయంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆత్మీయంగా కలసి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఇద్దరు నాయకులు పరస్పరం అభివాదాలు మార్చుకొని జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యంగా జువ్వలదిన్నె గ్రామంలో స్థాపించబోయే సాగర్ డిఫెన్స్ పరిశ్రమ ప్రాజెక్ట్ గురించి చర్చించారు. ఈ పరిశ్రమ ద్వారా ప్రాంతీయ యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు నెల్లూరు జిల్లా పారిశ్రామిక అభివృద్ధికి మరింత ఊతం లభించనుంది.తిరుపతి విమానాశ్రయంలో జరిగిన ఈ స్వాగత కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు కూడా పాల్గొని మంత్రివర్యులకు హృదయపూర్వక స్వాగతం పలికారు.

## వెంకటగిరిలో వేడుకగా వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



వెంకటగిరి, మార్చి 11(ప్రజా ప్రతిభ ):

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసం ఎన్ జే ఆర్ భవన్ ప్రాంగణంలో పార్టీ శ్రేణులతో కలిసి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పరిశీలకురాలు కోడూరు కల్పలత జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.వైసీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా పలువురు ప్రజాప్రతినిధులుపార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తొలత దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ కార్యక్రమాలు నిర్వహించి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోనున్నారు. ఈ కార్యక్రమంలో నేతలు అబ్జర్వర్ కోడూరు కల్పలత, మున్సిపల్ వైస్ చైర్మన్ సేతరాశి బాలయ్య, వైఎస్ఆర్సిపి మున్సిపల్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, కౌన్సిలర్ శంకరయ్య, సీనియర్ నాయకుడు పాదిలేటి దశరథరామిరెడ్డి తదితరులు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం వైఎస్ఆర్సీపీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. పార్టీ మరింత బలోపేతం కావడానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేసి రాబోయే ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా, నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. వెంకటగిరి అభివృద్ధికి దివంగత మాజీ సీఎం నేదురుమల్లి జనార్దన్ రెడ్డి, రాజ్య లక్ష్మమ్మ లు చేసిన కృషిని వివరించి, వారి ఆశయ సాధనకు రామ్ కుమార్ రెడ్డిని గెలిపించుకోవాలని తెలియజేశారు.

## నెల్లూరు జిల్లా హైవేల వెంట వేసైడ్ అమెనిటీస్‌కు పెట్టుబడిదారుల ఆసక్తి

**ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల.**





నెల్లూరు బ్యూరో మార్చి 12(ప్రజా ప్రతిభ):

జిల్లా కలెక్టర్ ప్రతిపాదనకు అనుగుణంగా పశు భీమా యోజన పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా రూ. 11 లక్షల నుంచి రూ. 30 లక్షలకు పెంచిన ముఖ్యమంత్రి.నెల్లూరు జిల్లాలో రోడ్డు మరియు హైవే మార్గాల వెంట ప్రయాణికులకు అవసరమైన ఆధునిక సౌకర్యాలను కల్పించే వేసైడ్ అమెనిటీస్ ఏర్పాటుకు పెట్టుబడిదారుల నుంచి గణనీయమైన ఆసక్తి వ్యక్తమవుతోందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు.గురువారం అమరావతి లోని రాష్ట్ర సచివాలయం 5వ బ్లాక్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన 6వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ రెండవ రోజు సమావేశంలో నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ.. జిల్లాలో వేసైడ్ అమెనిటీస్ ఏర్పాటు చేయడానికి పెట్టుబడిదారుల నుంచి గణనీయమైన ఆసక్తి వ్యక్తమవుతోందని తెలిపారు.రోడ్డు పక్కన, ముఖ్యంగా జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల వెంబడి ఈ వేసైడ్ సౌకర్యాల నిర్మాణానికి భూములను కొనుగోలు చేయాలని కొంతమంది పెట్టుబడిదారులు ముందుకు వస్తున్నారని, ఇప్పటికే కొన్ని అనుకూల స్థలాలను కూడా గుర్తించినట్లు ఆయన వివరించారు. ఈ ప్రాజెక్టుల్లో ప్రయాణికులకు సౌకర్యంగా ఫుడ్ కోర్టులు, పెట్రోల్ బంకులు, ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలకు ఈ వి ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు ఉన్నాయని చెప్పారు. అదనంగా ప్రజలకు వినోదాన్ని అందించే విధంగా ఫన్ పార్క్ ఏర్పాటు చేయాలనే ఆలోచన కూడా ఉందని తెలిపారు.అయితే ప్రస్తుతం ఈ ప్రాజెక్టుల్లో వసతి గదులు ఏర్పాటు చేసే ప్రణాళిక లేదని కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ ప్రాజెక్టులను ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఏ పి ఐ ఐ సి) ద్వారా ప్రాసెస్ చేయాలా, లేక ఆంధ్రప్రదేశ్ టూరిజం డిపార్ట్మెంట్ ద్వారా ప్రాసెస్ చేయాలా అన్న దానిపై కలెక్టర్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే పశు భీమా యోజన పథకం కింద జిల్లాకు కేటాయించిన నిధులను రూ. 11 లక్షల నుంచి రూ. 30 లక్షలకు పెంచాలని జిల్లా కలెక్టర్ కోరగా, వెంటనే ముఖ్యమంత్రి ఆ ప్రతిపాదనను ఆమోదిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని సూచించారు.

## శ్రీరామనవమి బ్రహ్మోత్సవ ఏర్పాట్లు పరిశీలించిన రీజినల్ జాయింట్ కమిషనర్ ఆజాద్





నెల్లూరు బ్యూరో మార్చి 12(ప్రజా ప్రతిభ):

గూడూరు/తమ్మినపట్నం చిల్లకూరు మండలం తమ్మినపట్నం గ్రామంలో వెలిసియున్న శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో రాబోయే శ్రీరామనవమి సందర్భంగా బ్రహ్మోత్సవాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల ఏర్పాటు పరిశీలన కొరకు రీజనల్ జాయింట్ కమిషనర్ ఆజాద్ అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించి, భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా తగు చర్యలు చేపట్టాలని దేవస్థాన కమిటీకి,అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం చైర్మన్ కోటా సతీష్ యాదవ్, కార్యనిర్వహణాధికారి వి.గిరికృష్ణ, ఆలయ సిబ్బంది, కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా తూర్పు కనుపూరులో శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి జాతర మహోత్సవం

**- డ్రోన్లతో నిరంతర పర్యవేక్షణ చేయండి**
**- జిల్లా ఎస్.పి. డా. అజిత వేజెండ్ల, ఆదేశాలు**




నెల్లూరు బ్యూరో మార్చి 12(ప్రజా ప్రతిభ):

చిల్లకూరు మండలం తూర్పు కనుపూరు గ్రామంలో 10.03.2026 నుండి 13.03.2026 వరకు నిర్వహించబడుతున్న శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి జాతర మహోత్సవం సందర్భంగా భక్తుల రద్దీ దృష్టిలో పెట్టుకొని భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని జిల్లా ఎస్.పి. డా. అజిత వేజెండ్ల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జాతర ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాల్లో డ్రోన్ టెక్నాలజీ ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా ఎస్పి సూచించారు. కమాండ్ కంట్రోల్ మరియు సి సి టి వి నిఘా తో పాటు డ్రోన్ల ద్వారా జాతర ప్రాంగణంలోని జనసందోహాన్ని పై నుంచి స్పష్టంగా గమనించడం సాధ్యమవుతుంది. ఏదైనా అనుమానాస్పద పరిస్థితులు, అధిక రద్దీ ఉన్న ప్రాంతాలు లేదా భద్రతా సమస్యలు తలెత్తే అవకాశం ఉంటే వెంటనే గుర్తించి పోలీసు సిబ్బంది తక్షణ చర్యలు తీసుకునే విధంగా అలెర్ట్ గా ఉండాలి. జాతర ప్రాంగణం మొత్తం ప్రాంతాన్ని ఒకేసారి పర్యవేక్షించడం సాధ్యమవుతుందిజనసందోహం ఎక్కువగా ఉన్న ప్రదేశాలను వెంటనే గుర్తించి నియంత్రణ చర్యలు చేపట్టాలి.అనుమానాస్పద వ్యక్తులు లేదా పరిస్థితులను త్వరగా గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవచ్చు.అత్యవసర పరిస్థితుల్లో పోలీసు బలగాలను వేగంగా స్పందించేలా సమన్వయం చేయవచ్చు.అసాంఘిక కార్యకలాపాలు, డైమండ్ డబ్బా, గ్యాంబింగ్ బెట్టింగ్ వంటివి జరుగకుండా అరి కట్టాలి. జాతరకు విచ్చేసే భక్తులుకు పోలీసు సిబ్బంది అన్ని విధాలుగా సహకరించి, జాతర సురక్షితంగా కొనసాగాలని అధికారులకు సూచనలు చేశారు.

## వైభవంగా శ్రీ పోలేరమ్మ

# అమ్మవారి తిరునాళ్ళు...

### - పసుపు, కుంకుమ, చీర పంపిణీ..



**వెంకటగిరి, మార్చి 11(ప్రజా ప్రతిభ ):**

వెంకటగిరి పట్టణం 13వ వార్డులోని శ్రీ కాళహస్తి దేవస్థానం కమిటీ సభ్యులు రుద్రాక్షల కౌసల్యమ్మ ఇంటి ఆవరణలో వెలిసి ఉన్న శ్రీ పోలేరమ్మ తల్లి, పోతురాజు స్వామి కి గురువారం తిరునాళ్ల కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా కౌసల్యమ్మ మాట్లాడుతూ 48 వారాలు శ్రీ పోలేరమ్మ అమ్మవారికి పోతురాజు స్వామికి ప్రతి శుక్రవారం అభిషేకాలు చేసిన అనంతరం 48వ వారం శ్రీ పోలేరమ్మ తల్లి పోతురాజు స్వామికి తిరునాళ్ళుగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్బంగా అమ్మవారికి ఉదయం ప్రత్యేక పూజలు,అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే అమ్మవారిని దర్శనంకు విచ్చేసిన భక్తులకు పసుపు కుంకుమ ,అమ్మ వారి చీర పంపిణీ, అన్న ప్రసాద పంపిణీ జరిగినట్లు తెలిపారు . శ్రీ పోలేరమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలు అందరిపై ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు.

# సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

**మెట్టు. చిట్టమూరు. మార్చి 12. ప్రజా ప్రతిభ**

తిరుపతి జిల్లా చిట్టమూరు.సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి విద్యార్థి అప్రమత్తంగా ఉండాలని మెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పార్థసారథి, విశ్రాంత ఉపాధ్యాయుడు పి నాగు రెడ్డి. ఎం.వి . రావు. ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలామోహన్ కృష్ణ అన్నారు. చిట్టమూరు మండలం మెట్టు గ్రామంలోని పుచ్చలపల్లి పరందామరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎం.వి రావు ఫౌండేషన్ 18 వ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు చికెన్ ఫాక్స్ సోకకుండా ముందస్తు జాగ్రత్తలు చర్యల్లో భాగంగా హోమియో మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సీజన్లో ఎక్కువగా అమ్మవారు సోకే అవకాశం ఉందని దీనిని అప్రమత్తంగా పరిశుభ్రత పాటిస్తే ఈ వ్యాధులు దరి చేరవని కావున ప్రతి ఒక్క విద్యార్థి పరిశుభ్రత పాటించాలని సూచించారు. తదుపరి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఎంవి రావు ఫౌండేషన్ వారు అందజేసిన హోమియో మందులను ముందస్తు జాగ్రత్త చర్యగా విద్యార్థులందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ సీతారామ

# మందిరం 14వ వార్షికోత్సవ వేడుకలు...



**వెంకటగిరి, మార్చి 12(ప్రజా ప్రతిభ ):**

వెంకటగిరి పట్టణం పోలీస్ స్టేషన్ వెనుక కచ్చేరి వీధిలోని శ్రీ సీతారామ మందిరంలో గురువారం 14వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్బంగా ఉదయం అర్చకులు కమల్ స్వామి ఆధ్వర్యంలో శ్రీ సీతారామ, లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు, చందన అలంకరణ జరిగింది. అనంతరం మధ్యాహ్నం 12గంటలకు ప్రముఖ న్యాయవాది, కవచ చారిటబుల్ ట్రస్ట్ అధినేత గుండు మనోజ్ కుమార్ , హనుమాన్ రియల్ ఎస్టేట్



అధినేత తమటం హనుమంతరావు కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో భారీ అన్న దాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు పునుగోటి సుబ్రహ్మణ్యం,కృష్ణ,తమాటం వెంకటేష్, తమాటం హరిష్,జి. యం. కే యువత వెంకీ, బాలు పలువురు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ నెల్లూరు జిల్లా పర్యటన

- రక్షణ తయారీ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా తీర్చిదిద్దుతాం
- రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్
- జువ్వలదిన్నెలో సాగర్ డిఫెన్స్ ప్రాజెక్టుకు శంకుస్థాపన

**నెల్లూరు బ్యూరో మార్చి 12(ప్రజా ప్రతిభ):**

రాష్ట్రాన్ని రక్షణ తయారీ, సముద్ర సాంకేతిక రంగాల్లో దేశంలోనే ప్రముఖ కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు.గురువారం నెల్లూరు జిల్లా బోగోలు మండలం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ సమీపంలో ఏర్పాటు చేయనున్న సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ సంస్థకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో ప్రపంచంలోనే గొప్ప పరిశ్రమను తమ రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన కంపెనీ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు. తన యువగళం పాదయాత్ర సమయంలో ప్రాంత మత్స్యకారులకు, వారి పిల్లలకు భవిష్యత్తుకు అండగా ఉంటామని హామీ ఇచ్చాను అని, ఆ హామీని నిలబెట్టుకుంటూ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నట్లు చెప్పారు.దేశ రక్షణ రంగానికి అవసరమైన అత్యాధునిక సాంకేతిక పరికరాల తయారీలో ఈ సంస్థ కీలక పాత్ర పోషించనుందని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఆటోనమస్ మారిటైమ్ సిస్టమ్స్, అన్‌మ్యాన్డ్ సర్ఫేస్ వెసల్స్, ఆధునిక సముద్ర సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధి జరగనుందని తెలిపారు. ఈ కంపెనీతో తనకు ఒక బలమైన అనుబంధం ఉందని చెప్పారు. రాష్ట్రానికి వచ్చిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు, భారత స్వదేశీ రక్షణ తయారీ సామర్థ్యాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లడమే కాకుండా, సముద్ర సాంకేతికతలో వినూత్న ఆవిష్కరణలకు నాంది పలకనుంది. తీర ప్రాంత భద్రత మరియు పర్యవేక్షణను మరింత బలోపేతం చేస్తూ, మత్స్యకార రంగం మరియు పారిశ్రామిక నైపుణ్యాల అభివృద్ధికి ఈ కేంద్రం ఒక గొప్ప ఊతంగా నిలవనుందని లోకేష్ అన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు వెయ్యి మందికి పైగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించబడనున్నాయని మంత్రి వెల్లడించారు. రాష్ట్ర యువతకు అధునాతన సాంకేతిక రంగాల్లో ఉద్యోగ అవకాశాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.భారతదేశం సువిశాలమైన సముద్ర తీర ప్రాంతాన్ని కలిగి ఉందని, అందులో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉందని మంత్రి చెప్పారు. సముద్ర తీర ప్రాంతాలను ఆధునిక పరిశ్రమల కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పంతో పనిచేస్తోందన్నారు. లక్షలాది కుటుంబాలు రాష్ట్రంలో సముద్ర తీరంపై ఆధారపడి జీవిస్తున్నాయని, అందుకనే ముఖ్యమంత్రి ఈ రంగాన్ని అభివృద్ధి చేయాలని ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఆక్వా రంగం, మత్స్యకార రంగాలను అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్రీమ్ ప్రాజెక్ట్ అని, దీని ద్వారా మత్స్యకారుల జీవన స్థితిగతులు మారనున్నట్లు చెప్పారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ఏర్పాటుతో 25 వేల మత్స్యకార కుటుంబాలకు ఉపాధి లభిస్తుందని, 1250 మేకనైజ్డ్ బోట్లు నిలుపుకునేలా, 41 వేల టన్నుల చేపల నిల్వ సామర్థ్యంతో ఈ ఫిషింగ్ హార్బర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మత్స్యకారులకు ఈ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ఇందులో ఎటువంటి సందేహం లేదని మంత్రి నారా లోకేష్ మత్స్యకారుల్లో భరోసా నింపారు.జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ అభివృద్ధితో పాటు ఇలాంటి పరిశ్రమలు ఏర్పాటు కావడం ద్వారా తీర ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి పెద్దపీట పడుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో బ్లూ ఎకానమీ, సముద్ర పరిశ్రమలు మరియు ఆధునిక సాంకేతిక5 రంగాలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు.ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



మాట్లాడుతూ అత్యాధునిక టెక్నాలజీతో ప్రపంచంలో అద్భుతమైన ఇండస్ట్రీని జువ్వలదిన్నెలో ఏర్పాటుచేయడం మనందరి అదృష్టంగా భావించాలన్నారు. నెల్లూరు జిల్లా జువ్వలదిన్నే వేదికగా ప్రపంచంలోనే మొట్టమొదటి సాగర్ డిఫెన్స్ అటానమస్ మారిటైమ్ షిప్‌బిల్డింగ్ సిస్టమ్స్ సెంటర్ కు శంకుస్థాపన జరగడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే గర్వకారణమన్నారు. ఇక్కడి డ్రోన్లను ఉపయోగించి సముద్రంలోని ఏ ప్రాంతంలో ఎక్కువ మత్స్యసంపద ఉందో కూడా తెలుసుకోవచ్చన్నారు. ఈ పరిశ్రమ మత్స్యకారుల కూడా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సుమారు వెయ్యిమందికి మరో రెండేళ్లలో ఈ ఇండస్ట్రీ ద్వారా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఉపాధి కోసం వలసలు వెళ్లనక్కరలేదని, మన సొంత ఊర్లోనే ఉద్యోగాలు చేసుకునే అవకాశం లభిస్తుందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుతో అభివృద్ధి కొత్తపుంతలు తొక్కుతుందన్నారు. విజనరీ లీడర్ చంద్రబాబు, యువనేత నారా లోకేష్ కృషితో రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు.ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూలి రక్షణరంగానికి సంబంధించిన పరిశ్రమను జువ్వలదిన్నెలో నెలకొల్పడం నెల్లూరుజిల్లాకు ఒక కానుక అన్నారు. ప్రపంచంలోని మొట్టమొదటిసారిగా భారతరక్షణ రంగం, సాగర్ డిఫెన్స్ కంపెనీ కలిసి రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక కృషితో అతిపెద్ద పరిశ్రమను జువ్వలదిన్నె హర్బర్ కేంద్రంగా నెలకొల్పడం ఈ ప్రాంతవాసుల అదృష్టంగా చెప్పారు. అమరజీవి పొట్టిశ్రీరాములు మెమెరియల్ సెంటర్‌గా జువ్వలదిన్నెలో నారా



లోకేష్ పంచాయతీరాజ్‌శాఖ మంత్రిగా ఉన్న సమయంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. మత్స్యకార గ్రామాలకు బ్రిడ్జిలు, రహదారులు, తుఫాను బిల్డింగ్‌లన్నీ కూడా నారా లోకేష్ హయంలోనే నిర్మించినట్లు గుర్తుచేశారు. ఈ పరిశ్రమ ఏర్పాటు వలన మత్స్యకారులకు ఎంతో మేలు చేకూరుతుందని బీద రవిచంద్ర ఆశాభావం వ్యక్తం చేశారు. కావలి శానససభ్యులు దగ్గుమాటి వెంకృష్ణారెడ్డి మాట్లాడుతూ బ్రహ్మంగారి కాలజ్ఞానం మేరకు పెద్దఎత్తున పరిశ్రమల ఏర్పాటుతో కావలి కనకపట్టణంగా మారుతుందన్నారు. నారా లోకేష్ దూరదృష్టితో అనేక పరిశ్రమల ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా మారుతుందన్నారు. అటు రామాయపట్నం పోర్టు సమీపంలో బీపీసీఎల్ ప్రాజెక్టు, ఇటు జువ్వలదిన్నె హర్బర్ కేంద్రంగా సాగర్ డిఫెన్సీ పరిశ్రమ, ఇంకా మరెన్నో నూతన పరిశ్రమలు కావలి సమీపంలో ఏర్పాటుకావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టంగా చెప్పారు. ఇందుకు కృషిచేస్తున్న నారా లోకేష్‌కు కావలి ప్రజలు ఎప్పటికీ రుణపడి వుంటారన్నారు. మత్స్యకారులకు సేవ చేసే భాగ్యం తనకు లభించడం చాలా ఆనందంగా వుందన్నారు. జువ్వలదిన్నెలో ఫిషింగ్‌హార్బర్‌ను తాను నిర్మించానని, తన హయంలోనే అనేక పరిశ్రమలు ఇక్కడ ఏర్పాటు కావడం మనసుకు సంతృప్తిగా ఉందన్నారు. ఈ పరిశ్రమ మత్స్యకారులకు భరోసాగా నిలుస్తుందని, దీనిని మనమంతా మనస్ఫూర్తిగా స్వాగతించి, సహకారం అందించాలన్నారు. ఇది ఒక పారిశ్రామికవాడగా అభివృద్ధి కానుందన్నారు. సాగర్ డిఫెన్స్‌లో కావలి పట్టణ యువతకు, సమీప గ్రామాల యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నారా లోకేష్‌ను కోరారు. తొలుత నెల్లూరుజిల్లా బోగోలు మండలం కప్పరాళ్లతిప్ప వద్ద మంత్రి నారా లోకేష్‌కు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి కృష్ణారెడ్డి , కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. మంత్రి నారా లోకేష్ ను చూసేందుకు పెద్దఎత్తున విచ్చేసిన కార్యకర్తలు..అందరికి లోకేష్ అభివాదం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర, బల్లి కళ్యాణ్ చక్రవర్తి, ఎమ్మెల్యేలు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, కాకర్ల సురేష్, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, సాగర్ డిఫెన్స్ కంపెనీ చైర్మన్ నికుంజ్, సీఈఓ ఆర్ కే బి సింగ్, సౌరబ్ పాటిల్, దయానంద్, సునీల్, ఏపీ మ్యారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, సీఈవో అభిషేక్ కుమార్, పలువురు ప్రముఖులు, కంపెనీ ప్రతినిధులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

## నగరాల్లో 25 రోజులు, గ్రామాల్లో 45 రోజులు...

**గ్యాస్ బుకింగ్ వ్యవధిపై కేంద్రం కీలక నిర్ణయం**

**ఇరాన్ యుద్ధంతో తీవ్రమైన వంటగ్యాస్ కొరత**

**గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు పెరిగిన బుకింగ్ గ్యాప్**

**రెండు సిలిండర్ల మధ్య వ్యవధిని పెంచిన కేంద్ర ప్రభుత్వం**

**పట్టణాల్లో కొనసాగనున్న పాత 25 రోజుల నిబంధన**

**రెట్టింపు ధరకు అమ్ముడవుతున్న కమర్షియల్ సిలిండర్లు**



**న్యూఢిల్లీ:** దేశంలో నెలకొన్న వంటగ్యాస్ (ఎల్పీజీ) కొరతను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో గృహ వినియోగదారులకు ఎల్పీజీ సిలిండర్ రీఫిల్ బుకింగ్ మధ్య వ్యవధిని 45 రోజులకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. పట్టణ, నగర ప్రాంతాల్లో మాత్రం 25 రోజుల నిబంధన కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా రెండు సిలిండర్ల బుకింగ్ మధ్య 25 రోజుల గ్యాప్ ఉండగా, ఇకపై ఈ నిబంధన కేవలం పట్టణ, నగర ప్రాంతాలకే పరిమితం కానుంది. గ్రామీణ ప్రాంతాల్లోని వినియోగదారులు మాత్రం ఒక సిలిండర్ బుక్ చేశాక, తదుపరి సిలిండర్ బుకింగ్ కోసం 45 రోజులు ఆగాల్సి ఉంటుంది. ఇరాన్ యుద్ధం కారణంగా అంతర్జాతీయంగా ఎల్పీజీ సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో దేశంలో గ్యాస్ కొరత తీవ్రమైంది. దీంతో చాలామంది వినియోగదారులు ముందుజాగ్రత్తగా సిలిండర్లను బ్లాక్‌లో నిల్వ చేసుకోవడం మొదలుపెట్టారు. ఇదే సమయంలో హైదరాబాద్ సహా పలు నగరాల్లో హోటళ్లు, రెస్టారెంట్ల నుంచి డిమాండ్ పెరగడంతో కమర్షియల్ సిలిండర్లను ఏజెన్సీలు రెట్టింపు ధరకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

కాగా, గ్రామీణ ప్రాంతాల్లో సరఫరా వ్యవస్థను క్రమబద్ధీకరించి, అందరికీ గ్యాస్ అందుబాటులో ఉంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం పేర్కొంది. గ్యాస్ ఉత్పత్తిని పెంచినప్పటికీ, డిమాండ్‌ను నియంత్రించే చర్యల్లో భాగంగానే ఈ కొత్త నిబంధనను అమల్లోకి తెచ్చినట్లు తెలుస్తోంది.

## చమురు ధరల ప్రకంపనలు...


**భారీగా పతనమైన సెన్సెక్స్, నిఫ్టీ**

**అంతర్జాతీయ చమురు ధరల ఒడిదొడుకులతో మార్కెట్లకు భారీగా నష్టాలు**

**సెన్సెక్స్ 829 పాయింట్లు, నిఫ్టీ 227 పాయింట్లు నష్టం**

**తీవ్రంగా నష్టపోయిన ఆటో, ఎఫ్ఎంసీజీ, రియాల్టీ రంగాల షేర్లు**

**ఇంధన భద్రతపై ఇరాన్‌తో చర్చలు జరిపిన భారత విదేశాంగ మంత్రి**



**ముంబై:** అంతర్జాతీయంగా ముడి చమురు ధరల్లో నెలకొన్న తీవ్ర అస్థిరత గురువారం భారత స్టాక్ మార్కెట్లను కుదిపేసింది. ఇన్వెస్టర్ల సెంటిమెంట్ దెబ్బతినడంతో అన్ని రంగాల్లో అమ్మకాల ఒత్తిడి వెల్లువెత్తింది. దీంతో సూచీలు భారీ నష్టాలతో ముగిశాయి. ట్రేడింగ్ ముగిసేసరికి, బీఎస్ఈ సెన్సెక్స్ 829.29 పాయింట్లు క్షీణించి 76,034.42 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 227.70 పాయింట్లు నష్టపోయి 23,639.15 వద్ద ముగిసింది.

పశ్చిమాసియాలో చోటుచేసుకుంటున్న పరిణామాలు, ఇంధన సరఫరాపై నెలకొన్న ఆందోళనలు కూడా మార్కెట్ల పతనానికి కారణమయ్యాయి. ఈ నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, ఇరాన్ విదేశాంగ మంత్రితో సముద్ర, ఇంధన భద్రతపై చర్చలు జరిపారు. హోర్ముజ్ జలసంధి గుండా భారత జెండా ఉన్న నౌకలను సురక్షితంగా వెళ్లనిస్తామని ఇరాన్ హామీ ఇచ్చినట్లు విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు.

ఈ సెషన్‌లో నిఫ్టీ50 సూచీలో ఆటోమొబైల్ కంపెనీల షేర్లు భారీగా నష్టపోయాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఐషర్ మోటార్స్, మారుతీ సుజుకీ ఇండియా టాప్ లూజర్లుగా నిలిచాయి. గ్యాస్ సరఫరాపై ఆంక్షలు, కొరత ఏర్పడవచ్చన్న భయాలతో నిఫ్టీ ఆటో ఇండెక్స్ అత్యధికంగా పతనమైంది. ఎఫ్ఎంసీజీ, రియాల్టీ సూచీలు కూడా నష్టపోయాయి. అయితే, ముడి చమురు ధరల పెరుగుదల కారణంగా నిఫ్టీ ఆయిల్ అండ్ గ్యాస్ ఇండెక్స్ లాభపడిన ఏకైక రంగంగా నిలిచింది. బెంచ్‌మార్క్ సూచీలతో పాటు బ్రాడర్ మార్కెట్లు కూడా నష్టపోయాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.37 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.69 శాతం మేర క్షీణించాయి. సాంకేతికంగా నిఫ్టీకి 23,500 వద్ద బలమైన మద్దతు ఉందని, 23,700 వద్ద నిరోధం ఎదురుకావచ్చని నిపుణులు విశ్లేషిస్తున్నారు. మరోవైపు, డాలర్‌తో పోలిస్తే చారిత్రక కనిష్ఠానికి పడిపోయిన రూపాయి, ఆర్‌బీఐ చర్యలతో స్వల్పంగా కోలుకుంది.

## పైలట్ల డ్యూటీ టైమ్‌పై ఎయిర్ ఇండియా కీలక ప్రతిపాదన

**పైలట్ల పని గంటలపై సడలింపు కోరుతూ డీజీసీఏను ఆశ్రయించిన ఎయిర్ ఇండియా**

**మధ్యప్రాచ్య ఉద్రిక్తతల వల్ల విమానాల దారి మళ్లింపు ప్రధాన కారణం**

**పనివేళలు, డ్యూటీ పీరియడ్ పొడిగించాలని విజ్ఞప్తి**

**ఎయిర్ ఇండియా ప్రతిపాదనను పరిశీలిస్తున్న డీజీసీఏ**




**ముంబై:** మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా విమానయాన సంస్థలు తమ మార్గాలను మార్చుకోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిర్ ఇండియా... పైలట్ల విమాన విధి నిర్వహణ సమయ పరిమితి నిబంధనల నుంచి తాత్కాలికంగా సడలింపు ఇవ్వాలని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్‌ను ఆశ్రయించింది.

కొన్ని సుదూర మార్గాల విమానాలకు ముగ్గురు పైలట్లకు బదులుగా ఇద్దరితోనే నడపడానికి, అలాగే గరిష్ఠ ప్రయాణ సమయాన్ని పెంచడానికి అనుమతి ఇవ్వాలని ఎయిర్ ఇండియా కోరింది. ప్రస్తుతం ఉన్న 10 గంటల గరిష్ఠ ప్రయాణ సమయాన్ని 1 గంట 3 నిమిషాలు పెంచి, సుమారు 11 నుంచి 11.5 గంటలకు పొడిగించాలని అభ్యర్థించింది. అలాగే, గరిష్ఠ ఫ్లైట్ డ్యూటీ పీరియడ్‌ను 13 గంటల నుంచి 1 గంట 45 నిమిషాలు పెంచి, 14 గంటల 45 నిమిషాలకు చేర్చాలని కోరింది.

మధ్యప్రాచ్యంలోని కొన్ని దేశాల గగనతలంలో ఆంక్షలు, భారత విమానాలకు పాకిస్థాన్ గగనతలం మూసివేయడం వంటి కారణాలతో విమానాలు అరేబియా సముద్రం, మధ్య ఆసియా మీదుగా సుదీర్ఘ మార్గాల్లో ప్రయాణించాల్సి వస్తోంది. దీనివల్ల ప్రయాణ సమయం, ఇంధన వినియోగం పెరగడమే కాకుండా, సిబ్బంది డ్యూటీ సమయంపై కూడా ఒత్తిడి పెరుగుతోంది. ఇప్పటికే 11 మధ్యప్రాచ్య దేశాల గగనతలాన్ని ప్రమాదకర జోన్లుగా పరిగణిస్తూ, వాటిని వాడొద్దని డీజీసీఏ భారత విమానయాన సంస్థలకు సూచించింది.

# ఐపీఎల్‌లో కొత్త రూల్..




**ప్రాక్టీస్ సెషన్‌లో షరతులు వర్తిస్తాయి..!**

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ తొలి దశ షెడ్యూల్ ప్రకటనతో ప్రాక్టీస్ సెషన్‌ల జోరు పెంచిన ఫ్రాంచైజీలకు బీసీసీఐ పెద్ద షాకిచ్చింది. మెగా టోర్నీ చరిత్రలో నెట్స్ ప్రాక్టీస్‌కు సంబంధించి కీలక మార్పులు చేసింది. ప్రాక్టీస్ సెషన్ విషయమై.. కొన్ని నిబంధనలతో కూడిన మార్గదర్శకాలను గురువారం బీసీసీఐ వెల్లడించింది. ఇంతకుముందులా ఇరుజట్ల ఆటగాళ్లు ఒకే పిచ్ మీద సాధన చేయడం కుదరదని బీసీసీఐ తేల్చి చెప్పింది. 19వ సీజన్ నుంచే ఈ షరతు వర్తిస్తుందని ఫ్రాంచైజీలకు స్పష్టంగా చెప్పింది. ఐపీఎల్ 19వ సీజన్‌కు కౌంట్‌డైన్ మొదలవ్వడంతో.. ఆటగాళ్లంతా నెట్స్ ప్రాక్టీస్‌కు సిద్ధమవుతున్నారు. తొలి దశలో 20 మ్యాచ్‌ల షెడ్యూల్ ప్రకటనతో.. విజయంతో టోర్నీని ఆరంభించాలని ఫ్రాంచైజీలు పట్టుదలతో ఉన్నాయి. ఈ నేపథ్యంలో వారి ఉత్సాహంపై నీళ్లు చల్లుతూ షరతులు వర్తిస్తాయని బీసీసీఐ కీలక హెచ్చరిక చేసింది. ఇంతకుముందులా ఒకే పిచ్ మీద రెండు జట్ల ఆటగాళ్లు సాధన చేయడం కుదరని కొత్త నియమాన్ని తీసుకొచ్చింది భారత బోర్డు. 'మ్యాచ్‌కు ముందు ఇరుజట్ల ఆటగాళ్లు నెట్స్ ప్రాక్టీస్ సమయంలో వేర్వేరు పిచ్‌లను ఉపయోగించాలి. ఒకజట్టు సాధన చేస్తున్నప్పుడు.. ప్రత్యర్థి జట్టు ఆటగాళ్లు మైదానంలోకి వస్తే వారికోసం కొత్త నెట్స్‌ను సిద్ధం చేయాలి. మొదటి జట్టు ప్రాక్టీస్ త్వరగా పూర్తైన సరే.. రెండో జట్టు మాత్రం ఆ పిచ్‌ను వాడొద్దు. త్రో డౌన్స్ కోసం కూడా మరో జట్టు ఆటగాళ్లు సాధన చేసిన పిచ్‌ను ఉపయోగించకూడదు' అని కొత్త నిబంధనకు సంబంధించిన నియమాలను ఐదు పేజీల్లో బీసీసీఐ వెల్లడించింది. ఈ నియమంతో పాటుగా ప్రాక్టీస్ మ్యాచ్‌ల విషయంలోనూ షరతులు విధించింది బీసీసీఐ. ఒక జట్టు ఫ్లైడ్ లైట్స్ వెలుగులో ప్రాక్టీస్ మ్యాచ్ ఆడాలనుకుంటే.. మ్యాచ్ సమయం మూడున్నర గంటలకు మించకూడదు. రెండు జట్లు రెండేసి ప్రాక్టీస్ మ్యాచ్‌లు ఆడుకోవచ్చు. అయితే.. అందుకు బీసీసీఐ అనుమతి తప్పనిసరి. ప్రధాన వికెట్‌కు పక్కన ఉండే వికెట్‌ను ఎంచుకోవాల్సి ఉంటుంది.

ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రాక్టీస్ మ్యాచ్‌లకు మెయిన్ స్క్వేర్ పిచ్‌ను ఉపయోగించవద్దు. ఒకవేళ.. హోమ్ టీమ్ అభ్యర్థన మేరకు ఆ రాష్ట్ర క్రికెట్ సంఘం ప్రత్యామ్నాయంగా ప్రాక్టీస్ కోసం మైదానాన్ని సిద్ధం చేయాల్సి ఉంటుంది. మార్చి 28 నుంచి ఐపీఎల్ 19వ సీజన్ షురూ కానుంది. డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్సీబీ ఆరంభ పోరులో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను ఢీకొట్టనుంది.

## 'ది వాల్'కు జీవిత సాఫల్య పురస్కారం..

**దిగ్గజాల జాబితాలో ద్రవిడ్..!**



**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ దిగ్గజం రాహుల్ ద్రవిడ్‌కు అరుదైన గౌరవం లభించింది. సుదీర్ఘ కాలం ఆటగాడిగా, విజయవంతమైన కోచ్‌గా.. టీమిండియాకు విశేష సేవలందించిన 'ది వాల్'.. కల్నల్ సీకే నాయుడు జీవితకాల సాఫల్య పురస్కారానికి ఎంపికయ్యాడు. సచిన్ టెండూల్కర్ తర్వాత ఈ అవార్డుకు ఎంపికైన తొలి క్రికెటర్‌గా ద్రవిడ్ గుర్తింపు సాధించాడు. మార్చి 15వ తేదీన నిర్వహించనున్న 'నమన్ అవార్డుల వేడుక'లో ఈ వెటరన్ ప్లేయర్‌కు బీసీసీఐ ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును అందించనుంది.

భారత క్రికెట్‌లో తనకంటూ ప్రత్యేక గౌరవం, గుర్తింపు సంపాదించుకున్న ఆటగాళ్లలో ద్రవిడ్ ఒకరు. తనదైన జిడ్డు ఆటతో టెస్టు క్రికెట్‌లో ఓ వెలుగు వెలిగిన రాహుల్ ద్రవిడ్. ఆపై కోచ్‌గానూ హిట్ కొట్టాడు. నేషనల్ క్రికెట్ అకాడమీలో జూనియర్లను సానబెట్టిన ద్రవిడ్.. అనంతరం.. భారత జట్టు కోచ్‌గా అదుర్స్ అనిపించాడు. రోహిత్ శర్మ సారథ్యంలోని టీమిండియాను పొట్టి వరల్డ్‌కప్ ఛాంపియన్‌గా నిలిపాడు ద్రవిడ్.

తద్వారా.. సుదీర్ఘ కలను సాకారం చేశాడీ వెటరన్ క్రికెటర్. అందుకని అతడి సేవలను కొనియాడుతూ బీసీసీఐ ప్రత్యేక గౌరవం కల్పించాలనుకుంది. భారత క్రికెట్‌పై చెరగని ముద్ర వేసిన ద్రవిడ్‌ను సీకే నాయుడు జీవితకాల సాఫల్య పురస్కారానికి ఎంపిక చేసింది. టెస్టు స్పెషలిస్ట్‌గా అదరగొట్టిన ఈ దిగ్గజ ఆటగాడు.. 16 ఏళ్ల కెరీర్లో 13,000లకు పైగా రన్స్ సాధించాడు. వన్డేల్లోనూ దుమ్మురేపిన ఈ మిడిలార్డర్ బ్యాటర్ 10 వేలకు పైగా పరుగులు బాదాడు.

**అవార్డు గ్రహీతలు వీళ్లే..**

మొట్ట మొదటి టెస్టు జట్టు కెప్టెన్ సీకే నాయుడు పేరుతో బీసీసీఐ జీవితకాల సాఫల్య అవార్డులను ఇస్తోంది. భారత క్రికెట్‌కు విశేష సేవలందించిన ఆటగాళ్లను ఈ పురస్కారంతో గౌరవించడం ఆనవాయితీగా వస్తోంది. 1994లో తొలిసారి ఈ అవార్డును ప్రకటించారు. ఆ ఏడాది లాల్ అమర్‌నాథ్‌కు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరించారు. ఇప్పటివరకూ 17 మంది ఈ అవార్డును స్వీకరించారు.

లాల్ అమర్‌నాథ్, సయ్యద్ ముస్తాక్ అలీ, మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ, బీ.ఎస్.బేడీ, చంద్రశేఖర్, ఈ.ఏ.ఎస్. ప్రసన్న, వెంకట రాఘవన్, గుండప్ప విశ్వనాథ్, అజిత్ వాడేకర్, సునీల్ గవాస్కర్, కపిల్ దేవ్, సయ్యద్ కిర్మాణీ, కృష్ణమాచారి శ్రీకాంత్, అంజుమ్ చోప్రా, ఫారూక్ ఇంజనీర్, రవి శాస్త్రి, సచిన్ టెండూల్కర్ ఈ పురస్కారాన్ని అందుకోగా.. ఇప్పుడు రాహుల్ ద్రవిడ్ సైతం వీరి సరసన చేరాడు.

## ధోనీకి లైన్ క్లియర్..

**కేసు కొట్టేసిన బీసీసీఐ ఎథిక్స్ ఆఫీసర్..!**



**చెన్నై:** ఐపీఎల్ 19వ సీజన్ ప్రారంభానికి ముందే మహేంద్ర సింగ్ ధోనీకి భారీ ఊరట లభించింది. పరస్పర విరుద్ధ ప్రయోజనాలు పొందుతున్నారని అతడిపై వచ్చిన ఫిర్యాదును బీసీసీఐ ఎథిక్స్ ఆఫీసర్ తోసిపుచ్చారు. దాంతో.. చెన్నై సూపర్ కింగ్స్ తరఫున మరోసారి తన మ్యాజిక్ చూపించేందుకు తాలా సిద్ధమవుతున్నాడు. ఇప్పటికే నెట్స్‌లో సాధన చేస్తున్న మహీ భాయ్.. కేసు కొట్టివేతతో మరింత జోరు పెంచనున్నాడు.

భారత క్రికెట్‌లో వివాదరహితుడుగా పేరొందిన ధోనీపై పరస్పర విరుద్ధ ప్రయోజనాల కేసు అభిమానులకు ఒకింత ఆశ్చర్యం కలిగింది. సీఎస్కే ఆటగాడిగా కొనసాగుతున్న ధోనీ.. ఒక క్రికెట్ అకాడమీ నడుపుతున్నాడు. ఆర్కా స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ అనే అకాడమీలో ధోనీ భాగస్వామిగా ఉన్నాడు. అందుకని.. బీసీసీఐ నియమ నిబంధనల ప్రకారం అతడు పరస్పర విరుద్ధ ప్రయోజనాలు పొందుతాన్నరని ఫిబ్రవరి 28న ఫిర్యాదు నమోదైంది.

**2017లో రిజిష్టర్**

ఐపీఎల్ ప్లేయర్‌గా ఉంటూనే అకాడమీని నిర్వహించడం ద్వారా ధోనీ బీసీసీఐ నియమావళిలోని 38(4)(ఏ), 38(4)(పీ)ని ఉల్లంఘించారని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. అంతేకాదు 2018లో బీసీసీఐ సవరించిన పరస్పర విరుద్ధ ప్రయోజనాల నియమాలు 38(2), 38(5)ల ప్రకారం సీఎస్కే స్టార్.. తాను పొందుతున్న లాభాలను బహిర్గతం చేయలేదు. కాబట్టి ధోనీపై చర్యలు తీసుకోవాలని బీసీసీఐని కోరారు. అయితే.. బీసీసీఐ ఎథిక్స్ ఆఫీసర్ జస్టిస్ అరుణ్ మిశ్రా స్పందిస్తూ ధోనీపై చర్యలుండవని తేల్చేశారు. ధోనీ క్రికెట్ అకాడమీ 2017లో రిజిష్టర్ అయిందని.. పరస్పర విరుద్ధ ప్రయోజనాలకు సంబంధించిన నియమాలను 2018 సెప్టెంబర్‌లో అమలులోకి వచ్చాయని అరుణ్ మిశ్రా వెల్లడించారు. క్రికెట్ అకాడమీ నిర్ణయాల్లో ధోనీ పాత్ర పరిమితమేనని స్పష్టం చేసిన ఆయన.. ఫిర్యాదుదారు పేర్కొన్న అంశాల ప్రకారం ధోనీపై చర్యలు తీసుకోవడం కుదరని చెప్పేశారు.


## స్వదేశంలో అఫ్ఘనిస్థాన్‌తో.. ఆపై ఇంగ్లండ్ పర్యటన..

**ఏడాదంతా క్రీడా వినోదమే..!**

**న్యూఢిల్లీ:** స్వదేశంలో పొట్టి ప్రపంచకప్‌ను ఒడిసిపట్టిన భారత జట్టు ఏడాదంతా బిజీబిజీగా గడపనుంది. ఐపీఎల్ ముగియడమే ఆలస్యం.. ఇంగ్లండ్ పర్యటనతో మొదలు.. తీరిక లేకుండా మ్యాచ్‌లు ఆడనుంది టీమిండియా. శ్రీలంకలో వరద బాధితుల సహాయార్థం నిధుల సమీకరణ కోసం పొట్టి సిరీస్‌లో భారత్ ఆడనుంది. ఐర్లాండ్, జింబాబ్వే.. యూఏఈ, బంగ్లాదేశ్ జట్లతో సిరీస్‌లు అంటూ మెన్ ఇన్ బ్లూ అభిమానులకు క్రికెట్ వినోదాన్ని పంచనుంది. ఈ క్రమంలోనే ఆసియా క్రీడలు వచ్చే వన్డే ప్రపంచకప్ సన్నద్ధతను కూడా బేరీజు వేసుకోనుంది.

మూడోసారి టీ20 వరల్డ్‌కప్ గెలుపొందిన భారత జట్టు.. ఐపీఎల్ అనంతరం విదేశీ, స్వదేశీ సిరీస్‌లతో అభిమానులను అలరించనుంది. 19వ సీజన్ ఐపీఎల్ ముగిశాక.. జూన్‌లో అఫ్గనిస్థాన్‌తో ఏకైక టెస్టు, మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా తలపడనుంది. ఆపై ఇంగ్లండ్ పర్యటనకు భారత బృందం వెళ్లనుంది. జూలై 1వ తేదీ నుంచి 19వ తేదీ వరకూ వన్డే, టీ20 సిరీస్‌లో ఆతిథ్య జట్టుతో టీమిండియా మూడు వన్డేలు, ఐదు టీ20ల్లో అమీతుమీ తేల్చుకోనుంది.

అనంతరం ఐర్లాండ్‌తో సిరీస్‌లో.. జూలై– ఆగస్టు మధ్య శ్రీలంకతో భారత జట్టు తలపడనుంది. ఆ దేశ బోర్డు అభ్యర్థన మేరకు వరద బాధితుల సహాయార్థం నిధుల సమీకరణ సిరీస్‌లో సూర్యకుమార్ సేన ఆడనుంది. నిరుడు నవంబర్‌లో దిత్వా తుఫాన్ లంకను అతలాకుతలం చేసి.. భారీగా ఆస్తి, ప్రాణ నష్టానికి కారణమైంది. ఆ విపత్తు సమయంలోనే నిత్యావసరాలు చేరవేసిన భారత ప్రభుత్వం.. ఇప్పుడు నిధుల సమీకరణకు క్రికెట్ మ్యాచ్‌లకు పచ్చజెండా ఊపింది.



**బంగ్లాదేశ్‌తో వైట్ బాల్ సిరీస్**

శ్రీలంకతో పొట్టి సిరీస్ ముగియగానే టీమిండియా -- అఫ్గనిస్థాన్ సిరీస్ ఉంటుంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో ఇరుజట్ల మధ్య టీ20 సిరీస్ జరుగనుంది. అనంతరం బంగ్లాదేశ్‌తో ఆరు మ్యాచ్‌ల వైట్ బాల్ సిరీస్(మూడు వన్డేలు, మూడు టీ20లు)లో భారత్ తలపడనుంది. షెడ్యూల్ ప్రకారం నిరుడు ఆగస్టులో జరగాల్సిన ఈ సిరీస్ బంగ్లాలో ఆందోళనల నేపథ్యంలో వాయిదా పడింది. ప్రస్తుతం ఉస్మాన్ రెహమాన్ నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం స్నేహ హస్తం చాటుతుండటంతో బంగ్లాదేశ్‌కు జట్టును పంపేందుకు భారత ప్రభుత్వం అడ్డు చెప్పకపోవచ్చు. బంగ్లాతో సిరీస్ పూర్తవ్వంగానే .. కాస్త విరామం తీసుకొని జింబాబ్వే పర్యటనకు భారత జట్టు వెళ్లే అవకాశముంది. అయితే.. ఇప్పటికైతే షెడ్యూల్ ఇంకా ఖరారవ్వలేదు.

ఈ ఏడాది ఆసియా క్రీడల కోసం భారత జట్టు సెప్టెంబర్‌లో జపాన్ వెళ్లనుంది. సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకూ జరిగే ఈ మెగా టోర్నీ జరుగనుంది. పొట్టి ఫార్మాట్లో నిర్వహించే ఈ మెగా టోర్నీలో నిరుడు స్వర్ణం గెలుపొందిన టీమిండియా డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగనుంది. ఆసియా క్రీడల తర్వాత న్యూజిలాండ్ గడ్డపై భారత బృందం అడుగు పెట్టనుంది. అక్టోబర్ 18 నుంచి ఆతిథ్య జట్టుతో ఐదు వన్డేలు, ఐదు టీ20ల్లో ఆడనుంది. వైట్ బాల్ సిరీస్ ముగిశాక ఇరుజట్లు రెండు టెస్టుల్లో తాడోపేడో తేల్చుకుంటాయి.

**డిసెంబర్ తొలి వారంలో..**


కివీస్‌తో టెస్టు సిరీస్ పూర్తయ్యాక.. డిసెంబర్ తొలివారంలో భారత జట్టు స్వదేశం రానుంది. సొంతగడ్డపై శ్రీలంకతో మూడేసి చొప్పున వన్డేలు, టీ20ల్లో తలపడుతుంది. లంకతో సిరీస్ ముగియడమే ఆలస్యం బోర్డర్ -- గవాస్కర్ ట్రోఫీ ఆస్ట్రేలియా జట్టు వాలిపోనుంది. వచ్చే ఏడాది జనవరి నుంచి ఫిబ్రవరి మధ్య.. టీమిండియా, ఆసీస్ మధ్య రసవత్తరంగా టెస్ట్ ఫైట్ జరుగనుంది. ఈ బిజీ క్రికెట్ షెడ్యూల్ పూర్తి కాగానే.. ఐపీఎల్ సందడి మొదలవ్వనుంది.

## స్పీడ్‌గా ఎన్టీఆర్ డ్రాగన్ షూటింగ్




**టాకీస్:** ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డ్రాగన్'. ఇటీవల జోర్డాన్‌లో కీలకమైన షెడ్యూల్‌ను పూర్తి చేసుకున్న చిత్ర యూనిట్, ఇప్పుడు తదుపరి యాక్షన్ వేట కోసం సిద్ధమైంది. జోర్డాన్ షెడ్యూల్‌లో హై-వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలను తెరకెక్కించాడు ప్రశాంత్ నీల్. ఇక ఇప్పుడు నెక్ట్స్ షెడ్యూల్‌లో కూడా భారీ యాక్షన్ ఉండబోతుందని తెలుస్తోంది. కొత్త షెడ్యూల్ ఈ వారంలోనే హైదరాబాద్‌లో ప్రారంభం కానుందని సమాచారం. ఇందుకోసం నగర శివార్లలోని ఒక ప్రముఖ స్టూడియోలో మూడు భారీ సెట్లను నిర్మించారట. ఇందులో విలన్ ఇంటికి సంబంధించిన సెట్ కూడా ఉందట. దాదాపు నెల రోజులకు పైగా సాగే ఈ లాంగ్ షెడ్యూల్‌లో.. సినిమాలోని కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారట. ఇక ఇక్కడ షూటింగ్ పూర్తయిన వెంటనే, చిత్ర యూనిట్ తదుపరి షెడ్యూల్ కోసం శ్రీలంక వెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అక్కడ కూడా యాక్షనే ఉంటుందని టాక్. మొత్తంగా చూసుకుంటే.. డ్రాగన్ యాక్షన్ షెడ్యూల్సే ఎక్కువగా ఉన్నాయి. ఈ లెక్కన ప్రశాంత్ నీల్ ఏ రేంజ్ యాక్షన్ డోస్ ఇవ్వబోతున్నాడో అర్థం చేసుకోవచ్చు. ఈ సినిమాలో రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటిస్తుండగా, బాలీవుడ్ స్టార్ అనిల్ కపూర్ మరియు మలయాళ నటుడు టోవినో థామస్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు.

## ఉస్తాద్ ప్రచారంలో బిజీగా హరీష్ శంకర్



**టాకీస్:** ప్రస్తుతం హరీశ్ శంకర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కిన ఈ చిత్రం మార్చి 19న భారీస్థాయిలో విడుదలకు సిద్ధమవుతోంది. దీనిప్రచారంలో భాగంగా దర్శకుడు వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారు. తాజాగా ఆయన మాట్లాడుతూ ఈ సినిమా ప్రీలుక్ పోస్టర్ విడుదలైనప్పుడు వచ్చిన రూమర్స్‌పై స్పందించారు. ప్రీలుక్ పోస్టర్‌లో హీరో వెనక నుంచి తీసిన ఫొటో ఉండటంతో అందులో ఉన్నది పవన్ కల్యాణ్ కాదు, హరీశ్ శంకరే స్వయంగా డూప్‌గా నటించారనే వార్తలు వైరల్ అయ్యాయి. టీజర్ విడుదలైన తర్వాత కూడా కొందరు ప్రేక్షకులు ఆయనే డూప్‌గా నటించారని అన్నారు. దీనిపై ఆయన మాట్లాడుతూ.. తాను పవన్ కల్యాణ్‌కు ఎప్పుడూ డూప్‌గా నటించలేదని స్పష్టం చేశారు. ఆ రూమర్లు చూసి తాను బాధ పడలేదని, పవన్‌తో తనను పోల్చడం, తాను ఒక స్టార్ హీరోలా కనిపిస్తున్నానని జనం అనుకోవడం తనకు సంతోషాన్నిచ్చిందని సరదాగా అన్నారు. చిత్ర పరిశ్రమలో బాడీ డూప్‌ను ఎందుకు ఉపయోగిస్తారనే విషయంపై కూడా హరీశ్ శంకర్ వివరణ ఇచ్చారు. షూటింగ్ సమయంలో హీరోలకు చిన్న గాయం తగిలినా షూటింగ్ షెడ్యూల్స్ మొత్తం అస్తవ్యస్తమవుతాయని, దీనివల్ల నిర్మాతలకు కోట్ల రూపాయల నష్టం వస్తుందని ఆయన తెలిపారు. అందుకే హీరోల భద్రతను దృష్టిలోఉంచుకుని, రిస్క్ ఎక్కువగా ఉండే సన్నివేశాల్లోనే డూప్స్‌ను వాడతారని ఆయన వివరించారు.




# హిట్ కోసం ఎదురు చూస్తున్న బ్యూటీ..

**టాకీస్:** చాలా మంది ముద్దుగుమ్మలు సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటారు. ఈ మధ్య కాలంలో సినిమాల్లో హీరోయిన్స్ పాత్రలు చాలా వరకు తక్కువ ఉంటున్నాయి. దాంతో సినిమాలతో పాటు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ అభిమానులను ఆకట్టుకుంటున్నారు. రకరకాల ఫోటో షూట్స్, వీడియోలతో అభిమానులను కవ్విస్తున్నారు. అలాంటి వారిలో ఈ ముద్దుగుమ్మ ఒకరు. టాలీవుడ్‌లో ఇప్పుడిప్పుడే హీరోయిన్‌గా మంచి గుర్తుంపు తెచ్చుకుంటుంది ఈ చిన్నది విభిన్నమైన పాత్రలు ఎంచుకుంటూ సినిమాలు చేస్తుంది ఈ ముద్దుగుమ్మ. ఇక సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే ఈ చిన్నది. రోజు రోజుకు గ్లామర్ డోస్ పెంచేస్తూ నెటిజన్స్‌ను దర్శక నిర్మాతలను ఆకర్షిస్తుంది. పై ఫోటో క్యూట్ లుక్‌లో కనిపిస్తున్న ముద్దుగుమ్మ ఎవరో గుర్తుపట్టారా.? చేసింది తక్కువ సినిమాలే కానీ క్రేజ్ మాత్రం విపరీతంగా సొంతం చేసుకుంది. గ్లామర్ డోస్ తో కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తున్న ఈ హీరోయిన్ ఎవరో కనిపెట్టారా.? ఆమె మరెవరో కాదు టాలీవుడ్ క్రేజీ బ్యూటీ.. తెలుగమ్మాయి అనన్య నాగళ్ల. ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కెరీర్ బిగినింగ్ లో చిన్న చిన్న పాత్రలు చేసింది అనన్య. మల్లేశం సినిమాతో హీరోయిన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకుంది. మల్లేశం సినిమాలో అనన్య తన నటనతో ఆకట్టుకుంది. ఆ తర్వాత పవన్ కళ్యాణ్ నటించిన వకీల్ సాబ్‌తో మంచి క్రేజ్ తెచ్చుకుంది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూనే ఉంది అనన్య. కానీ ఆ సినిమాలు బాక్సాఫీస్ దగ్గర అంతగా ప్రభావం చూపలేకపోతున్నాయి. ప్రస్తుతం అనన్య భారీ ఆఫర్స్ కోసం ఎదురుచూస్తుంది. ఇక సోషల్ మీడియాలో అనన్య చేసే రచ్చ అంతా ఇంతా కాదు. గ్లామర్ డోస్ పెంచి కుర్రాళ్లను కవ్విస్తుంది అనన్య. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన పిక్స్ నెటిజన్స్‌కు కిర్రెక్కిస్తున్నాయి.


## వృషకర్మ కోసం నాగచైతన్య కసరత్తులు

**టాకీస్:** యువ హీరో నాగ చైతన్య ప్రస్తుతం హీరోగా తెరకెక్కుతున్న ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్ చిత్రం వృషకర్మపై ఇప్పటికే మంచి ఆసక్తి నెలకొంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా మీనాక్షి చౌదరి నటిస్తుండగా, టాలెంటెడ్ దర్శకుడుకార్తీక్ వర్మ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇటీవల విడుదలైన 'వృష కర్మ' గ్లింప్స్ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేకెత్తించింది. థ్రిల్లర్ ఎలిమెంట్స్‌తో కూడిన ఈ సినిమా థియేటర్లలో సాలిడ్ ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తుందని మేకర్స్ హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఈ సినిమాలో నాగ చైతన్య పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించబోతుండటం అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచుతోంది. తాజాగా నాగ చైతన్య సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు వైరల్‌గా మారాయి. ఆయన జిమ్‌లో తీసుకున్న ఒక ఫోటోను పోస్ట్ చేశాడు. ఆ ఫోటోలో చైతు 6 ప్యాక్ బాడీతో స్టైలిష్‌గా కనిపించడం అభిమానులను ఆశ్చర్యపరిచింది. డంబెల్స్ పట్టుకుని వర్కౌట్ చేస్తున్న ఫోటో ద్వారా ఈ సినిమా కోసం ఎంత కష్టపడుతున్నాడో చూపించాడు. ఇటీవల వచ్చిన తండేల్ సినిమాలో నాగ చైతన్య డీ-గ్లామరస్ లుక్‌లో కనిపించిన సంగతి తెలిసిందే. అయితే 'వృష కర్మ' కోసం మాత్రం పూర్తిగా స్టైలిష్ మరియు ఫిట్ లుక్‌లోకి మారడం విశేషంగా మారింది. నాగ చైతన్య ఈ ఫోటోలను షేర్ చేసిన కొద్ది నిమిషాల్లోనే సోషల్ మీడియాలో ట్రెండ్ అయ్యాయి. హీరో సుశాంత్ వంటి సెలబ్రిటీలు కూడా ఈ పోస్ట్‌పై స్పందించగా, వేలాది మంది అభిమానులు ÷ర్ ఎమోజీలు, లైక్స్‌తో కామెంట్స్ సెక్షన్‌ను హోరెత్తించారు. ఇదిలా ఉండగా నాగ చైతన్య సెట్స్‌కి సంబంధించిన మరికొన్ని ఫోటోలు కూడా షేర్ చేశారు. షూటింగ్ లొకేషన్స్‌లో తీసిన ఈ చిత్రాలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో 'వృష కర్మ' సినిమాపై అభిమానుల్లో మరింత ఆసక్తి పెరిగింది.



## డిఫరెంట్‌గా దీవాన మూవీ టీజర్

**టాకీస్:** టాలీవుడ్ యువ నటుడు హర్షిత్ రెడ్డి హీరోగా, స్నేహ మణిమేగలై హీరోయిన్‌గా నటిస్తున్న చిత్రం 'దీవాన'. ఈ చిత్ర టీజర్‌ను నేడు విడుదల చేశారు మేకర్స్. టీజర్ ఆరంభం నుంచి ముగింపు వరకు చాలా ఇంటెన్స్‌గా సాగింది. ఒక యువకుడు ప్రేమలో పడి, ఆ ప్రేమ కోసం ఏ స్థాయికైనా వెళ్లే 'దీవాన' గా ఎలా మారాడనేది ఈ చిత్ర ప్రధానాంశం. ముఖ్యంగా ఎంత అందంగా ఉంటే అంత సతాయిస్తారురా పోరీలు' మరియు 'అది నీ ప్రాణం పీక్క తినకపోతే నన్ను అడుగురా' వంటి డైలాగులు యువతను బాగా ఆకట్టుకుంటున్నాయి. తెలంగాణ అర్బన్ నేపథ్యంలో సాగే ఈ స్వచ్ఛమైన మరియు ఇంటెన్స్ లవ్ స్టోరీలో హర్షిత్ రెడ్డి తన నటనతో మరియు డైలాగ్ డెలివరీతో ఆకట్టుకున్నాడు. ఈ సినిమాకు శ్రీకాంత్ సంగిశెట్టి దర్శకత్వం వహించగా.. అర్హ మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్స్‌లపై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సమ్మర్ కానుకగా ఏప్రిల్ 14న ఈ చిత్రం రాబోతుండగా.. ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ ఈ మూవీని డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది.




## అక్షయ్ కుమార్ భూత్ బంగ్లా టీజర్ విడుదల

**టాకీస్:** బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్, దర్శకుడు ప్రియదర్శన్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ హారర్-కామెడీ చిత్రం 'భూత్ బంగ్లా'. సుమారు 14 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా వస్తుండటంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే తాజాగా ఈ చిత్రం నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'భూల్ భులైయా' వంటి క్లాసిక్ సినిమాను గుర్తు చేస్తూ, భయం మరియు నవ్వుల మేళవింపుతో ఈ టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. మంగళపూర్ అనే గ్రామంలోని 'వధుసురుడు' అనే మిస్టరీ చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుందని టీజర్ ద్వారా చిత్ర బృందం స్పష్టం చేసింది. ఈ చిత్రంలో అక్షయ్ కుమార్‌తో పాటు టబు, పరేష్ రావల్, రాజ్‌పాల్ యాదవ్, వామిఖ గబ్బి, మిథిలా పాల్కర్ వంటి భారీ తారాగణం నటిస్తుండగా, ప్రీతమ్ అద్భుతమైన సంగీతాన్ని అందించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీలో కీలక సన్నివేశాల చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఏప్రిల్ 10న వరల్డ్ వైడ్‌గా విడుదల కాబోతుంది.




Printed published and own by him Dr. kongarapu Ganapathi, Phone number: 9494451230, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341